# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 216 | హైదరాబాద్ | బుధవారం 18-02-2026 | పేజీలు : 12 | వెల : 1.00



11లో

కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి, పవన్ కల్యాణ్, జగన్ పుట్టిన రోజు శుభాకాంక్షలు


11లో

## అధికారుల తీరుపై రేవంత్ అసంతృప్తి.. సస్పెండ్ చేస్తానని వార్నింగ్

- పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖపై రేవంత్ సమీక్ష
- కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచి ఫీల్డ్‌లో ఉండాలని ఆదేశం
- అడ్వర్టైజింగ్ బోర్డుల నియంత్రణపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచన

### ఫ్రాన్స్ సహకారంతో ఎవరెస్ట్ అంత ఎత్తుకు వెళ్లే

## హెలికాప్టర్ తయారుచేస్తాం

- ముంబైలో ద్వైపాక్షిక అంశాలపై మోదీ, మేక్రాన్ చర్చలు
- భారత్, ఫ్రాన్స్ సంబంధాలు ప్రత్యేకమైనవి అన్న మోదీ
- ఫ్రాన్స్ భారత్‌కు దశాబ్దాలుగా వ్యూహాత్మక భాగస్వామి అని వెల్లడి


11లో



### భారతదేశంఈయూ

## స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

16వ భారతదేశంఈయూ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరియు యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ సంయుక్తంగా భారతదేశంయూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ముగింపును ప్రకటించారు, ఇది ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలలో ఒక చారిత్రాత్మక మైలురాయిని సూచిస్తుంది. ఈ ఒప్పందం భారతదేశం మరియు యూరోపియన్ యూనియన్ ప్రపంచవ్యాప్తంగా 4వ మరియు 2వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు బహిరంగ, నియమాల ఆధారిత మరియు సమ్మిళిత వాణిజ్యానికి ఉమ్మడి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. కలిసి, రెండు భాగస్వాములు **తరువాయి 11లో**

## గత ప్రభుత్వం తెచ్చిన ఆ జీవో పిల్లలను స్కూళ్లకు దూరం చేసింది


11లో

- వైసీపీ ప్రభుత్వం తెచ్చిన జీవో 117తో ప్రభుత్వ స్కూళ్లకు దూరమయ్యారన్న మంత్రి
- వన్ క్లాస్ వన్ టీచర్ పాఠశాలలను 33 శాతానికి పెంచామన్న నారా లోకేశ్
- రూ.1000 కోట్లతో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామని వెల్లడి
- శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేశ్

## భారత్‌లో డ్రోన్ల విప్లవం..

### 38 వేలు దాటిన రిజిస్ట్రేషన్లు




- భారత్‌లో 38,500 దాటిన రిజిస్టర్డ్ డ్రోన్ల సంఖ్య
- 39,890కి చేరిన డీజీసీఏ సర్టిఫైడ్ రిమోట్ పైలట్లు
- 'స్వామిత్వ' పథకం కింద 3.28 లక్షల గ్రామాల్లో డ్రోన్ సర్వేలు పూర్తి
- 'నమో డ్రోన్ దీదీ' కింద మహిళా సంఘాలకు 500కు పైగా డ్రోన్ల పంపిణీ

11లో

## బంగ్లా నూతన ప్రధానితో ఓం బిర్లా భేటీ..

### భారత్‌కు రావాలని ఆహ్వానం

- బంగ్లా 11వ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన బీఎన్‌పీ ఛైర్మన్ తారిక్
- ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారత ప్రతినిధిగా హాజరైన స్పీకర్
- బంగ్లా నూతన ప్రభుత్వానికి భారత్ మద్దతు ఉంటుందని విదేశాంగ శాఖ ప్రకటన


11లో


11లో

### పాకిస్థాన్‌లో

## ఆత్మాహుతి దాడి..

- పాకిస్థాన్‌లో భద్రతా సిబ్బంది లక్ష్యంగా ఆత్మాహుతి దాడి
- ఖైబర్ పఖ్తుంఖ్వాలో జరిగిన ఘటనలో 11 మంది సైనికులు మృతి
- పేలుడు ధాటికి చెక్‌పోస్ట్ ధ్వంసం.. ఒక చిన్నారి కూడా మరణం

### మదనపల్లె ఘటన... బాలిక తల్లిదండ్రులను

## ఫోన్ లో పరామర్శించిన సీఎం


11లో

- మదనపల్లె బాలిక హత్యపై సీఎం చంద్రబాబు తీవ్ర విచారం
- నిందితుడిని వదిలిపెట్టేది లేదని కుటుంబానికి భరోసా
- బాలికపై అత్యాచారం చేసి హత్య చేసినట్లు అనుమానం
- నిందితుడిని కఠినంగా శిక్షిస్తామన్న హోం మంత్రి అనిత

# ఏఐతో భవిష్యత్తు..

నలభై ఆరేళ్ల క్రితం అంటే 1980లో దేశంలో కంప్యూటరీకరణను విస్తరింప చేయాలని ప్రభుత్వం నిర్ణయించగా ఆందోళనలు తలెత్తాయి. 1984 సంవత్సరాన్ని 'యాంటీ కంప్యూటరైజేషన్ సంవత్సరం'గా పరిగణించారు. దీంతో తమ ఉద్యోగాలు పోతాయని, ఆర్థికంగా దెబ్బతింటాయని, దేశంలో తీవ్ర పరిస్థితులు తలెత్తుతాయని కార్మికులు నిరసన ప్రదర్శనలు సాగించారు. అయితే రానురాను డిజిటల్ టెక్నాలజీని అమలు లోకి విస్తారంగా తీసుకు రావడంతో సమాజంలోని అన్ని వర్గాల్లో, దేశం మొత్తం మీద ఆలోచనల్లో మార్పు రావడం ప్రారంభమైంది. కంప్యూటర్లు, ఆధునిక సాంకేతికత భారీగా ఉద్యోగాలు కల్పిస్తాయని, జీవితంలో అనేక విధాలుగా ఉపయోగపడతాయని నమ్మకం పెరిగింది. ఎఐ (కృత్రిమ మేధ) ఆధునిక ప్రపంచంలో కీలకమైన కేంద్రంగా వర్ధిల్లుతోంది. ఇప్పుడు ఎక్కడ విన్నా ఎఐ గురించే చర్చ వినిపిస్తోంది. మానవ చరిత్రలో ఇప్పటివరకు ఎన్నో పెద్దమార్పులు వచ్చాయి. కానీ ఇప్పుడు ఎఐ అన్నది అత్యంత శక్తివంతమైన, అతి గొప్ప ఆవిష్కరణల్లో ఒకటిగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రపంచ సాంకేతిక నాయకత్వంలో భారత్ అగ్రస్థానం సాధించాలన్న లక్ష్యంతో ఢిల్లీలోని భారత్ మండపంలో 'ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్' ప్రారంభం కావడం చెప్పుకోదగిన ఘట్టం. ఎఐ యుగం నియమాలు, ప్రమాణాలు, అవకాశాలను రూపొందించడంలో మనదేశం కీలకంగా ఉండాలనే ప్రధాన లక్ష్యంతో ఏర్పాటైన ఈ సదస్సు గురించి ప్రధాని మోడీ ఆశాభావం వ్యక్తం చేశారు. డిజిటల్ సదుపాయాల కల్పన, శక్తివంతమైన స్టార్టప్‌ల ఏర్పాటు, అత్యాధునిక పరిశోధనలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో భారత్ బాధ్యత మరింత పెరగనుందని వెల్లడించడం గమనార్హం. ఇప్పటికే దేశంలో ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, పరిపాలన, వంటి అనేక రంగాల్లో ఎఐ కీలక పాత్ర పోషిస్తోంది. ఇప్పుడు 22 రంగాల్లోని 17 రంగాల కంపెనీలు తమను తాము ఎఐ సాంతికత దిశగా మార్చుకోవలసిన ఒత్తిడి ఎక్కువగా ఉంది. ఎఐతో ఎక్కువ అనుబంధం ఉన్న ఐటి వంటి రంగాల్లో పెద్ద మార్పులు వస్తున్నాయి. మైక్రోసాఫ్ట్ ఎఐ సిఇఒ ముస్తఫా సులేమాన్ వచ్చే 18 నెలల్లో కంప్యూటర్ ఉద్యోగాలన్నీ ఎఐతో భర్తీ అవుతాయని అంచనా వేశారు. ఎఐ వల్ల 2035 నాటికి ప్రపంచ జిడిపి (స్థూల దేశీయోత్పత్తి) లో 15 శాతం పాయింట్లు పెరగవచ్చని ఏడాది క్రితం ప్రైస్ వాటర్ హౌస్ కూపర్స్ అనే సంస్థ అంచనా వేసింది. అంటే ప్రతి సంవత్సరం సుమారు 1 శాతం అదనపు అభివృద్ధి తథ్యమన్న అంచనాలు వెలువడ్డాయి. ఈ సదస్సు ఒక బలీయమైన జాతీయ ఎఐ పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి మాత్రమే ప్రయత్నించకుండా ప్రపంచ దక్షిణార్థ దేశాలను కూడా ఇందులో భాగస్వాములను చేయాలన్న తపన కనిపిస్తోంది. ఆయా దేశాలు కృత్రిమ మేధపై తమ ప్రణాళికలను ఈ వేదికపై వెల్లడించే అవకాశం కనిపిస్తోంది. అయితే ఎఐ ప్రణాళికలకు సంబంధించి భారత్ ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. ఈ సాంకేతికతకు కావలసిన కనీస సెమీ కండక్టర్లు లేదా కంప్యూటర్ చిప్‌లు తయారు చేసే సామర్థ్యం ఇంకా భారత్‌కు అలవడ లేదు. ప్రస్తుతం దేశంలో ఎఐ సంపూర్ణ సామర్థ్యంతో ఏ కంపెనీ లేదు. అలాగే మెగా డేటా సెంటర్లు లేవు. పాత్రధారులు, నాటకం స్క్రిప్టు, కనీసం వేదిక లేకుండా ఏదైనా నాటకం ఎలా ప్రదర్శించలేరో అలాగే క్షేత్రస్థాయిలో కనీస మౌలిక అవసరాలులేకుండా ఎఐ సాంకేతికతను సాధించడం కష్టతరమే. అయినప్పటికీ ఎఐకి అనుకూలమైన పర్యావరణ వ్యవస్థ గత కొన్నేళ్లుగా ఏర్పడి చిగుళ్లు మొలకెత్తడం ప్రారంభమైంది. రెండేళ్లుగా సెమీకండక్టర్ల తయారీ అత్యంత నాటకీయంగా ఆవిర్భావమైంది. ఈ ఏడాది జనవరి నాటికి దేశం లోని ఆరు రాష్ట్రాల్లో 10 సెమీ కండక్టర్ తయారీ ప్రాజెక్టులు వచ్చాయని, వీటిలో కొన్ని ఆన్‌లైన్‌లో ఉన్నాయని ప్రభుత్వం అంచనాగా చెబుతోంది. ఇక రెండో అంశం.. దేశంలో మెగా డేటా సెంటర్ల ఏర్పాటును ప్రోత్సహించడం గత ఏడాది గూగుల్, అమెజాన్, మైక్రోసాఫ్ట్, డిజిటల్ కనెక్షన్, తదితర ప్రపంచ స్థాయి సాంకేతిక సంస్థలు 2030 వరకు ఎఐ, క్లౌడ్ మౌలిక సదుపాయాల్లో దాదాపు 68 బిలియన్ డాలర్ల వరకు పెట్టుబడులు పెట్టడానికి నిర్ణయం తీసుకున్నాయి. ఈ మేరకు చిప్ డిజైన్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ పర్యావరణం నెలకొల్పేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే చెప్పవచ్చు. ఈ సమయంలో ప్రభుత్వం నుంచి సరైన ప్రోత్సాహం లభిస్తేనే ఊపందుకుంటుంది. ఆయా ప్రపంచ స్థాయి సాంకేతిక సంస్థల అధినేతలు భారతదేశ సామర్థ్యం గురించి ఆశావహులుగా ఉన్నారు. జెన్‌సెన్ హుయాంగ్, గూగుల్ సిఇఒ సుందర్‌పిచాయ్, తదితరులు భావితరానికి ఎఐ సాంకేతిక కేంద్రంగా భారత్ వర్ధిల్లుతుందని, ఎఐని భారత్ ముందుకు తీసుకెళ్తుందని అభిప్రాయాలతో దృఢమైన విశ్వాసం వెలిబుచ్చడం గమనార్హం. భారత్‌లో మానవ వనరులకు లోటు లేదని, ఎఐ అమలు స్థాయి మరింత ముందుకు వెళ్తుందని చెబుతున్నారు. ఇప్పటికే ఎఐ ఫ్రంట్రన్నర్ చాట్ జిపిటిలో ప్రపంచం మొత్తం మీద రెండో భారీ మార్కెట్‌గా భారత్ ఉంటోందని ఆ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సామ్ ఆల్ట్‌మాన్ అంగీకరించారు. ఎఐ నమ్మదగిన ముఖ్యమైన మార్కెట్‌గా అభివర్ణించారు. ఇవన్నీ ఎఐ సంస్థలకు భారత్ ఆకర్షణీయ కేంద్రంగా మారుస్తున్నాయి. ఏఐ వల్ల పలు ఉద్యోగాలకు పోతాయని ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ప్రముఖ బిలియనీర్, పారిశ్రామిక వేత్త వినోద్ ఖోస్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏఐ టూల్స్ రాబోయే ఐదేళ్లలో ఐటీ సేవలు, బీపీఓ ఉద్యోగాలు దాదాపు కనమరుగవుతాయని అంచనా వేశారు. రానున్న 15 ఏళ్లలో నైపుణ్య ఆధారిత వృత్తులు తుడిచిపెట్టుకుపోతాయని హెచ్చరించారు. అయితే విద్య, వైద్య సంరక్షణ అందరికీ అందుబాటులో వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 నేపథ్యంలో హిందుస్థాన్ టైమ్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వినోద్ ఖోస్లా మాట్లాడారు.

# రోజుకో ఏడుగురు ఎమ్మెల్యేలతో భేటీ

విజయవాడ, ఫిబ్రవరి 17,

పవర్‌లోకి వచ్చి ఆల్రెడీ ఇరవై నెలలు అవుతుంది. ఇప్పటిదాకా అభివృద్ధి, సంక్షేమంపైనే ఫుల్ ఫోకస్ నడిచింది. త్వరలోనే స్థానిక ఎన్నికలు, మున్సిపల్ ఎలక్షన్స్ రాబోతున్నాయ్. ఇప్పుడు పార్టీపై కాన్సన్‌ట్రేషన్ షిఫ్ట్ చేశారు సీఎం చంద్రబాబు నియోజకవర్గంలో సమస్యలు ఏంటి.?ప్రజల్లో ప్రభుత్వంపై ఎలాంటి ఒపీనియన్ ఉంది.? స్థానికంగా ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు అమలు చేశారా.? మీకేం కావాలి.? పార్టీ పరంగా ఏం చేయాలి.? ప్రభుత్వ పరంగా చేసి పెట్టాల్సిన పనులు ఏంటి.? మీ వ్యక్తిగత సమస్యలు ఏమైనా ఉన్నాయా.? అంటూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ముఖాముఖి నిర్వహిస్తున్నారు. సమస్యలు చెప్పుకునేందుకు..తప్పులు సరిదిద్దుకునేందుకు అవకాశం ఇవ్వలేదనే విమర్శలు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకునే పనిలో పడ్డారట. అసలే అసెంబ్లీ బడ్జెట్ సెషన్ నడుస్తుంది.ఎమ్మెల్యేలంతా 9 గంటల వరకు సభలో ఉండాలని ఇప్పటికే బాబు ఆదేశించారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలంతా బడ్జెట్ సమావేశాలు అయిపోయే వరకు విజయవాడలోనే ఉండే అవకాశం ఉంది. దీంతో ఇదే సమయంలో పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో వరుసగా భేటీ అవుతూ..ఎక్కడిక్కడ సమస్యలకు చెక్ పెట్టి.. అంతా సెట్ చేసే ప్లాన్ చేస్తున్నారట.అటు మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కూడా సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతిరోజూ ఏడుగురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో డిన్నర్ మీట్ అవుతున్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకూ ఈ భేటీలు జరగనున్నాయి. రోజూ ఒక్కో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, వారి కుటుంబసభ్యులతో నారా లోకేశ్ డిన్నర్ భేటీలు కంటిన్యూ కాబోతున్నాయి. నారా లోకేష్‌తో జరిగే ఈ డిన్నర్ మీట్‌లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటుగా వారి కుటుంబసభ్యులు కూడా హాజరవుతున్నారుఈ విందు సమావేశాల్లో నియోజకవర్గాల్లోని సమస్యలపై చర్చించడంతో పాటు..ఎమ్మెల్యేలతో నేరుగా మాట్లాడే అవకాశం లభిస్తుందని నారా లోకేశ్ భావిస్తున్నారు. ఇలా అటు సీఎం చంద్రబాబు ప్రజాప్రతినిధులకు డైరెక్షన్స్ ఇస్తూ..ఫ్యూచర్ పాలిటిక్స్‌పై దిశానిర్దేశం చేస్తున్నారట. లోకేశ్ అయితే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను బాండింగ్ పెంచుకునేలా..కమ్యూనికేషన్ గ్యాప్ రాకుండా చేస్తుంటే..ఎక్కడా అసంతృప్తులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారటగత ప్రభుత్వ హయాంలో సీఎం అపాయింట్మెంట్ దొరకడం లేదంటూ అధికార పార్టీ ఎమ్మెల్యేలు కూడా గగ్గోలు పెట్టినట్లు కథనాలొచ్చాయి. పైగా తమ హయాంలో సీఎంవో నడపాల్సినంత గొప్పగా నడపలేకపోయామని వైసీపీ నేతలే చెప్తుంటారు. కడుపు చించుకుంటే కాళ్ల మీద పడుతుందనే ఆవేదనతో కొంతమంది ఎమ్మెల్యేలు కక్కలేక, మింగలేక మిన్నకుండిపోయి ఎన్నికల తర్వాత బరస్ట్ అయిపోయారు.మరికొందరు అయితే ముందు నుంచే ఆఫ్ ది రికార్డ్‌లో తమ ఆగ్రహాన్ని, ఫ్రస్ట్రేషన్‌ను వెళ్లగక్కిన సందర్భాలున్నాయి. అయితే తమ పార్టీలో, ప్రభుత్వంలో పరిస్థితికి తావు లేకుండా అటు సీఎం చంద్రబాబు, ఇటు మంత్రి లోకేశ్ సరికొత్త ఆలోచన చేశారని తెలుస్తోంది. తమ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో అయినా పూర్తిగా కొన్ని గంటలు వ్యక్తిగతంగా, మరికొంత సమయం వారి కుటుంబ సభ్యులతోనూ కలిసినట్లు ఉండటంతో పాటు.. వారి నియోజకవర్గాల్లో సమస్యలు, పార్టీ పరిస్థితి, ప్రజల అభిప్రాయాలను లోతుగా తెలుసుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారట.ఈ అసెంబ్లీ సెషన్ పూర్తయ్యేలోపు డిన్నర్ విత్ లోకేశ్ కార్యక్రమం వైరల్‌గా మారే ఛాన్స్ ఉంది. అలా అని లోకేశ్ ప్రత్యేకత ఈ ఒక్క కార్యక్రమానికే పరిమితం కాదని..మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి "ఎక్స్" వేదికగా తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలపైనా వెంటనే స్పందిస్తున్నారని గుర్తు చేస్తున్నారు.ఎక్స్‌లో తన దృష్టికి వచ్చిన సమస్యను..తన ఆఫీస్ టీమ్‌కు అసైన్ చేస్తున్నారు.. వారు ఫాలో అప్ చేసి, స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని, సమస్యను సాల్వ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు డిన్నర్ మీట్‌తో నేరుగా సమావేశం అయి..గ్రూప్‌వార్..కమ్యూనికేషన్ గ్యాప్‌కు చెక్ పెట్టి..అక్కడక్కడ ఏమైనా అసంతృప్తులు, అలకలు ఉన్నా అంతా సెట్‌రైట్ చేసేందుకు ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలుగు తమ్ముళ్లు చర్చించుకుంటున్నారు

# పాపం... కొణతాల..

విశాఖపట్టణం, ఫిబ్రవరి 17,

సీనియర్ మోస్ట్ లీడర్. థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీగా పేరున్న నేత.. గతంలో ఓసారి మంత్రి అయ్యారు. గత రెండేళ్లుగా అమాత్య యోగంపై తెగ ఆశలు పెట్టుకున్నారు. కానీ ఆయన అంచనాలు తలకిందులు అవుతూ వస్తున్నాయి. దీంతో ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన ఆ పొలిటీషియన్ తన స్టైల్‌ను మార్చేశారన్న టాక్ వినిపిస్తోంది. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఇప్పుడున్న పొలిటీషియన్లందరి కంటే ఆయన చాలా సీనియర్. ఒకప్పుడు జిల్లా రాజకీయాల్లో చక్రం తిప్పేవారు. 1989లోనే ఫస్ట్ టైమ్ కాంగ్రెస్ నుంచి ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత అదే సీటు నుంచి మరోసారి ఎంపీ అయ్యారు. ఇక 2004లో ఎమ్మెల్యే అయి ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి ఏకైక మంత్రిగా ఐదేళ్లు తన హవా నడిపించారు కొణతాల. ఇక 2009లో ఓడిపోవడంతో ఆయన పొలిటికల్ గ్రాఫ్ ఎత్తు పల్లాలు చూడాల్సి వచ్చింది. అప్పుడు గనుక కొణతాల గెలిచి ఉండి ఉంటే రాజకీయం వేరేగా ఉండేదని చెప్తుంటారు. 2009లో ఓటమితో పదిహేనేళ్ల పాటు పొలిటికల్‌గా చాలా ఇబ్బందులను ఫేస్ చేశారు కొణతాల. అయితేనేం 2024లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిలిచి మరీ కొణతాలకు సీటు ఇచ్చారు. అలా ఆయనకు తిరిగి ఎమ్మెల్యేగా చాన్స్ దక్కింది. అయితే ఒకప్పుడు విశాఖ జిల్లాలో సింగిల్ హ్యాండ్ గణేష్‌లాగా హవా నడిపించిన కొణతాల..ఇప్పుడు అందరిలానే ఎమ్మెల్యేగా ఉండిపోవాల్సి వచ్చింది. కానీ బ్యాక్ గ్రౌండ్ చూస్తే మాత్రం అయ్యో..అంత పెద్ద నాయకుడు ఇలా ఉండిపోయారేంటన్న చర్చ కూడా నడుస్తుంది.అయితే ఇప్పుడు జనసేనలో సీనియర్ మోస్ట్ లీడర్లలో అనకాపల్లి జిల్లాకు చెందిన కొణతాల రామకృష్ణ ఒకరు. ఈ క్రమంలో విశాఖ జిల్లాతో పాటు ఉత్తరాంధ్ర పాలిటిక్స్‌పై పూర్తి అవగాహన ఉన్న కొణతాలకు మంత్రి పదవి దక్కుతుందని అంతా ఊహించారు. పైగా బలమైన బీసీ సామాజిక వర్గానికి చెందిన వారిగా ఉన్నారాయన. ఆ సామాజికవర్గానికి 25 ఏళ్ల క్రితం చివరి సారిగా మంత్రి యోగం దక్కింది. మళ్లీ ఇంతవరకూ ఆ ఛాన్స్ రానే లేదు. దాంతో విశాఖలో అనేక నియోజకవర్గాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావితం చూపించగల గవర సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలన్న డిమాండ్ ఉంది. కానీ అది ఎందుకో కుదరలేదు.ఇక ఈ ఏడాది మధ్యలో మంత్రి వర్గ విస్తరణ జరగబోతున్నట్లు ప్రచారం సాగుతోంది. దాంతో అనకాపల్లి జిల్లా నుంచి కొణతాల రామకృష్ణకు జనసేన కోటాలో మంత్రి పదవి ఖాయమని టాక్ నడుస్తోంది. ప్రస్తుతం జనసేనలో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చారు. పార్టీకి మరో మంత్రిపదవి దక్కితే అది నాగబాబుకు ఇస్తారనే చర్చ ఉండేది. అయితే ఒకే కులానికి ..ఒకే కుటుంబానికి అన్ని పదవులు ఇచ్చారన్న విమర్శలు ఫేస్ చేయాల్సి వస్తుందని జనసేన అధినాయకత్వమే..నాగబాబును మంత్రి చేయాలనుకున్న డెసిషన్‌ను వెనక్కి తీసుకున్నట్లు చెబుతుంటారు. దీంతో బీసీల నుంచి కీలక నేతకు మంత్రి పదవి ఇస్తే బాగుంటుందన్న ఆలోచన జనసేనలో ఉందని అంటున్నారు. పైగా గోదావరి జిల్లాల తర్వాత ఉత్తరాంధ్ర జిల్లాలలో జనసేనకు మంచి బలం ఉంది. ఆరు ఎమ్మెల్యే సీట్లను ఇక్కడ ఆ పార్టీ గెలుచుకుంది. ఫ్యూచర్ పాలిటిక్స్‌ను దృష్టిలో పెట్టుకుని కొణతాలకు మంత్రి పదవి ఇవ్వొచ్చన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.మంత్రి పదవి రేసులో కొణతాల ఉన్నారని చర్చ జరుగుతున్న వేళ..బడ్జెట్ సమావేశాలలో ఆయన ఏకంగా సీఎం చంద్రబాబు ఫ్యామిలీ మొత్తాన్ని పొగిడేశారు. చంద్రబాబు, లోకేశ్‌ను మాత్రమే కాదు భువనేశ్వరి, బ్రాహ్మణి, ఆఖరికి దేవాంశ్‌ను కూడా పొగడ్తలతో ముంచెత్తారు కొణతాల. ఒకే కుటుంబంలో అందరూ ప్రతిభావంతులే అని కొణతాల చెప్పుకొచ్చారు. ఈ మధ్య ఆ కుటుంబంలోని వారంతా వివిధ రంగాల్లో సత్తా చాటి అవార్డులు అందుకున్నారని ఇంట్రెస్టింగ్ వ్యాఖ్యలు చేసి చర్చకు తెరదీశారు. అయితే ఉన్నట్లుండి ఆయన చంద్రబాబు కుటుంబాన్ని మొత్తం పొగిడేయడం హాట్ టాపిక్ అవుతోంది. పైగా జనసేన ఎమ్మెల్యేగా ఉంటూ టీడీపీ వారి కంటే ఎక్కువగా బాబు కుటుంబాన్ని కొణతాల పొగడటం వెనక మంత్రి పదవి కోరికలు ఉన్నాయా అన్న చర్చ సాగుతోంది.కొణతాలకు మంత్రి పదవి ఇవ్వాలా? వద్దా? అనేది పవన్ నిర్ణయమని..కొణతాల చంద్రబాబును పొగిడింది మంత్రి అందుకోసమేనన్న ప్రచారం సరికాదన్న అభిప్రాయాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనా తన పొలిటికల్ ట్రాక్ రికార్డ్ లో ఎప్పుడూ రెబల్ స్టార్‌గా ఉన్న కొణతాల..గతంలో ఎప్పుడూ ఇంతలా ఎవరినీ పొగడలేదన్న చర్చ మాత్రం ఆసక్తికరంగా మారింది.

# ఏప్రిల్ 1 నుంచి రైల్వే జోన్...

విశాఖపట్టణం, ఫిబ్రవరి 1 7

దక్షిణ కోస్తా జోన్ కార్యకలాపాలకు సంబంధించి కీలక ముందడుగు పడుతోంది. విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటవుతున్న జోన్ కార్యకలపాలు ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. దక్షిణ మధ్య రైల్వే అధికారులకు సమాచారం వచ్చినట్లు తెలుస్తోంది. ఏప్రిల్ 1న కొత్త రైల్వే జోన్?కు అపాయింటెడ్? డేగా ప్రకటించబోతున్నారట. ఈ నెలాఖరుకు ప్రకటన వస్తుందని చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలు, ముఖ్యంగా ఉత్తరాంధ్రవాసుల కల నెరవేరబోతోంది. కొత్త రైల్వే జోన్‌కు సంబంధించి అపాయింటెడ్ డేకు ముహూర్తం ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. అన్ని కుదిరితే ఏప్రిల్ 1 నుంచి కొత్త రైల్వేజోన్ కార్యకలాపాలు ప్రారంభించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. సికింద్రాబాద్ కేంద్రంగా ఉన్న దక్షిణ మధ్య రైల్వే విభజన ప్రక్రియలో భాగంగా.. ఆరు డివిజన్లు విడిపోతున్నాయి. దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్‌లు మాత్రమే ఉంటాయి. కొత్తగా దక్షిణ కోస్తా జోన్ ఏర్పాటు కాబోతోంది.. అందులో కొత్తగా ఏర్పడే విశాఖపట్నం డివిజన్, తూర్పుకోస్తా జోన్‌లో కొంతభాగం, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు కలిపి ఉంటాయి.కొత్తగా ఏర్పాటవుతున్న రైల్వే జోన్‌కు ఏప్రిల్ 1న అపాయింటెడ్ డేగా ప్రకటించే అవకాశం ఉందంటున్నారు. ఇప్పటి నుంచి చూస్తే ఆరు వారాల సమయం ఉంది.. మరి అంత తక్కువ సమయం సరిపోతుందా అనే అంశంపై కూడా తెరపైకి వచ్చింది. త్వరలోనే దీనిపై ఓ క్లారిటీ వస్తుందని.. ఈ నెలాఖరు లోపు కొత్త జోన్ అపాయింటెడ్ డేపై నోటిఫికేషన్ వస్తుందని భావిస్తున్నారు. రైల్వే బోర్డుకు తొమ్మిది నెలల క్రితమే డివిజన్ల వారీగా విభజన ప్రక్రియతో పాటుగా మిగిలిన అంశాలపై డీపీఆర్ పంపించారు. ఈ మేరకు విభజన ప్రక్రియను చేపట్టారు. ఈ నెలలోనే అపాయింటెడ్ డే ప్రకటిస్తారని భావిస్తున్నారు.కేంద్రం ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో విశాఖపట్నం కేంద్రంగా కొత్తగా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. గత పదేళ్లుగా కొత్త రైల్వే జోన్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్రం నుంచి వినతులు అందజేశారు. గతేడాది ఫిబ్రవరి నెలలో కేంద్ర కేబినెట్ కొత్త రైల్వే జోన్‌కు ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి కొత్త రైల్వే జోన్‌కు జీఎంతో పాటుగా అవసరమైన అధికారుల్ని, మిగిలిన కసరత్తును చేపట్టింది. ఈ మేరకు అవసరమైన సరిహద్దుల్లో మార్పులు చేర్పులు, రైళ్ల నిర్వహణ, ఆదాయ వ్యయాలు వంటి అంశాలపై కసరత్తు చేశారు. ఇప్పుడు అపాయింటెడ్ డేను ప్రకటించే దిశగా అడుగులుపడుతున్నాయి. అలాగే ఆయా డివిజన్లలో మార్పులు, చేర్పులు చేయనున్నారు.విశాఖపట్నంలో దక్షిణ కోస్తా రైల్వే జోన్ జీఎం తాత్కాలిక కార్యాలయాన్ని సిరిపురంలో ఉన్న డెక్ భవనంలో ఏర్పాటు చేస్తున్నారు. అక్కడ రెండు అంతస్తుల్ని లీజు కింద తీసుకున్నారు. అలాగే దక్షిణ కోస్తా రైల్వే జోన్ శాశ్వత ప్రధాన కార్యాలయం పనులు కూడా వేగవంతం అయ్యాయి. ముడసర్లోవలో ఏపీ సర్కార్ భూమిని కేటాయించగా.. అక్కడ పనులు ప్రారంభం అయ్యాయి.. గతేడాది జనవరిలో ప్రధాని మోదీ ఈ పనులకు వర్చువల్ ద్వారా శంకుస్థాపన చేశారు. మొత్తం 54 ఎకరాలను కార్యాలయం కోసం కేటాయించారు. రూ.192 కోట్లతో పరిపాలనా భవనానికి ఖర్చవుతుందని అంచనా వేశారు.. 12 అంతస్తుల్లో భవనం నిర్మిస్తున్నారు.

# దోమలపై హైటెక్ యుద్ధం

కర్నూలు, ఫిబ్రవరి 17

ప్రజారోగ్యానికి పెను సవాల్ విసురుతున్న దోమలపై హైటెక్ యుద్ధానికి ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. దోమల నియంత్రణ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సేవలు ఉపయోగించనుంది. ఏఐ ఆధారంగా పనిచేసే స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్ ద్వారా దోమలను కట్టడి చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా తిరుపతిలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ విధానాన్ని పరిశీలించనున్నారు. అక్కడ వచ్చే ఫలితాల ఆధారంగా మరిన్ని నగరాలకు విస్తరించాలనే ఆలోచనలో ఏపీ ప్రభుత్వం ఉంది. తిరుపతిలో ప్రైవేట్ సంస్థకు ఈ పనులు అప్పగించనున్నారు.దోమలు.. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా.. ప్రతి ఒక్కరినీ వేధిస్తున్న సమస్య. ప్రజారోగ్యానికి ప్రధాన సవాలు విసురుతున్నవి దోమలే.. ఈ నేపథ్యంలో దోమలపై హైటెక్ యుద్ధానికి ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. టెక్నాలజీ సాయంతో దోమలకు చెక్ పెట్టాలని భావిస్తోంది. అందులో భాగంగా కృత్రిమ మేధ ఆధారంగా పనిచేసే స్మార్ట్ దోమల నిఘా వ్యవస్థ (స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్) అందుబాటులోకి తెస్తోంది ఏపీ ప్రభుత్వం. ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో తొలుత ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించనున్నారు. ఇక్కడ వచ్చే ఫలితాల ఆధారంగా రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాలకు ఈ స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్ విస్తరించే ఆలోచనలు చేస్తున్నారు.స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్‌లో భాగంగా తొలుత ముందుగా నిర్ణయించిన కొన్ని ప్రాంతాలలో ఐవోటీ పరికరాలు ఏర్పాటు చేస్తారు. ఈ పరికరాలు ప్రత్యేకమైన వాసన కలిగి ఉంటాయి. ఫిరమోన్ సాయంతో ఈ ప్రత్యేక వాసన వచ్చేలా అధికారులు వీటిని రూపొందించారు. దీంతో దోమలను ఇవి సులువుగా



ఆకర్షిస్తాయి. దీని ద్వారా ఆ ప్రాంతంలో దోమల సాంద్రత ఎలా ఉంది.. అవి ఏ జాతి దోమలు, వాటి లింగం ఏంటనే వివరాలను ఈ ఐవోటీ పరికరాలు గుర్తిస్తాయి. ఈ సమాచారాన్ని వెంటనే సెంట్రల్ డ్యాష్ బోర్డుకు పంపిస్తుంది. ఈ డ్యాష్ బోర్డు.. ఏఐ సాయంతో ఈ వివరాలను విశ్లేషించి.. ఆ ప్రాంతంలో దోమల తీవ్రత ఎలా ఉందనే దానిపై అధికారులను అప్రమత్తం చేస్తుంది. ఆ తర్వాత దోమల నియంత్రణ కోసం డ్రోన్ల సాయంతో మందులను పిచికారీ చేసేలా ప్రణాళికలు రచించారు.మరోపతి తిరుపతిలో దోమలు అధికంగా ఉండే 250 హాట్‌స్పాట్లు గుర్తించారు. వీటిలోని కొన్ని ప్రాంతాలలో జాప్ ట్రాపులు, ఐవోటీ సెన్సార్లు ఏర్పాటు చేయనున్నారు. 20 లక్షలతో నాలుగుచోట్ల ఈ పరికరాలను ఏర్పాటు చేయనున్నారు. అలాగే తిరుపతిలో ఈ పనులను ఓ ప్రైవేట్ సంస్థకు అప్పగించనున్నారు. ఈ నాలుగుచోట్ల వచ్చే ఫలితాల ఆధారంగా తిరుపతి మొత్తం ఈ సేవలు విస్తరించే ఆలోచనలో అధికారులు ఉన్నారు. ఈ స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్‌ను తిరుపతితో పాటుగా విశాఖ, విజయవాడ, కర్నూలు, కాకినాడ, నెల్లూరు, రాజమండ్రి ప్రాంతాల్లో అమలు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.

# కొత్త బాధ్యతలతో జేడీ



ఒంగోలు, ఫిబ్రవరి 17, (

జేడీ లక్ష్మీనారాయణ.. తెలుగు ప్రజలకు పరిచయం అక్కరలేని పేరు. ఉమ్మడి రాష్ట్రంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి మరణానంతరం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వైఎస్సార్ కొడుకు, మాజీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై పెట్టిన అక్రమాస్తుల కేసు విచారణతో సీబీఐ డైరెక్టర్‌గా జేడీ లక్ష్మీనారాయణ గుర్తింపు పొందారు. తర్వాత ఉద్యోగం నుంచి స్వచ్ఛంద రిటైర్మెట్ తీసుకున్న ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. పార్టీ పెట్టారు. 2019 ఎన్నికల్లో పార్టీ తరఫున అభ్యర్థులను నిలిపి పోటీ చేశారు. కానీ అప్పటి వైసీపీ ధాటికి ఒక్క సీటు కూడా గెలవలేదు. తర్వాత విశ్లేషకుడిగా, మోటివేటర్‌గా కొనసాగుతూ వచ్చారు. మహారాష్ట్ర కేడర్ ఐపీఎస్ అయిన లక్ష్మీనారాయణ ఇప్పుడు కొత్త ఉద్యోగంలో చేరారు. మేఘా ఇంజినీరింగ్ అనుబంధ సంస్థ ఈవీ ట్రాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ నియామకాన్ని సంస్థ లింక్డ్ఇన్‌లో ప్రకటించింది. ఎన్ఐటీ వరంగల్‌లో మెకానికల్ ఇంజినీరింగ్ బీటెక్, ఐఐటీ మద్రాస్‌లో ఎంటెక్ పూర్తి చేసిన ఆయన అశోక్ లేల్యాండ్ ఆర్ అండ్ డీలో కెరీర్ ప్రారంభించారు. 1990 బ్యాచ్ మహారాష్ట్ర కేడర్ ఐపీఎస్‌గా ముంబైలో అడిషనల్ డైరెక్టర్ జనరల్‌గా ఉద్యోగ విరమణ చేశారు. 2006?13 మధ్య సీబీఐలో జగన్ అక్రమాస్తుల కేసు సహా హైప్రొఫైల్ దర్యాప్తులు చేపట్టారు. పదవీవిరమణ తర్వాత జనసేన పార్టీ తరఫు విశాఖపట్నం ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2023లో జై భారత్ నేషనల్ పార్టీ స్థాపించారు. తూర్పు గోదావరి ధర్మవరంలో పొలం కౌలుకు తీసుకొని వ్యవసాయం కూడా చేశారు. కుమారుడు ఆల్ ఇండియా సర్వీసులో పనిచేస్తున్నారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే ఈవీ ట్రాన్స్ దేశంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ బస్ ఆపరేటర్. తెలంగాణ ఆర్టీసీ ఒలెక్ట్రా బస్సులు, ముంబై, పుణే, గోవాలోని వాహనాలు తయారు చేస్తుంది. లక్ష్మీనారాయణ ఆర్థిక, కార్యాంగ నిర్వహణ అనుభవం సంస్థ విస్తరణకు ఉపయోగపడుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే.. ఇటీవల లక్ష్మీనారాయణ భార్య ఆన్‌లైన్ ట్రేడింగ్ స్కామ్‌లో రూ.2.58 కోట్లు కోల్పోయారు. లాభాలు హామీ ఇచ్చి మోసం చేసినవారిపై జనవరిలో సైబర్ క్రై మ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# హిందూపురంలో షాకింగ్ వీడియో

అనంతపురం, ఫిబ్రవరి 16,

సమాజంలో మహిళల పట్ల, చిన్నారుల పట్ల అమానుషాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎప్పటికప్పుడు ఇవి వెలుగు చూస్తున్నా.. పోలీసులు కఠిన చర్యలకు దిగుతున్నా నియంత్రణలోకి రావడం లేదు. ఈ లైంగిక వేధింపులకు సంబంధించి రాజకీయ నేతలపై కూడా ఆరోపణలు వస్తున్నాయి. అటువంటిదే మరో ఘటన సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని హిందూపురం నియోజకవర్గంలో ఓ మైనర్ బాలికపై.. ఓ పార్టీకి చెందిన గ్రామ నాయకుడు వేధింపులకు దిగాడు. వికృత చేష్టలకు పాల్పడ్డాడు. సోషల్ మీడియాలో పెడతానని బెదిరించి అఘాయిత్యానికి ప్రయత్నించాడు. ప్రస్తుతం ఈ వీడియో విపరీతంగా వైరల్ అవుతోంది. ఇటీవల మహిళలపై లైంగిక వేధింపులకు సంబంధించిన వీడియోలు ఎక్కువగా వెలుగులోకి వస్తున్నాయి. ప్రధానంగా రాజకీయ పార్టీల నేతలు ఈ వేధింపులకు దిగుతున్నారు. బాధితులుగా మారుతున్న వారు ఆ వీడియోలను బయటపెట్టి న్యాయం చేయాలని కోరుతున్నారు. మరోవైపు నేరాలకు పాల్పడుతున్న వారు ఆ వీడియోలను తీసి పైశాచిక ఆనందం పొందుతున్నారు. ఈ క్రమంలో ఆ వీడియోలు బయటకు వస్తున్నాయి. అయితే ఈ మొత్తం వ్యవహారంలో మహిళలు, చిన్నారులు బాధితులుగా ఉండగా.. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రత్యర్థులు ఈ వీడియోలను వైరల్ చేస్తున్నారు. హిందూపురం నియోజకవర్గంలో ఓ గ్రామానికి చెందిన చోటా నాయకుడు.. ఓ మైనర్ బాలిక పట్ల అమానుషంగా ప్రదర్శించాడు.




అసభ్యకరంగా ప్రవర్తిస్తూ లైంగిక దాడికి ప్రయత్నిస్తున్న వీడియోలు ఇప్పుడు బయటకు వచ్చాయి. సదరు నాయకుడు పాఠశాలకు వెళ్తున్న బాలికను ట్రాప్ చేసి.. ఓ ఇంటికి తీసుకెళ్లి లైంగిక దాడికి ప్రయత్నించే క్రమంలో.. వికృత చేష్టలకు పాల్పడ్డాడు. అలా చేసి సెల్ఫోన్లో చిత్రీకరించి.. తిరిగి బాధితురాలను బ్లాక్ మెయిల్ చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ వీడియోలు బయటకు రావడంతో.. సదరు నేతపట్ల ఆరోపణలు వచ్చి పడుతున్నాయి. ప్రధాన నాయకుడికి అనుచరుడిగా ప్రచారం నడుస్తోంది.

# రకాల మెంబర్ షిప్‌తో జనసేన

విజయవాడ, ఫిబ్రవరి 17

జనసేన పార్టీ తన సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తోంది. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, కార్యకర్తల భాగస్వామ్యాన్ని క్రమబద్ధీకరించేందుకు సరికొత్త సభ్యత్వ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ క్రమంలో పార్టీలో మూడు రకాల సభ్యత్వ వర్గాలను నిర్ణయించింది. జనసేన పార్టీ తన శ్రేణులను మూడు విభాగాలుగా విభజించింది. మొదటి వారిని ఉద్యమి గా పిలుస్తారు. వీరు పార్టీపై నమ్మకం, అభిమానంతో ప్రాథమిక సభ్యత్వం తీసుకున్న వారు. రెండవ కేటగిరీకి చెందిన వారిని సాధక్ అని పిలుస్తారు. వీరు కేవలం సభ్యులుగానే కాకుండా, పార్టీ సభ్యత్వ నమోదును వేగవంతం చేస్తూ, పార్టీ ఆశయాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లే క్రియాశీలక పాత్ర పోషిస్తారు. ఇక మూడవ కేటగిరీలోకి ప్రధాతలు వస్తారు. వీరు పార్టీకి వివిధ రూపాల్లో ఆర్థికంగా లేదా మేధోపరంగా అండగా నిలుస్తూ, నాయకత్వ బాధ్యతలు చేపట్టి పార్టీ బలోపేతానికి కృషి చేస్తారు. సభ్యత్వ నమోదు ప్రక్రియను పారదర్శకంగా మరియు సులభంగా నిర్వహించేందుకు జనసేన పార్టీ డిజిటల్ పద్ధతులను అవలంబిస్తోంది. ప్రతి సభ్యుని వివరాలను ఆన్‌లైన్ డేటాబేస్‌లో నిక్షిప్తం చేయడం ద్వారా, భవిష్యత్తులో వారికి ఇన్సూరెన్స్ వంటి ప్రయోజనాలను అందించాలని పార్టీ భావిస్తోంది. ముఖ్యంగా యువతను ఈ ఉద్యమి-సాధక్-ప్రధాత ' విధానం వైపు ఆకర్షించడం ద్వారా పార్టీలో జవాబుదారీతనం పెరుగుతుందని నాయకత్వం ఆశిస్తోంది. ఏపీలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ప్రతి గ్రామం, వార్డులో జనసేన జెండాను రెపరెపలాడించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగుతోంది. సాధారణ సభ్యుల నుండి నాయకుల వరకు వారి పనితీరు , అంకితభావాన్ని బట్టి ఈ వర్గీకరణలో గుర్తింపు లభిస్తుంది. ఈ నూతన విధానం ద్వారా పార్టీ కేడర్‌లో కొత్త ఉత్సాహం నింపడంతో పాటు, క్రమశిక్షణతో కూడిన రాజకీయ వ్యవస్థను నిర్మించాలని పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు.

# రాజకీయ రొచ్చులోకి హీరోయిన్లు

# తెలంగాణలో రకుల్.. తమిళంలో త్రిష



చెన్నై, ఫిబ్రవరి 17,

అమ్మ, ఆలి, చెల్లి... ఆడవాళ్ళ ప్రస్తావన లేకుండా తిట్టు చూద్దాం అని ఓ సినిమాలో విలన్‌కు సవాల్ విసురుతాడు హీరో. ఇప్పుడు రాజకీయ నాయకులకు సైతం ఈ విధమైన సవాల్ విసరాలేమో!? హీరోయిన్లను అడ్డు పెట్టుకుని విమర్శలు వద్దని, కేవలం రాజకీయాలకు మాత్రమే పరిమితం కావాలని! ఎందుకంటే... తెలంగాణలో రకుల్ ప్రీత్ సింగ్, తమిళనాడులో త్రిషను కొందరు నేతలు తమ స్వార్థం కోసం రాజకీయాల్లోకి లాగుతూ ప్రత్యర్థి పార్టీ నాయకులను టార్గెట్ చేశారు. త్రిషకు, రాజకీయాలకు సంబంధం లేదు. ప్రత్యేక్షంగా ఎవరికీ, ఏ రాజకీయ పార్టీకి త్రిష మద్దతు ఇచ్చిన సందర్భాలు లేవు. కానీ, ఇప్పుడు తమిళ రాజకీయాలు ఆమె చుట్టూ తిరుగుతున్నాయి. అందుకు కారణం కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ పార్టీ స్థాపించి రాజకీయాల్లోకి రావడం. తమిళ రాజకీయాల్లో తాను ఒంటరిగా పోటీ చేస్తానని దళపతి విజయ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దాంతో మిగతా రాజకీయ పార్టీలు ఆయనపై కత్తి కట్టాయి. అది సహజం. విజయ్ 'జన నయగన్' విడుదలకు అడ్డంకులు ఏర్పడ్డాయి. అందులో రాజకీయ కోణం చూస్తున్నారు కొందరు. నిజానిజాలు పక్కన పెడితే... విజయ్ వరకు సంబంధించిన వ్యవహారం అది. విజయ్ మీద విమర్శలు గుప్పించే క్రమంలో తమిళనాడు భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు నయనార్ నాగేంద్రన్ ఓ అడుగు ముందుకేసి... త్రిష ఇంటి నుంచి విజయ్ బయటకు రావాలని కామెంట్ చేశారు. ఆయన వ్యాఖ్యలపై విజయ్ - త్రిష అభిమానులు, మహిళా సంఘాలు భగ్గుమన్నాయ్. తెలంగాణలోనూ ఈ విధమైన నీచ రాజకీయాలు ఇటీవల జరిగాయి. భారతీయ రాష్ట్ర సమితి నాయకుడు, కేసీఆర్ తనయుడు కల్వకుంట్ల తారక రామారావు (కేఆర్ఆర్)కు, కథానాయిక రకుల్ ప్రీత్ సింగ్‌కు ముడి పెడుతూ విమర్శలు చేశారు, ఇంకా చేస్తున్నారు ప్రత్యర్థులు. ఆ మధ్య సమంత వ్యక్తిత్వాన్ని తక్కువ చేసేలా విమర్శలు చేసి తర్వాత క్షమాపణలు చెప్పారు కొండా సురేఖ. తెలంగాణ రాజకీయ విమర్శల్లో అప్పుడప్పుడూ సురేఖా వాణి పేరూ వినిపిస్తూ ఉంటుంది. ఆ మధ్య తమిళనాడు రాజకీయాల్లో ప్రదీప్ రంగనాథన్ 'డ్రాగన్', విశ్వక్ సేన్ 'ఫంకీ' హీరోయిన్ కయాదు లోహర్ పేరు హైలైట్ అయ్యింది. ఎందుకు? రాజకీయాల్లో హీరోయిన్లను టార్గెట్ చేయడం ఎందుకు? ఇప్పుడు చిత్ర పరిశ్రమ నుంచి కాదు... సామాన్యుల నుంచి వ్యక్తం అవుతున్న ప్రశ్న. విలువలతో కూడిన రాజకీయాలను కొందరు ఎప్పుడో వదిలేశారు. కనీసం ఆడవాళ్లను తీసుకు రాకుండా రాజకీయాలు చేయలేరా? సినిమాల్లో విజయ్ - త్రిషది హిట్ పెయిర్. కొన్ని సినిమాలు చేసిన హీరో హీరోయిన్ల మధ్య పరిచయం ఉంటుంది. సినిమాల్లో ఉన్నట్టు బయట ఉంటారని విమర్శలు చేయడం ఎంత వరకు సబబు? అసలు రాజకీయాలతో సంబంధాలు లేని రకుల్ పేరు లాగడం ఎందుకు??తమిళనాడులో త్రిష... తెలంగాణలో రకుల్... రాజకీయాలకు సాఫ్ట్ టార్గెట్ కింద మారారు. సినిమాల్లో నటించడం, తమ పని ఏదో తాము చూసుకోవడం తప్ప ఈ తరహా రాజకీయ విమర్శలకు బదులు ఇవ్వరు. ఒకవేళ ఇస్తే మళ్ళీ మళ్ళీ వచ్చే రాజకీయ విమర్శలు అన్నిటికీ బదులు ఇవ్వవలసి ఉంటుంది. అందుకని, త్రిష - రకుల్ మౌనం వహిస్తున్నారు. విమర్శలను వాదిస్తున్నారు. దాంతో కొందరు రాజకీయ నాయకులు - వాళ్ళ అనుచరులకు చెందిన సోషల్ మీడియా ఖాతాల్లో హీరోయిన్లపై వ్యక్తిత్వ దాడి కొనసాగిస్తోంది. దీనికి చెక్ పెట్టాల్సిన అవసరం ఉంది.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ రైల్వేలోని టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్
website:www.scr.indianrailways.gov.in

**Tender Notice No. LGD/L/20/2025-26-OT, Dated : 16-02-2026** PUB/1950

భారత రాష్ట్రపతి తరపున మరియు ఆయన తరపున వ్యవహరించే Dy.CEE/LGDS/ఎల్‌జిడిఎస్ టెండర్ నెం LGD/L/20/2025-26/OT - E-టెండర్ ముగింపు తేదీ : 13-03-2026 మధ్యాహ్నం 3:00 గంటలకు E --టెండర్లను ఆహ్వానిస్తుంది. బిడ్డర్లు తమ అసలు/సవరించిన బిడ్‌లను ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే సమర్పించ గలరు. ఈ టెండర్‌కు వ్యతిరేకంగా మాన్యువల్ ఆఫర్‌లు అనుమతించబడవు మరియు అటువంటి మాన్యువల్ ఆఫర్‌లు స్వీకరించబడిన ఏవైనా విస్మరించబడతాయి.

ఈ టెండర్‌కు వ్యతిరేకంగా ఇర్న్‌వర్డ్ మనీ (బిడ్ సెక్యూరిటీ) కోసం కాంట్రాక్టర్లు చెల్లింపులు చేయడానికి అనుమతించబడ్డారు, ఇ-పేమెంట్ గేట్‌వే ద్వారా నగదు రూపంలో లేదా షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి బ్యాంక్ గ్యారెంటీ బాండ్‌గా లేదా టెండర్ డాక్యుమెంట్లలో పేర్కొన్న విధంగా డిపాజిట్ చేయాలి. బ్యాంక్ గ్యారెంటీ బాండ్ అనుబంధం-VI A ప్రకారం ఉంటుంది మరియు బిడ్ చెల్లుబాటు వ్యవధి తర్వాత 60 రోజుల పాటు చెల్లుబాటు అవుతుంది. బిడ్‌ల సమర్పణ గడువు ముగిసిన 5 పని దినాలలోపు టెండర్ డాక్యుమెంట్‌లో సూచించిన విధంగా నామినేట్ చేయబడిన అధికారికి అసలు బ్యాంక్ గ్యారెంటీని వ్యక్తిగతంగా అందజేయాలి. ఇ--టెండరింగ్ పోర్టల్ (IREPS)లో బిడ్‌తో పాటు B.G. యొక్క స్కాన్ చేసిన కాపీని సమర్పించక పోవడం మరియు/లేదా పేర్కొన్న వ్యవధిలోపు అసలు B.G. ను సమర్పించకపోవడం బిడ్‌ను పూర్తిగా తిరస్కరించడానికి దారితీస్తుంది.

క్రమ సంఖ్య : 1. టెండర్ సంఖ్య : LGD/L/20/2025-26/OT. వివరణ పని పరిమాణం: వేరియబుల్ కేటాయింపు మౌలా-అలిలోని ఫ్లాష్ బట్ వెల్డింగ్ ప్లాంట్ (FBWP) వద్ద రోలర్ పాత్ కోసం ఫ్రీక్వెన్సీ డ్రైవ్ (VFD). ప్రకటించిన విలువ (రూ.) : రూ.47,37,650.70 (రూపాయలు నలభై ఏడు లక్షల ముప్పై ఏడు వేల ఆరు వందల యాభై ఆ డెబ్బై పైసలు మాత్రమే). బిడ్ సెక్యూరిటీ (రూ.): 94,800/-. అంగీకార పత్రం జారీ చేసిన తేదీ నుండి. ముగింపు తేదీ: 13-03-2026 మధ్యాహ్నం 3:00 గంటలకు. పూర్తి చేసే కాలం: ఆరు నెలలు

1. వెబ్‌సైట్ వివరాలు www.ireps.gov.in : మరిన్ని టెండర్ నిబంధనలు / వివరాల కోసం (టెండర్ పత్రాలలో అందుబాటులో ఉంది) మరియు టెండర్ పత్రాలు, సవరణలను డౌన్‌లోడ్ చేసుకోవడానికి, దయచేసి మా వెబ్‌సైట్ https://www.ireps.gov.in/ ని సందర్శించండి.

**డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, క్యారేజ్ వర్క్‌షాప్, లాలాగూడ, సికింద్రాబాద్.**

**Tender Notice No.: 22-MECH-ICF-FUR-TPT-25-26 Dated : 14-02-2026** PUB/1951

భారత రాష్ట్రపతి తరపున మరియు తిరుపతి తరపున డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్, ముగింపు తేదీ కింద ఇక్కడ పేర్కొన్న టెండర్ నంబర్: కింద 11:00 గంటల వరకు E-టెండర్లను ఆహ్వానిస్తున్నారు. బిడ్డర్లు తమ అసలు / సవరించిన బిడ్లను ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే సమర్పించగలరు. ఈ టెండర్‌కు వ్యతిరేకంగా మాన్యువల్ ఆఫర్‌లు అనుమతించబడవు మరియు అటువంటి మాన్యువల్ ఆఫర్‌లు స్వీకరించబడిన ఏవైనా విస్మరించబడతాయి.

వరుస సంఖ్య 1. పని వివరణ: టెండర్ నం: 22-MECH-ICF-FUR-TPT-25-26 తేదీ: 14-02-2026 "తిరుపతిలోని క్యారేజ్ రిపేర్ షాపులోని ICF కోచ్‌లలో ఫర్నిషింగ్ వస్తువులపై శ్రద్ధ". సుమారు ఖర్చు (రూ.లలో) : రూ.5,37,50,432.20/-. బిడ్ సెక్యూరిటీ (రూ.లలో): 4,18,800/-. పూర్తయిన వ్యవధి: పని ప్రారంభించిన తేదీ నుండి 24 నెలలు. ముగింపు తేదీ: 09-03-2026 @ 11:00

వెబ్‌సైట్ వివరాలు : www.ireps.gov.in లో చూడవచ్చు. మరిన్ని టెండర్ నిబంధనలు / వివరాల కోసం (టెండర్ పత్రాలలో అందుబాటులో ఉంది) మరియు టెండర్ పత్రాలు, కొరిజెండమ్ డౌన్‌లోడ్ చేసుకోవడానికి, దయచేసి మా వెబ్‌సైట్ https://www.ireps.gov.in ని సందర్శించండి.

**డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్, క్యారేజ్ రిపేర్ షాప్, తిరుపతి.**

**E-Tender Notice No. C-SG-PT-ABS-ISG-NW-MOO, Dated : 14-02-2026** PUB/1952

భారత రాష్ట్రపతి తరపున మరియు ఆయన తరపున వ్యవహరించే డిప్యూటీ చీఫ్ సిగ్నల్ మరియు టెలికమ్యూనికేషన్ ఇంజనీర్ / ప్రాజెక్ట్ / టెలి / సికింద్రాబాద్ ఈ క్రింది పనుల కోసం ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

టెండర్ నంబర్ మరియు తేదీ : C-SG-PT-ABS-ISG-NW-MOO, తేదీ: 14-02-2026. పని పేరు: గుంతకల్ డివిజన్‌లోని NW-MOO విభాగంలో ABS హట్‌ల కోసం RDSO ఎర్తింగ్ పథకం ప్రకారం ఎలక్ట్రికల్ ఇన్‌స్టలేషన్ (హై పవర్ గ్యాస్ డిశ్చార్జ్ ట్యూబ్) యొక్క కండక్టింగ్ భాగాల యొక్క ఈక్విపోటెన్షియల్ బాండింగ్ సరఫరా మరియు సంస్థాపన. అంచనా వేసిన ప్రాజెక్ట్ ఖర్చు: రూ. 55,43,245.00/-. బిడ్ సెక్యూరిటీ: రూ. 1,10,900.00/-. పని వ్యవధి : 6 నెలలు. ముగింపు తేదీ (బిడ్ గడువు తేదీ) : 17-03-2026న 15:00 గంటలకు. ఆఫర్ చెల్లుబాటు: బిడ్ ముగింపు తేదీ నుండి 90 రోజులు. టెండర్ బుక్‌లెట్ ధర: రూ. 0/-.

అన్ని బిడ్డింగ్‌లు ఇండియన్ రైల్వే ఈ-టెండరింగ్ పోర్టల్ www.ireps.gov.in లో ఉన్నాయి. ఈ టెండర్‌కు వ్యతిరేకంగా మాన్యువల్ ఆఫర్‌లు అనుమతించబడవు. మరిన్ని వివరాలను www.ireps.gov.in లో చూడవచ్చు.

**డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, (ప్రాజెక్ట్స్/టెలి), సికింద్రాబాద్.**

**Tender Notice No.: 18_DRM_W_HYB_26, Dated : 13-02-2026** PUB/1953

భారత రాష్ట్రపతి తరపున మరియు తిరుపతి తరపున డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్, ముగింపు తేదీ కింద ఇక్కడ పేర్కొన్న టెండర్ నంబర్: కింద 11:00 గంటల వరకు E-టెండర్లను ఆహ్వానిస్తున్నారు. బిడ్డర్లు తమ అసలు / సవరించిన బిడ్లను ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే సమర్పించగలరు. ఈ టెండర్‌కు వ్యతిరేకంగా మాన్యువల్ ఆఫర్‌లు అనుమతించబడవు మరియు అటువంటి మాన్యువల్ ఆఫర్‌లు స్వీకరించబడిన ఏవైనా విస్మరించబడతాయి.

టెండర్ నం.: 18_DRM_W_HYB_26. పని పేరు: హైదరాబాద్ విభాగం: మురుగునీటి పారుదలలో మెరుగుదలలు, లీకైన పైకప్పు, నీటి సరఫరా ఏర్పాట్లు, ప్లింత్ ప్రొటెక్షన్ పనులు, అంతర్గత సర్వీస్ రోడ్లు, పార్కింగ్ షెడ్లు, టాయిలెట్లు, కిచెన్ ప్లాట్‌ఫాం మరియు స్టాఫ్ క్వార్టర్స్ కోసం ఫ్లై ప్రూఫ్ మెష్ అధికార పరిధిలో ఉన్నాయి. ADEN/MED. సుమారు విలువ రూ. 3,34,60,276/-. బిడ్ సెక్యూరిటీ : రూ. 3,17,300/-.

**డివిజనల్ రైల్వే మేనేజర్, వర్క్స్, హైదరాబాద్.**

A 2482

మరిన్ని టెండర్ షరతులు / వివరాల కోసం మరియు టెండర్ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవడానికి, దయచేసి https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించండి


# శశికళ కొత్త పార్టీ...



చెన్నై, ఫిబ్రవరి 17,

తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలు మొదలయ్యాయి. మాజీ ముఖ్యమంత్రి జయలలిత నెచ్చెలి వి.కె. శశికళ 2026 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సొంత పార్టీని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. అన్నాడీఎంకేలో తిరిగి చేరేందుకు ఆమె చేసిన ప్రయత్నాలను ఎడప్పాడి పళనిస్వామి వర్గం పూర్తిగా తిరస్కరించడంతో, ఆమె తన మద్దతుదారులతో కలిసి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. జయలలిత జయంతి రోజైన ఫిబ్రవరి 24, 2026న రామనాథపురం సమీపంలో శశికళ తన కొత్త పార్టీ పేరు , జెండాను ఆవిష్కరించే అవకాశం ఉంది. 2021 ఎన్నికల్లో రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటించిన ఆమె, ఈసారి మాత్రం సుమారు 40 నియోజకవర్గాల్లో పోటీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుత అన్నాడీఎంకే నాయకత్వం ఎంజీఆర్ , జయలలిత ఆశయాలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని, పార్టీని మళ్లీ గాడిలో పెట్టడమే తన ఉద్దేశమని ఆమె అనుచరులు పేర్కొంటున్నారు. అవినీతి కేసులో నాలుగేళ్ల జైలు శిక్ష అనుభవించిన శశికళకు ఎన్నికల్లో పోటీ చేసే విషయంలో ఇప్పటికీ సాంకేతిక ఇబ్బందులు ఉన్నాయి. ఆమె అనర్హత కాలం వచ్చే ఏడాది ప్రారంభంలో ముగుస్తుంది, కాబట్టి ఆమె ఈ ఏడాది ఎన్నికల్లో నేరుగా పోటీ చేసే అవకాశం లేదు. అయినప్పటికీ, పార్టీని నడిపించడం , తన మద్దతుదారులను బరిలోకి దింపడం ద్వారా తన రాజకీయ బలాన్ని నిరూపించుకోవాలని ఆమె భావిస్తున్నారు. శశికళ కొత్త పార్టీ వల్ల ప్రధానంగా అన్నాడీఎంకే కే ఎక్కువ నష్టం జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా దక్షిణ తమిళనాడులో బలమైన పట్టున్న తేవర్ సామాజిక వర్గం ఓట్లు అన్నాడీఎంకే నుండి శశికళ వైపు మళ్లే అవకాశం ఉంది. ఇప్పటికే విజయ్ పార్టీ ఎంట్రీతో తమిళ రాజకీయాలు వేడెక్కగా, ఇప్పుడు శశికళ రంగంలోకి రావడం వల్ల ఓట్లు మరింతగా చీలిపోనున్నాయి. ఇది పరోక్షంగా అధికార డీఎంకే కు ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. శశికళ ప్రకటన అన్నాడీఎంకేలోని ఈపీఎస్ వర్గానికి పెద్ద సవాలుగా మారింది. ఇప్పటికే ఓ. పన్నీర్ సెల్వం, టీటీవీ దినకరన్ వంటి నేతలు విడిపోయి ఉన్న తరుణంలో, శశికళ సొంత కుంపటి పెట్టడం వల్ల పార్టీ సంస్థాగతంగా మరింత బలహీనపడవచ్చు. అవినీతిపరులను పార్టీలోకి చేర్చుకోము అని పళనిస్వామి గట్టిగా చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో కేడర్ విడిపోవడం ఎన్నికల ఫలితాలపై తీవ్ర ప్రభావం చూపవచ్చు. తమిళనాడు రాజకీయాల్లో ఈసారి ద్విముఖ పోరాటం కాకుండా, డీఎంకే కూటమి, అన్నాడీఎంకే కూటమి, విజయ్-శశికళ వంటి చిన్న పార్టీల మధ్య బహుముఖ పోటీ సాగనుంది. శశికళ కేవలం 40 సీట్లలోనే ప్రభావం చూపినప్పటికీ, అన్నాడీఎంకే గెలుపోటములను శాసించే శక్తిగా మారే అవకాశం ఉంది. జయలలిత వారసురాలిగా ఆమెకు ఉన్న గుర్తింపు ప్రజల్లో ఎంతవరకు పనిచేస్తుందనేది 2026 అసెంబ్లీ ఎన్నికలే తేల్చాలి.

================

# రాజస్థాన్‌లో భారీ అగ్నిప్రమాదం..

# ఏడుగురు సజీవ దహనం

రాజస్థాన్ భివాడిలోని ఓ కెమికల్ ఫ్యాక్టరీలో ఘటనఫ్యాక్టరీ వస్త్రాల కర్మాగారంగా చలామణి అవుతూ అక్రమంగా బాణాసంచా తయారు చేస్తున్నారన్న జిల్లా అదనపు మెజిస్ట్రేట్ సుమిత్రా పారీక్ ఏడుగురు మృతిపై ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రగ్భ్రాంతిరాజస్థాన్ భివాడిలోని ఓ కెమికల్ ఫ్యాక్టరీలో నిన్న భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఏడుగురు కార్మికులు సజీవ దహనమయ్యారు. మరో ఇద్దరు ఫ్యాక్టరీలోనే చిక్కుకుని తీవ్రంగా గాయపడ్డారు. అకస్మాత్తుగా ఫ్యాక్టరీలో మంటలు చెలరేగగా.. కొద్ది సేపటికే భారీ పేలుళ్లు సంభవించాయి. దీంతో స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపుచేసి సహాయక చర్యలు చేపట్టారు. భద్రతా కారణాల దృష్ట్యా ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాల్లోని ప్రజలను ముందస్తుగా ఖాళీ చేయించారు. కాగా ప్రమాదంలో చిక్కుకున్న ఇద్దరు కార్మికులను రక్షించి ఆసుపత్రికి తరలించారు. ఇక ఈ ఫ్యాక్టరీ వస్త్రాల కర్మాగారంగా చలామణి అవుతూ అక్రమంగా బాణాసంచా తయారు చేస్తున్నట్లు జిల్లా అదనపు మెజిస్ట్రేట్ సుమిత్రా పారీక్ వెల్లడించారు.

# 3 నగరాల్లో ఫుడ్ స్ట్రీట్స్...

వరంగల్ ఫిబ్రవరి 17,

తెలంగాణలోని హన్మకొండ, నిజామాబాద్, మహబూబ్‌నగర్ నగరాల ప్రజలకు గుడ్ న్యూస్. సాయంత్రం కుటుంబంతో కలిసి స్ట్రీడ్ ఫుడ్‌ను ఎంజాయ్ చేసేలా ఈ మూడు నగరాల్లో త్వరలోనే హెల్తీ అండ్ హైజినిక్ ఫుడ్ స్ట్రీట్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే దీని కోసం స్థలాల అన్వేషణ పూర్తి కాగా.. త్వరలోనే మిగతా ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ ఫుడ్ స్ట్రీట్లలో స్టాల్స్ ఏర్పాటు చేయాలని భావించే వారు ఫుడ్ సేఫ్టీ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. చాలా మందికి స్ట్రీట్ ఫుడ్ అంటే ఇష్టం. సాయంత్రం అయితే చాలు బజ్జీలు, పునుగులు, పానీపూరీ.. ఇలా ఏదో ఒకటి లాగించకపోతే మనసు ఊరుకోదు. అయితే వాటిని తయారు చేయడానికి ఎలాంటి పదార్థాలు వాడుతున్నారు? వాటిని విక్రయించే ప్రదేశాల్లో పరిసరాలు శుభ్రంగా ఉంటాయో లేవో అనే భయం చాలా మందికి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే ప్రజలకు హైజనిక్ స్ట్రీట్ ఫుడ్ అందేలా చూడటం కోసం కేంద్రం ప్రభుత్వం కీలక ప్రయత్నం చేస్తోంది. దేశవ్యాప్తంగా 100 హెల్తీ అండ్ హైజినిక్ ఫుడ్ స్ట్రీట్లను ఏర్పాటు చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకోగా.. ఇప్పటికే 86 సెంటర్లకు అనుమతులు ఇచ్చింది. నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా ఒక్కో సెంటర్ కోసం కోటి రూపాయలు చొప్పున నిధులు మంజూరు చేస్తోందిఈ క్రమంలోనే తెలంగాణలోని హనుమకొండ, నిజామాబాద్, మహబూబ్‌నగర్ నగరాల్లో హెల్తీ అండ్ హైజనిక్ ఫుడ్ స్ట్రీట్లను ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే ఈ నగరాల్లో ఫుడ్ స్ట్రీట్ల ఏర్పాటుకు అనువైన స్థలాలను సైతం గుర్తించారు. సామాన్య ప్రజలు ఆహారం క్వాలిటీ గురించి, అందులో వాడిన పదార్థాల గురించి ఎలాంటి భయం లేకుండా.. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఫుడ్‌ను ఎంజాయ్ చేసేలా ఫుడ్ స్ట్రీట్స్ ఉంటాయి. దుమ్ము ధూళితో ఇబ్బంది లేకుండా చూడటం కోసం, సులభంగా శుభ్రం చేసేందుకు వీలుగా ఫుడ్ స్ట్రీట్స్ ప్రాంగణం మొత్తం టైల్స్ వేస్తారు. రాత్రి టైంలో ఆకర్షణీయమైన లైటింగ్‌ను సైతం ఏర్పాటు చేయనున్నారు.

ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సర్టిఫికెట్ ఉన్న వారికి మాత్రమే ఫుడ్ స్ట్రీట్స్‌లో స్టాల్స్ కేటాయిస్తారు. ఈఝాంఎ నిబంధనలు కచ్చితంగా అమలయ్యేలా చూస్తారు. ఆహార పదార్థాలను ఎలా జాగ్రత్తపర్చాలి, పరిశుభ్రంగా ఎలా ఉండాలనే విషయమై వెండర్లకు ట్రైనింగ్ కూడా ఇవ్వనున్నారు. ఈ స్టాల్స్‌లో వంట చేసే వారు, ఆహారాన్ని అందించేవారు తప్పనిసరిగా చేతులకు గ్లోవ్స్ పెట్టుకోవాలి. వెంట్రుకలు ఆహారంలో పడకుండా తలకు అప్రాన్ పెట్టుకోవాలి. గోర్లు పెంచుకోవడం, వేళ్లకు ఉంగరాలు పెట్టుకోవడం కుదరదు. పొగాకు నమలడం, సిగరెట్లు, బీడీలు కాల్చడం నిషేధం. ఆహార పదార్థాల తయారీకి వాడే ముడిసరుకులతోపాటు, ఫుడ్ ఐటెమ్స్ క్వాలిటీని ఫుడ్ ఇన్స్‌పెక్టర్లు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తారు. అంతే కాదు ఈ ఫుడ్ స్ట్రీట్స్‌లో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి కస్టమర్లు తాగడానికి శుద్ధ జలాన్ని అందిస్తారు. చేతులు శుభ్రం చేసుకోవడానికి ప్రత్యేకంగా వాష్ ఏరియాలు ఉంటాయి. ఫ్యామిలీతో సరదాగా టైం గడుపుతూ, ఫుడ్‌ను ఎంజాయ్ చేయడం కోసం బెంచీలను ఏర్పాటు చేస్తారు.



# ఆర్గానిక్ వస్తువుల కోసం యాప్

హైదరాబాద్, ఫిబ్రవరి 17, (

బ: తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. సేంద్రియ ఉత్పత్తులకు ప్రత్యేక యాప్ తీసుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం యాప్‌ను సిద్ధం చేస్తోంది. నకిలీల నుంచి విముక్తి కల్పించేలా యాప్ తీసుకొస్తున్నారు. ఈ యాప్‌లో సమగ్ర సమాచారం ఉండేలా ప్లాన్ చేశారు. అటు రైతులు, ఇటు ప్రజలకు




ఉపయోగంగా ఉండేలా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. త్వరలోనే ఈ యాప్ అందుబాటులోకి వస్తుంది అంటున్నారు. తెలంగాణలో రైతులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. కొంతకాలంగా ప్రజలు ఆర్గానిక్ ఉత్పత్తులు ఉపయోగిస్తున్నారు.. కొంతకాలంగా విక్రాలు కూడా పెరిగాయి. ఇదే క్రమంలో ఆర్గానిక్ పేరుతో నకిలీవి కూడా మార్కెట్‌లోకి వస్తున్నాయి. ఈ క్రమంలో ప్రజలు ఇబ్బందిపడుతున్నారు.. అసలు ఏదో, నకిలీవి ఏవో తెలియడం లేదు.. రైతులు కూడా ఇబ్బందిపడుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. ఓ యాప్‌ను తీసుకొస్తోంది. త్వరలోనే ఆర్గానిక్ యాప్‌ను సిద్ధం చేస్తామని అధికారులు చెబుతున్నారు. రైతులు వారి ఉత్పత్తులతో ఆదాయం పెంచుకునేందుకు ఈయాప్ ఎంతో ఉపయోగంగా ఉంటుంది. సాగును ప్రోత్సహించేందుకు రాయితీలూ ఇవ్వనుంది. తెలంగాణలో 50వేల ఎకరాల్లో 10వేలమంది వరకు రైతులు ఆర్గానిక్ వ్యసాయం చేస్తున్నారు. వరితో పాటుగా కూరగాయలు, నూనె గింజలు, పప్పుధాన్యాలు సాగు చేస్తున్నారు. మరికొందరు రైతులు పండ్ల తోటలు కూడా సాగు చేస్తున్నారు. రైతులు ఈ ఆర్గానిక్ సాగు కోసం ఎలాంటి పురుగుల మందు, ఎరువులు, ఇతర కెమికల్స్ ఉపయోగించరు. కేవలం జీవ పదార్థాలతో పంటల్ని సాగు చేస్తారు. అయితే పంట చేతికి వచ్చిన తర్వాత మార్కెటింగ్ ఎలా చేయాలో తెలియని పరిస్థితి. వీరు షాపులు, షాపింగ్ మాల్స్, షాపులకు ఈ ఉత్పత్తుల్ని పంపిస్తారు. ఆర్గానిక్ ఉత్పత్తుల్ని పెద్దగా ఎగుమతి కూడా చేయడం లేదు. ఆర్గానిక్ విత్తనాలు, ఉత్పత్తులకు 2015లో టీఎస్ఎస్‌వోసీఏ (తెలంగాణ రాష్ట్ర విత్తన, సేంద్రియ ధ్రువీకరణ ప్రాధికార సంస్థ) ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆర్గానిక్ ఉత్పత్తుల కోసం ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.. లైసెన్స్ వచ్చిన తర్వాత లేబుల్స్‌తో ఈ ఉత్పత్తుల్ని విక్రయించాల్సి ఉంటుంది. అయితే తెలంగాణలో 200 సంస్థలు లైసెన్సులు తీసుకున్నాయి. రైతులు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే చాలామంది రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవడం లేదు. కొందరు రైతులు వ్యవసాయశాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి సమస్యను వివరించారు. తాము నకిలీ ఉత్పత్తుల కారణంగా నష్టపోతున్నామని మంత్రికి ఫిర్యాదు చేశారు. దీంతో స్పెషల్‌గా యాప్ తీసుకురావాలని మంత్రి తుమ్మల సూచించారు. ఈ క్రమంలో యాప్‌ను సిద్ధం చేస్తున్నారు. టీఎస్ఎస్‌వోసీఏ (తెలంగాణ విత్తన, సేంద్రియ ధ్రువీకరణ ప్రాధికార సంస్థ) యాప్ ద్వారా సమాచారాన్ని పొందుపరుస్తారు. ఈ మేరకు రాష్ట్రంలో ఏ రైతు, ఏ పంట సాగు చేస్తున్నారో, ఎక్కడ సాగు చేస్తున్నారో, ఆ ఉత్పత్తులు ఎప్పుడు అందుబాటులోకి వస్తాయో వివరాలు అందుబాటులో ఉంటాయి. రైతుల సమాచారం (అడ్రస్, మొబైల్ నంబర్, ఫోటోలు, వీడియోలు) నమోదు చేస్తారు. ఈ యాప్‌తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన యాప్‌ను కనెక్ట్ చేస్తారు. ఆర్గానిక్ ఉత్పత్తులు కొనుగోలు చేయడం.. ఎగమతుల సంస్థల వివరాలు కూడా ఉంటాయి. ఉత్పత్తులకు సంబందించిన వివరాలు వినియోగదారులకు అందుబాటులో ఉంటాయి.

# గ్రేటర్ కోసం పక్కా వ్యూహం

హైదరాబాద్, ఫిబ్రవరి 17,

మున్సిపల్ ఎన్నికల ఫలితాలు తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్‌లో ఇంట్రెస్టింగ్ డిస్కషన్‌కు దారితీశాయి. ఈ ఎన్నికలను అధికార కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి చాలా సీరియస్‌గా ఫోకస్ చేసింది. ఎన్నికల సైరన్ మోగక ముందే..ఒక్కో పార్లమెంట్ సెగ్మెంట్‌కు మంత్రులను ఇంచార్జులుగా నియమించి..ఎప్పటికప్పుడు సీఎం రేవంత్ రెడ్డి సమీక్షలు చేశారు. ఎన్నికలు జరిగేంత వరకు సీరియస్‌గా ఫాలో అప్ చేయడంతో..మెరుగైన ఫలితాలు సాధించింది హస్తం పార్టీ. కొన్ని చోట్ల హంగ్ వచ్చిన వాటిని కూడా నయానో బయానో తమ ఖాతాలోకి వేసుకోగలిగింది కాంగ్రెస్. కానీ హైదరాబాద్‌కు ఆనుకొని ఉన్న మున్సిపాలిటీల్లో వచ్చిన రిజల్ట్స్ కాంగ్రెస్‌ను కలవరపెడుతున్నాయట. తాము సీరియస్‌గా ఎంత ఫోకస్ చేసినా..హైదరాబాద్ చుట్టూ ఉన్న మున్సిపాలిటీల్లో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగురవేయడంతో..ఫలితాలు ఇలా ఎందుకు వచ్చాయని ఆరా తీస్తున్నారట హస్తం పార్టీ నేతలు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కలున్న నియోజకవర్గాల్లో కూడా ఖాతా తెరవలేకపోయింది. గ్రేటర్ పరిధిలోని 23 అసెంబ్లీ సెగ్మెంట్లతో పాటు పక్కనున్న చేవెళ్ల, మహేశ్వరం, మేడ్చల్, పటాన్‌చెరు నియోజకవర్గాల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు పట్టం కట్టారు. దాంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక..గ్రేటర్ హైదరాబాద్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టి పనిచేస్తున్నారు హస్తం పార్టీ లీడర్లు. రాష్ట్రానికి గుండెకాయ లాంటి హైదరాబాద్‌తో పాటు శివారు ప్రాంతాల్లో పట్టు సాధించేందుకు అన్ని అస్త్రాలను వాడుతున్నారు. హైదరాబాద్ విషయంలో పాలనా పరమైన సంస్కరణలు తీసుకొచ్చింది ప్రభుత్వం. ఔటర్ రింగ్ రోడ్డు వరకు హైదరాబాద్‌ను విస్తరించి ఉన్న ఏరియాను కోర్..రిజనల్ రింగ్ రోడ్డు వరకు విస్తరించి ఉన్న ప్రాంతాన్ని ప్యూర్, మిగతా తెలంగాణ ప్రాంతాన్ని రేర్‌గా విభజిస్తూ..పరిపాలనకు శ్రీకారం చుట్టింది. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌కు తోడుగా కొత్తగా ఫ్యూచర్ సిటీని డెవలప్ చేసే పనిలో పడింది. హైదరాబాద్, దాని చుట్టుపక్కల ప్రాంతాలపై ఇంత ఫోకస్ పెట్టినా.. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఆశించిన ఫలితాలు రాలేదు. ఎంతో గొప్పగా చెప్పుకునే ఫ్యూచర్ సిటీ ఏరియాలో ఉండే ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని కూడా కాంగ్రెస్ గెలుచుకోలేకపోయింది. ఇక్కడ బీఆర్ఎస్ మెజారిటీ సాధించింది. ఫ్యూచర్ సిటీకి పక్కనే ఉన్న కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమన్‌గల్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ఆధిక్యత ప్రదర్శించింది. కానీ బీఆర్ఎస్ కౌన్సిలర్‌ను తమవైపునకు తిప్పుకుని కారు పార్టీ నేతకు ఛైర్మన్ పోస్ట్ ఇచ్చి పరువు నిలబెట్టుకునే ప్రయత్నం చేసింది కాంగ్రెస్. అలాగే మేడ్చల్ జిల్లాలో ఉన్న మూడు మున్సిపాలిటీలు కూడా హస్తం పార్టీకి దక్కలేదు. మూడు చింతలపల్లి, ఎల్లంపేట్, అలియాబాద్ మున్సిపాలిటీలలో ఒక్క అలియాబాద్ మాత్రమే కాంగ్రెస్‌కు దక్కింది. మిగతా రెండుచోట్ల బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. చేవెళ్ల నియోజకవర్గంలోని మొయినాబాద్‌లో మెజారిటీ లేకపోయినా..ఇండిపెండెంట్ అభ్యర్థులతో కలిసి పీఠాన్ని చేజిక్కించుకుంది కాంగ్రెస్. పటాన్ చెరు నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీల్లో కారు జోరు కాంగ్రెస్‌కు కంటిమీద కనుకు లేకుండా చేస్తోందట. ఇక పరిగి, వికారాబాద్ మున్సిపాలిటీలలో పూర్తిస్థాయి మెజారిటీ సాధించలేకపోయింది హస్తం పార్టీ. హైదరాబాద్ చుట్టుపక్కల చాలాచోట్ల ఇప్పటికీ పట్టు సాధించకపోవడంతో హస్తం పార్టీ నాయకత్వం ఆలోచనలో పడిందట. ఇంత చేసినా..మున్సిపాలిటీల్లో ఇలాంటి ఫలితాలు రావడంతో..అసంతృప్తితో ఉన్నారట. సిటీ శివారు ప్రాంతాల్లో వచ్చిన ఫలితాల ఎఫెక్ట్..రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎఫెక్ట్ పడే ప్రమాదం ఉందని భావిస్తున్నారట. జీహెచ్ఎంసీ ఎన్నికలకు రెడీ అవుతున్న కాంగ్రెస్ పార్టీని..హైదరాబాద్‌లో నాయకత్వం లేమి సమస్య ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. దీన్ని అధిగమించేందుకు రాష్ట్ర నాయకత్వం ఒక ప్లాన్ చేస్తోందట. ఉఊఓఅ కాల పరిమితి ముగిసినా..ఆరు నెలల సమయం తీసుకొని..పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి..ప్రజల్లోకి వెళ్లాలనుకుంటుందట. ఆరు నెలల్లో పరిస్థితిని తమ ఆధీనంలోకి తెచ్చుకున్న తర్వాతే ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచన చేస్తోందట హస్తం పార్టీ. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వం ఇప్పటికే కొన్ని సంస్కరణలు తీసుకొచ్చి..ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరించి..మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేసింది. విభజిత జీహెచ్ఎంసీతో పాటు సైబరాబాద్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్లకు కూడా ఆరు నెలల తర్వాతే ఎన్నికలు పెట్టాలని చూస్తోంది. ఆరు నెలల తర్వాతైనా అధికార కాంగ్రెస్ పట్టు సాధిస్తుందా.? లేక పరిస్థితులు అనుకూలంగా లేవని కార్పొరేషన్ ఎన్నికలపై మళ్లీ ఆలోచనలో పడుతుందా అనేది వేచి చూడాలి.

# 15 ఏళ్ల అమ్మాయిలకు ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్

హైదరాబాద్, ఫిబ్రవరి 17,

మీకు 14 ఏళ్లు నిండి 15 ఏళ్ల వయసున్న అమ్మాయిలు ఉన్నారా? అయితే మీకో అలర్ట్. త్వరలోనే తెలంగాణ ప్రభుత్వం వీా అమ్మాయిలకు ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను వేయించనుంది. రాష్ట్రంలో మొత్తం 4 లక్షల మందికిపైగా ఈ వయసు ఉన్న కిశోర బాలికలు ఉన్నారని గుర్తించారు. వీరందరికీ టీకాలు వేయనున్నారు. అసలు ఈ వ్యాక్సిన్ ఎందుకు వేయిస్తారు..మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 14 నుంచి 15 ఏళ్ల వయసున్న బాలికల కోసం కేంద్రంతో కలిసి ఉచితంగా సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్‌ను పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ వయసున్న బాలికలు రాష్ట్రంలో 4 .60 లక్షల మంది వరకు ఉంటారని అంచనా. వ్యాక్సినేషన్ చేపట్టడానికి ముందు మైక్రో ప్లానింగ్ సర్వే నిర్వహించనున్నారు. దీని ద్వారా ఈ వయసున్న అమ్మాయిలు స్కూళ్లలో ఎంత మంది ఉన్నారు, బయట ఎంత మంది ఉన్నారనే వివరాలను సమగ్రంగా సేకరిస్తారు. తెలంగాణలోని క్యాన్సర్ కేసులను పరిశీలిస్తే.. మహిళల్లో ఎక్కువ మంది రొమ్ము క్యాన్సర్ బారిన పడుతుండగా.. ఆ తర్వాతి స్థానంలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ఉంది. దీన్నే సర్వైకల్ క్యాన్సర్ అని పిలుస్తారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించడం ద్వారా సర్వైకల్ క్యాన్సర్‌ను సమర్థవంతంగా అడ్డుకోవచ్చని పరిశోధనలు చెబుతున్నాయి. మహిళలకు సోకే సర్వైకల్ క్యాన్సర్లలో 85 నుంచి 90 శాతం హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) వల్లే సోకుతోంది. ఎక్కువసార్లు ప్రసవాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం, చిన్న వయసులోనే పెళ్లి కావడం, లైంగిక సంబంధాల వల్ల హ్యూమన్ పాపిలోమా వైరస్ సోకుతుంది. అయితే ఇది సోకిన వెంటనే క్యాన్సర్ రాదు. వైరస్ సోకిన 10-15 ఏళ్ల తర్వాత మహిళల్లో క్యాన్సర్ బయటపడుతుంది. దీంతో అమ్మాయిలు యుక్త వయసులోకి వచ్చిన తర్వాత, లైంగిక జీవితాన్ని ప్రారంభించడానికి ముందు హెచ్‌పీవీ టీకాలు వేయిస్తే.. క్యాన్సర్‌ను అరికట్టడంలో మంచి ఫలితం ఉంటుందని డాక్టర్లు చెబుతున్నారు. సర్వైకల్ క్యాన్సర్ తొలి దశలో ఎలాంటి లక్షణాలు కనిపించవు అందుకే దీన్ని సైలెంట్ కిల్లర్ అని పిలుస్తారు. వ్యాధి ముదురుతున్న కొద్దీ లక్షణాలు ఒక్కొక్కటిగా బయటపడతాయి. వ్యాధి బారిన పడ్డామని గ్రహించేలోపే అది ముదిరిపోతోంది. దీని వల్ల చికిత్స ఖర్చు పెరిగిపోవడంతోపాటు ప్రాణాలు కాపాడటం కష్టంగా మారుతోంది. ఈ పరిస్థితిని అధిగమించడానికి కిశోర బాలికలకు వ్యాక్సిన్ ఇవ్వడం ఉత్తమ పరిష్కారంగా డాక్టర్లు చెబుతున్నారు. 30 ఏళ్ల వయసు దాటిన మహిళలు క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోవాలని సూచిస్తున్నారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను బయట కొనుగోలు చేయాలంటే.. ఒక్కో డోసుకు కనీసం రూ.2 వేల నుంచి గరిష్టంగా రూ.4 వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తుంది. 15 ఏళ్లు వచ్చిన అమ్మాయిలకు మూడు డోసుల వ్యాక్సిన్ ఇస్తారు. ఇది తల్లిదండ్రులకు ఆర్థికంగా భారం అవుతుంది. దీంతో ప్రభుత్వమే ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయించుకుంది. ఇందుకోసం వైద్య ఆరోగ్య శాఖ ఇప్పటికే ఏర్పా?ట్లు పూర్తి చేసింది. టీకాలు పంపిణీ చేసే సిబ్బందికి శిక్షణ కూడా ఇచ్చారు.

===============

# కాంగ్రెస్‌ను ఓడించే పని ప్రారంభించిన కాంగ్రెస్ నేతలు – మణిశంకర్ అయ్యర్‌తో స్టార్ట్ !

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17

అస్సాం నుండి కేరళ వరకు కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న తాజా పరిణామాలు ఆ పార్టీ అంతర్గత సంక్షోభాన్ని మరోసారి బట్టబయలు చేశాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల నగారా మోగకముందే నాయకుల మధ్య మొదలైన విభేదాలు, వివాదాస్పద వ్యాఖ్యలు పార్టీకి పెద్ద తలనెప్పిగా మారాయి. అస్సాం కాంగ్రెస్ అధ్యక్షుడు భూపేన్ బోరా తన పదవికి రాజీనామా చేస్తూ ఆత్మగౌరవం దెబ్బతిందని వ్యాఖ్యానించడం పార్టీలో పెను ప్రకంపనలు సృష్టించింది. అధిష్టానం జోక్యం చేసుకుని ఆయనను బుజ్జగించడంతో రాజీనామా వెనక్కి తీసుకున్నప్పటికీ, పార్టీలో ఉన్న విభేదాలు మాత్రం సమసిపోలేదు. రాష్ట్ర యూనిట్‌లో గౌరవ్ గొగోయ్, రాకిబుల్ హుస్సేన్ వంటి ఇతర కీలక నేతల మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతుండటం వల్ల, ఎన్నికల నాటికి కేడర్ ఏకతాటిపైకి రావడం కష్టంగా కనిపిస్తోందకాంగ్రెస్ గెలుపుపై గట్టి ఆశలు పెట్టుకున్న కేరళలో, సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్ చేసిన వ్యాఖ్యలు అగ్నికి ఆజ్యం పోశాయి. ముఖ్యమంత్రి పినరయి విజయన్ అద్భుతమైన నాయకుడని, వచ్చే ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ ప్రభుత్వమే మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆయన జోస్యం చెప్పారు. సొంత కూటమి గెలుపు కోసం పోరాడాల్సిన సమయంలో, మిత్రధర్మాన్ని విస్మరించి ప్రత్యర్థిని కొనియాడటం కేడర్ మనోధైర్యాన్ని దెబ్బతీసింది. మణిశంకర్ అయ్యర్ కేవలం రాష్ట్ర రాజకీయాలకే పరిమితం కాకుండా, రాహుల్ గాంధీ నాయకత్వ శైలిని కూడా పరోక్షంగా విమర్శిస్తున్నారు. పార్టీలో జరుగుతున్న తప్పులను ఎత్తిచూపుతూనే, ఒక రకమైన నిరాశను తన మాటల్లో వ్యక్తం చేశారు. పార్టీలో ఉత్పన్నమవుతున్న ఇలాంటి అంతర్గత విభేదాలను, కీలక నేతల అసంతృప్తిని పరిష్కరించే ఒక శక్తివంతమైన ట్రబుల్ షూటర్ ‘ నాయకత్వ స్థాయిలో కనిపించకపోవడం కాంగ్రెస్‌కు ఉన్న అతిపెద్ద బలహీనతగా మారింది. మొత్తంగా చూస్తే, కాంగ్రెస్ పార్టీ బయటి శత్రువుల కంటే లోపల ఉన్న విభేదాల వల్లే ఎక్కువ నష్టపోతోంది. నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం, రాష్ట్ర స్థాయి నేతలు ఒకరిపై ఒకరు ఆధిపత్యం కోసం ప్రయత్నించడం పార్టీని క్రమంగా బలహీనపరుస్తోంది. ఈ అంతర్గత చిచ్చును ఆర్పకపోతే, రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ తనను తాను ఓడించుకునే బాటలో పయనించడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

===============

# లిట్మస్ టెస్ట్... ఫెయిల్...

## ఎమ్మెల్యేలు పట్టు కోల్పోతున్నారా...

హైదరాబాద్, ఫిబ్రవరి 17,

ఎంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చినట్టు.. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు కొంతమంది ఎమ్మెల్యేలకు కష్ట కాలాన్ని తీసుకొచ్చింది. ఎందుకంటే మున్సిపల్ ఎన్నికలలో ఆ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలలో ప్రతికూల ఫలితాలు వచ్చాయి.

కాంగ్రెస్ పార్టీలో ఎవరంటే

ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక్కడ 24 వార్డులలో కాంగ్రెస్ పార్టీ కేవలం ఎనిమిది మాత్రమే గెలిచింది. గులాబీ పార్టీ 13 స్థానాలలో విజయం సాధించింది.

మైనపల్లి రోహిత్ ప్రాతినిధ్యం వహిస్తున్న మెదక్ నియోజకవర్గంలో మొత్తం 32 స్థానాలు ఉన్నాయి. ఇక్కడ గులాబీ పార్టీ 15 స్థానాలు సాధించింది. కాంగ్రెస్ పార్టీ 14 స్థానాలు దక్కించుకుంది.

తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ 15 వార్డులకు ఐదు మాత్రమే గెలిచింది. గులాబీ పార్టీ పది స్థానాలు దక్కించుకుంది. ఈ నియోజకవర్గంలో మందుల సామేల్ ఎమ్మెల్యేగా ఉన్నారు.

ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం లో బొజ్జు ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇక్కడ మున్సిపాలిటీలోని 12 వార్డులలో కాంగ్రెస్ పార్టీ కేవలం నాలుగు మాత్రమే గెలిచింది. దారుణంగా మూడో స్థానంలో నిలిచింది..

వర్ధన్నపేట నియోజకవర్గంలో కేఆర్ నాగరాజు ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇక్కడ 12 వార్డులకు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి కంటే ఒక స్థానాన్ని తక్కువ గెలిచింది. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ కేవలం ఐదు స్థానాలకు మాత్రమే పరిమితమైంది.

మంత్రి వివేక్ నియోజకవర్గమైన చెన్నూరులో క్యాతనపల్లి మున్సిపాలిటీలో గులాబీ పార్టీ అత్యధికంగా స్థానాలను సొంతం చేసుకుంది.

కల్వకుర్తి నియోజకవర్గంలో కాశిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్యే గా ఉన్నారు. ఈ నియోజకవర్గం పరిధిలోని అమనగల్లులో 15 స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ కేవలం ఒక వార్డు మాత్రమే గెలిచింది. కల్వకుర్తిలో మాత్రం కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ స్థానాలు రావడం విశేషం..

నారాయణపేట నియోజకవర్గం లో పర్ణిక రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇక్కడ 24 వార్డులలో బిజెపి 11 గెలిచింది. కాంగ్రెస్ పార్టీ ఏడు మాత్రమే దక్కించుకుంది..

భారత రాష్ట్ర సమితిలో

జగదీష్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సూర్యపేట నియోజకవర్గంలో 48 స్థానాల లో గులాబీ పార్టీ కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితమైంది. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ 31 స్థానాలలో విజయం సాధించింది.

హుజురాబాద్ నియోజకవర్గం లో కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇక్కడ 30 వార్డులు ఉంటే గులాబీ పార్టీకి కేవలం 8 స్థానాలు మాత్రమే లభించాయి.. ఇదే నియోజకవర్గంలో జమ్మికుంట మున్సిపాలిటీలో కాంగ్రెస్ కంటే గులాబీ పార్టీ రెండు ఎక్కువ వార్డులు సాధించి.. మొదటి స్థానంలో ఉంది.

డాక్టర్ సంజయ్ ఎమ్మెల్యే గా ఉన్న కోరుట్ల నియోజకవర్గం లో 33 వార్డులకు గానూ గులాబీ పార్టీ కేవలం 8 స్థానాలకు మాత్రమే పరిమితమైంది. మెట్ పల్లి నియోజకవర్గంలో కూడా గులాబీ పార్టీ రెండో స్థానంతో సరిపెట్టుకుంది.

జహీరాబాద్ నియోజకవర్గంలో మాణిక్ రావు ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇక్కడ గులాబీ పార్టీ కాంగ్రెస్ కంటే ఒక స్థానాన్ని తక్కువ దక్కించుకుంది. ఇక ఇదే నియోజకవర్గంలోని కోహిర్ ప్రాంతంలో 16 వార్డులు ఉంటే.. భారత రాష్ట్ర సమితి ఐదు స్థానాల వరకే ఆగిపోయింది.

సంగారెడ్డిలో చింత ప్రభాకర్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇక్కడ 38 వార్డులు ఉంటే.. కాంగ్రెస్ పార్టీ ఏకంగా 22 వార్డులలో విజయం సాధించింది. గులాబీ పార్టీ కేవలం పది స్థానాలతోనే సరిపుచ్చుకుంది. సదాశివపేట ప్రాంతంలో కూడా కాంగ్రెస్ పార్టీ ఏకంగా 16 స్థానాలను గెలుచుకోవడం విశేషం.

మల్లారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న మేడ్చల్ నియోజకవర్గంలో ఆలియాబాద్ మున్సిపాలిటీలో గులాబీ పార్టీ కేవలం ఏడు స్థానాల మాత్రమే సాధించింది. ఈ మున్సిపాలిటీలో 20 వార్డులు ఉన్నాయి. ఇక ఈ నియోజకవర్గంలోని ఎల్లంపేట, మూడు చింతలపల్లి మున్సిపాలిటీలలో మాత్రం గులాబీ పార్టీ అత్యధిక సీటు సాధించి.. గెలుపును సొంతం చేసుకోవడం విశేషం.

భారతీయ జనతా పార్టీలోబిజెపి ఎమ్మెల్యే శంకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఆదిలాబాద్ పురపాలకంలో బిజెపి ఎక్కువ వార్డులు సొంతం చేసుకుంది. ఇక్కడ 49 స్థానాలలో 21 స్థానాలను గెలుచుకుంది బిజెపి.

వేరేటి మహేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న నిర్మల్ లో కమలం పార్టీ 42 వార్డులకు గాను కేవలం 13 స్థానాల్లో మాత్రమే గెలుపు సాధించింది. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ 24 స్థానాలను సొంతం చేసుకుంది.

రాకేష్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న ఆర్మూర్లో బిజెపి కేవలం ఎనిమిది వార్డులు మాత్రమే సొంతం చేసుకుంది. ఇక్కడ 36 వార్డులు ఉన్నాయి.

కాగజ్ నగర్ ఎమ్మెల్యేగా పాల్వాయి హరీష్ బాబు కొనసాగుతున్నారు. ఇక్కడ 30 వార్డులు ఉంటే.. బిజెపి కేవలం ఐదు స్థానాలు మాత్రమే గెలిచింది. దారుణంగా మూడవ స్థానానికి పరిమితం అయిపోయింది.

ముథోల్ నియోజవర్గంలో రామారావు ఎమ్మెల్యే గా ఉన్నారు. ఇక్కడి బైంసా మున్సిపాలిటీలో బిజెపి కేవలం ఆరు స్థానాలు మాత్రమే గెలిచింది.

కామారెడ్డి ఎమ్మెల్యేగా వెంకటరమణారెడ్డి కొనసాగుతున్నారు. ఇక్కడ 49 స్థానాలు ఉంటే.. కేవలం 16 స్థానాలు మాత్రమే గెలిచింది బిజెపి. కాంగ్రెస్ పార్టీ 19 స్థానాలను దక్కించుకుంది.

================

# కేటీఆర్ మెడకు ఈ ఫార్ములా

హైదరాబాద్, ఫిబ్రవరి 17



ఇన్ని రోజులపాటు ఫోన్ ట్యాపింగ్ కేసును తెరపైకి తీసుకువచ్చి.. కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావు, కెసిఆర్ వంటి వారిని విచారించింది తెలంగాణ ప్రభుత్వం. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు విడుదలైన తర్వాత.. అవన్నీ కూడా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వచ్చిన తర్వాత.. ఈసారి ప్రభుత్వం మరింత వేగంగా అడుగులు వేయడం మొదలుపెట్టింది.భారత రాష్ట్ర సమితిలో కార్య నిర్వాహక అధ్యక్షుడిగా కొనసాగుతున్న కేటీఆర్ పై మరింత ఒత్తిడి తీసుకురావడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుం బిగించారు. కేటీఆర్ పురపాలక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఫార్ములా ఈ కార్ రేస్ జరిగింది. అందులో కుంభకోణం జరిగిందని.. కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశీ కంపెనీకి.. తెలంగాణ ప్రభుత్వం నిధులు పంపించిందని.. ఇందులో చీకటి వ్యవహారం దాగి ఉందని ప్రస్తుత రేవంత్ సర్కార్ ఆరోపిస్తోంది.ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఇప్పటికే ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ను విచారించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరిన నేపథ్యంలో.. కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఈ కేసులో ఏసీబీ మరో రెండు రోజుల్లో ఛార్జ్ షీట్ దాఖలు చేస్తుందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే అరవింద్ కుమార్ ను విచారించడానికి కేంద్రం అనుమతి ఇవ్వడం విశేషం.2023లో హైదరాబాద్ నగరంలో ఫార్ములా ఈ కార్ రేస్ నిర్వహించారు. దీనికి సంబంధించి ఓ విదేశీ సంస్థకు నిబంధనలు పక్కనపెట్టి నిధులు చెల్లించారు. తద్వారా 54.88 కోట్ల నష్టం ప్రభుత్వానికి వాటిల్లిందని ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ నేపథ్యంలోనే నాడు మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ ఆదేశాలు జారీ చేయడం వల్లే విదేశీ సంస్థకు నిధులు మంజూరు చేశామని.. నాటి పురపాలకు శాఖ స్పెషల్ సెక్రెటరీ అరవింద్ కుమార్ ప్రభుత్వానికి లిఖితపూర్వకంగా స్టేట్మెంట్ కూడా ఇచ్చారు.అప్పట్లో ఏసీబీ విచారణ నిర్వహించినప్పుడు అరవింద్ కుమార్ ఇదే విషయాన్ని అంగీకరించారు . ఈ కేసులో కేటీఆర్ ను విచారించడానికి గవర్నర్ గతంలోనే అనుమతి ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికలు పూర్తయిన తర్వాత.. ఆ ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వచ్చిన తర్వాత.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రముఖంగా ఈ కేసు మీద దృష్టి సారించినట్టు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.ఇటీవల కాలంలో రేవంత్ రెడ్డికి అనేక సందర్భాలలో కేటీఆర్ సవాళ్లు విసిరారు. పొట్టోడు అంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలోనే ఈ కేసును తెరపైకి తీసుకొచ్చారని ప్రచారం జరుగుతుంది. అన్ని విధాలుగా పరిశీలించిన తర్వాత ఈ కేసును ప్రభుత్వం వ్యూహాత్మకంగా తెరపైకి తీసుకు వచ్చిందని తెలుస్తోంది. అయితే అరవింద్ కుమార్ ను విచారించిన తర్వాత.. కేటీఆర్ ను విచారిస్తారని.. అనంతరం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటుందని ప్రచారం జరుగుతోంది.

# జీవన్ రెడ్డికి కాంగ్రెస్ షాక్..

కరీంనగర్, ఫిబ్రవరి 17,



జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ పీఠం కోసం కాంగ్రెస్ పార్టీలోని రెండు వర్గాలు తీవ్రంగా ప్రయత్నాలు చేసిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్లు తమ వర్గానికి చెందిన వారికే చైర్మన్ పదవి ఇవ్వాలని పట్టుబట్టారు. దీంతో కాంగ్రెస్ పెద్దలు రంగంలోకి వారి మధ్య సయోధ్య కుదర్చేందుకు చర్చలు జరిపారు. చివరికి కాంగ్రెస్ అధిష్టానం ఆ పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డికి బిగ్ షాకిచ్చింది. జగిత్యాల చైర్మన్ పీఠం సంజయ్ వర్గానికే కట్టబెడుతూ నిర్ణయించింది.జగిత్యాల మున్సిపాలిటీలో మొత్తం 50 వార్డులు ఉండగా చైర్పర్సన్ను ఎన్నుకోవాలంటే కనీసం 25 మంది కౌన్సిలర్ల మద్దతు అవసరం. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 23 చోట్ల, స్వతంత్రులు 15 చోట్ల గెలుపొందారు. బీజేపీ ఆరు, బీఆర్ఎస్ నాలుగు, ఎంఐఎం రెండు స్థానాలు గెలుచుకుంది.కాంగ్రెస్లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గం నుంచి 33 మంది పోటీ చేయగా 14మంది, మాజీ మంత్రి జీవన్ రెడ్డి వర్గం నుంచి 17 మంది పోటీ చేయగా తొమ్మిది మంది విజయం సాధించారు. స్వతంత్రుల్లో తొమ్మిది మంది జీవన్ రెడ్డి వర్గం కాగా.. నలుగురు ఎమ్మెల్యే వర్గీయులు, ముగ్గురు బీజేపీ రెబల్స్ ఉన్నారు.ఈ క్రమంలో చైర్మన్ పీఠం కోసం జీవన్ రెడ్డి, సంజయ్ కుమార్ పోటీ పడ్డారు. దీంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్దలు రంగంలోకి దిగారు. జీవన్ రెడ్డితో పలు దఫాలుగా చర్చలు జరిపారు. ఈ చర్చల్లో భాగంగా సంజయ్ వర్గానికి చైర్పర్సన్ పదవి అప్పగించేందుకు నిర్ణయించారు.జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ గా సంజయ్ వర్గానికి చెందిన సమిండ్ల వాణిని కాంగ్రెస్ అధిష్టానం ఎంపిక చేసింది. భవిష్యత్తులో జడ్పీటీసీ, మార్కెట్ కమిటీ పదవుల విషయంలో ప్రాధాన్యత కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ పెద్దలు జీవన్ రెడ్డికి హామీ ఇవ్వడంతో ఆయన వెనక్కు తగ్గినట్లు తెలిసింది. దీంతో గత రెండు రోజులుగా జీవన్ రెడ్డి వర్సెస్ సంజయ్ కుమార్ మధ్య జరుగుతున్న వార్ లో పార్టీ పెద్దలతో సహకారంతో సంజయ్ కుమార్ పంతం నెగ్గించుకున్నట్లయింది.

# ఇబ్రహీంపట్నంలో భారీ బందోబస్తు

రంగారెడ్డి ఫిబ్రవరి 17,

ఈరోజు చైర్మన్ ఎన్నిక ఇబ్రహీంపట్నం మున్సిపల్ జరుగుతున్న తరుణంలో పోలీస్ కట్టుదిట్టమైన ఏర్పాటు చేయడం జరిగింది. నిన్న జరిగిన పరిణామాలను దృష్టిలో పెట్టుకొని అల్లరి కాకుండా కట్టుదిట్టమైన ఏర్పాటు చేయడం జరిగింది. మంగళవారం బందోబస్తు చాలా ఎక్కువగా ఉంది. ఎన్నికల కమిషనర్, జిల్లా ఎన్నికల అబ్జర్వర్ ప్రత్యేకంగా పది మంది ఏసీపీలు 30 మంది సిఐలు కనీసం ఒక మూడు నాలుగు వందల మంది పోలీస్ తో భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 24 వార్డులు. దీంట్లో 13 వార్డులకు టిఆర్ఎస్ కౌన్సిలర్ గెలవడం జరిగింది. రెండు బీజేపీ ఒక్క స్వాతంత్ర అభ్యర్థి అలాగే కాంగ్రెస్ నుంచి ఎనిమిది మంది గెలిచారు. అలాగే ఎక్స్ అఫీషియోగా స్థానిక ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి తమ ఓటు హక్కును ఇక్కడ నమోదు చేసుకున్నారు.

# స్వామి వివేకానంద గురువర్యులు, కాళి ఉపసకుడు రామకృష్ణ పరమహంస -నేడు రామకృష్ణ పరమహంస జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

కాళి ఉపసకుడిగా,స్వామి వివేకానంద గురువర్యులుగా జగమెరిగిన గురువుశ్రీ రామకృష్ణ పరమహంస... ఆయన అసలు పేరు గధాధర్ ఛటోపాధ్యాయ. ఇతను ఫిబ్రవరి 18, 1836న జన్మించాడు. 19 వ శతాబ్దపు "బెంగాల్ సాంస్కృతిక పునరుజ్జీవనం" లో ఈయన ప్రభావము చాలా ఉంది. ఆగష్టు 16, 1886న మరణించాడు. ఈయన ఒక ఆధ్యాత్మిక గురువు. విభిన్న మతాలు భగవంతుడిని చేరడానికి విభిన్న మార్గాలు అని అనుభవపూర్వకంగా మొట్టమొదటిసారిగా ప్రపంచానికి చాటిచెప్పిన వ్యక్తి.తనకి ఇష్టం లేకపోయినా గాని శిష్యుల కోరిక మేరకు శ్రీరామకృష్ణ పరమహంస ఒకరోజు పల్లకిలో కూర్చుని ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వెళ్తున్నారు. వారు వెళ్తున్న మార్గంలో ఒక వేశ్య వాడ వచ్చింది, చీకటి పడింది. విటుల కోసం ఎదురుచూస్తూ వేశ్యలు వారి ఇంటి గుమ్మం ముందు నిల్చుని ఉన్నారు. ఆ దృశ్యాన్ని రామకృష్ణ పరమహంస పల్లకిలో నుండి చూశారు. వెంటనే ఆ పల్లకి నుండి రామకృష్ణ పరమహంస బయటికి వచ్చి ఆ వేశ్యల దగ్గరికి వెళ్ళి వారి పాదాలకు మనస్ఫూర్తిగా, భక్తిభావనతో నమస్కారం చేస్తున్నారు. ఏమి జరుగుతుందో తెలియని ఆశ్చర్యంలో మునిగిపోయిన శిష్యులందరూ రామకృష్ణ పరమహంస గారిని తిరిగి పల్లకిలో కూర్చోబెట్టి కాళిమాత ఆలయానికి తీసుకువచ్చారు. శిష్యులందరూ.. "ఏంటిది గురువు గారు.. పల్లకి నుండి దూకి వేశ్యల కాళ్ళమీద పడి మొక్కడం ఏంటండి.." అని వినమ్రంగా అడిగారు.. దానికి పరమహంస "వాళ్ళు వేశ్యలుగా కనపడ్డారా మీకు.. నాకు మాత్రం సాయంత్రం వేళలో అన్ని చోట్ల అందరి రూపంలో నిలబడి నా తల్లి కాళిమాత నన్ను ఆప్యాయంగా పిలుస్తున్నట్టుగా అనిపించింది.." అని అన్నారు. ఈ సమాధానం వినేసరికి శిష్యులందరి హృదయంలో జ్ఞాన సూర్యుడు ఉదయించాడు.

జన్మకు అర్థం:

ప్రతి ఒక్కరి పుట్టుకకు ఒక కారణం ఖచ్చితంగా ఉంటుంది. ఇక్కడ పనికిరాని వాడు అంటూ ఎవరూ లేరు. ఒకరు స్వాతంత్రం సాధించడానికి పుడితే ఇంకొకరు సైంటిస్ట్ గా నూతన ఆవిష్కరణల కోసం పుట్టారు. ఒకరు డాక్టర్ గా ప్రాణాలను రక్షించడానికి పుడితే మరొకరు జవానుగా దేశ రక్షణ కోసం పుట్టారు. తమలోని శక్తిని, తమ విలువను పరిపూర్ణంగా తెలుసుకున్న వారే మహాత్ములుగా ఎదిగారు.. వారే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. రామకృష్ణ పరమహంస గారి జన్మకు కారణం సకల ప్రాణులను చైతన్య పరచడం. ఆధ్యాత్మిక తత్వమే సకల జనులను ఉన్నతులగా తీర్చిదిద్దుతుందని, ఆధ్యాత్మిక తత్వమే జనులకు ఉన్నతులగా తీర్చిదిద్దుతుందని, ఆధ్యాత్మిక తత్వమే జనులకు పరిపూర్ణ మనశ్శాంతిని కల్పిస్తుంది.. అని ఆచరించి, జీవించి, బోధించి ఎంతోమంది జీవితాలను కేవలం కొన్ని క్షణాలలో మార్చిన గురువు రామకృష్ణ పరమహంస. తల్లిదండ్రులు పరమహంసకు పెట్టిన పేరు గదాధర్, పశ్చిమ బెంగాల్ లోని కామార్పుకూర్ అనే మారుమూల గ్రామంలో అతిపేద తల్లిదండ్రులకు వారు జన్మించారు. పరమహంస గారికి చిన్నతనం నుండి చదువులు గాని, డబ్బు సంపాదించడం అనే వాటి మీద అస్సలు ఇష్టం ఉండకపోయేది. కాని లలితకళలు, చిత్రలేఖనం, ప్రకృతిని చిన్నతనం నుండి మనస్ఫూర్తిగా ప్రేమించేవారు. పాఠశాలకు వెళ్ళి ఉపాధ్యాయులు చెప్పే పాఠాల కన్నా సాధువుల బోధనలే శ్రద్ధగా వినేవారు. అప్పటి వరకు వారి జీవితం సాధారణంగానే సాగిపోయింది కాని కొంత కాలానికి పరిస్థితుల మూలంగా దక్షిణేశ్వరంలోని కాళిమాత దేవాలయంలో పూజారిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత వారి జీవితం సమూలంగా మారిపోయింది.

కాళిమాత దర్శనం:

పూజారిగా బాధ్యతలు తీసుకున్న నాటి నుండి గర్భగుడిలో ఉన్న కాళిమాత ప్రతిమను చూస్తూ "ఈ రూపంలో ఉన్నది నిజంగా కాళిమాత యేనా లేదంటే ఉట్టి జీవంలేని రాయి మాత్రమేనా" అని తదేకంగా చూసేవారు. ఇందులో నిజంగా దేవత ఉంటే ఖచ్చితంగా నాకు కనిపించాలి, మాట్లాడాలి, నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలి అని కాళిమాత ప్రత్యక్షం కావాలని ప్రార్ధనలను ప్రారంభించారు. చిన్నపిల్లవాడిని కన్నతల్లి ఒంటరిగా ఒదిలిపెడితే ఆ పిల్లవాడు అమ్మకోసం ఎలా ఏడుస్తారో అలా అమ్మ దర్శనం కోసం కన్నీటితో వేడుకునేవారు.. రాత్రి, పగలు అన్న తేడా లేకుండా ఆలయం, అడవి అన్న ప్రాంతం లేకుండా కాళిమాత దర్శనం అయ్యేంత వరకు ప్రార్ధన ఆపలేదు. ఒక దివ్య రోజునాడు కాళిమాత దర్శనం పరమహంసకు కలిగింది. ఇలా ఒక్కరోజు జరగలేదు.. ఆయన ఎప్పుడు ఆర్తితో పిలిచినా గాని కన్నబిడ్డను చేరుకునే తల్లిలా ప్రేమతో అమ్మవారు దర్శన భాగ్యం కల్పించేవారు.

బోధనలు, వివేకనందుని శిష్యరికం:

రామకృష్ణ పరమహంస, శారదామాతలకు చిన్నతనంలోనే వివాహం జరిగినా కాని సంతానం, సంసార బంధంతో సమస్త మానవాళికి చెయ్యవలసినవి చెయ్యలేమని దంపతులిద్దరూ శారీరకంగా జీవితాంతం కలవకుండా బ్రహ్మచర్యం పాటించారు. రామకృష్ణ పరమహంస గారి గురువు తోతాపురి. ఆయన బోధనలతో పరమహంసకు తాను ఎవరో తన పుట్టుకకు అర్థం ఏమిటో తెలుసుకున్నారు. ఇక అప్పటి నుండి తన బోధనలను విశ్వవ్యాప్తం చేశారు. హిందూ మతం నుండి మాత్రమే కాదు ఇస్లాం, క్రైస్తవం మొదలైన మతాలవారు పరమహంస వద్దకు వచ్చి జీవితంలోని ఆనందాన్ని పొందేవారు. ఈ క్రమంలోనే అప్పటివరకు ఎన్నో అనుమానాలతో ఉన్న నరేంద్రనాథ్ దత్తా రామకృష్ణ పరమహంసను కలుసుకుని ఆయన స్పర్శతో భగవంతుని దర్శన అనుభూతికి లోనై స్వామి వివేకనందునిగా ప్రపంచ చీకటిలో ఒక జ్ఞాన కాగడా ద్వారా వెలుగునందిస్తున్నారు.పరమహంసుల అద్వైత తత్త్వం.ఒక లక్ష్యానికి తమకు తోచినట్టుగా ఒక మార్గాన్ని నిర్ధేశించుకున్నట్టే దైవాన్ని చేరుకోవడానికి మనుషులు అనేక మార్గాలు నిర్మించుకున్నారు.. ఆ మార్గాలే వివిధ మతాలు.ప్రతి ఒక్క ప్రాణిలో భగవంతుడు ఉంటాడు. ప్రతి ఒక్క వస్తువు భగవంతుని అద్భుత సృష్టి.సృష్టి అంతా ఒకే శరీరంలో ఉంది ఆ శరీరమే భగవంతుడు.ఉన్నది ఒక్కడే భగవంతుడు కాని పేర్లు అనేకం, శరీరాలు అనేకం.కామం, స్వార్ధం, ఈర్ష్య, కోపం మొదలైన వాటిని వీడితేనే భగవంతుని దర్శనం కలుగుతుంది. వీటి మూలంగానే మానవుడు కర్మ చక్రంలో బంధిగా ఉంటున్నాడు. వీటిని వదిలినప్పుడు మాత్రమే ప్రతి ఒక్కరిలో దేవుడిని చూడవచ్చు.ప్రతి ఒక్కరిలో భగవంతుడు ఉన్నాడు కనుక ప్రాణులకు సేవ చేస్తే ఆ సేవ భగవంతునికి చేసినట్టే.రాముడు, కృష్ణుని కలయికయే రామకృష్ణ పరమహంస అని ఆయన శిష్యులు విశ్వసిస్తారు. కులాలు మతాలలో ఉన్న భేదాలను, మూఢనమ్మకాలను రూపుమాపి ప్రతి ఒక్కరిలో మనస్ఫూర్తిగా దేవుడిని దర్శించమని ఆయన బోధించారు. రామకృష్ణ పరమహంస మరణించి ఇప్పటికి 131సంవత్సరాలైనా గాని ఆయన సందేశం నిరంతరం కొనసాగాలని దేశంలో ఎన్నో వందల రామకృష్ణ మఠాలను ఆయన గౌరవ శిష్యులు స్థాపించి యువకులకు మార్గనిర్ధేశం చేస్తున్నారు. ఆ యువకులలోనే ఎంతోమంది వివేకనందులు వస్తున్నారు.. నిజంగా ఒక్కరి పుట్టుక ఎంతోమంది జీవితాలను ఉన్నతంగా మార్చగలదు అన్నదానికి ఉత్తమ ఉదాహరణ పరమహంస.. ఇవ్వాల్టిరోజు ఈ భూమి మీదకు వచ్చిన రామకృష్ణ పరమహంస కి శతకోటి జన్మదిన శుభాకాంక్షలు.


# ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్మన్--వైస్ చైర్మన్ ఎన్నికలకు జిల్లా ఎస్పీ ప్రత్యక్ష పర్యవేక్షణ

## -శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదు: జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17 (భారత శక్తి) ఖానాపూర్ మున్సిపల్ ఎన్నిక నిన్న నిర్వహించాల్సి ఉండగా, కోరం లేకపోవడం వల్ల ఈరోజుకు వాయిదా పడిన నేపథ్యంలో, ఖానాపూర్ మున్సిపాలిటీ ప్రాంతంలో,శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా ఈరోజు లిజిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలలి ఖానాపూర్ మున్సిపాలిటీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గెలుపొందిన సభ్యుల ప్రమాణ స్వీకారాలు,మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పరోక్ష ఎన్నిక పూర్తి పారదర్శకంగా, ప్రశాంతంగా సాగేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలను సమగ్రంగా ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలియ జేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు శాంతియుతంగా జరగడం అత్యంత ముఖ్యమని, చట్టాన్ని ఎవరైనా ఉల్లంఘించినా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల స్పష్టం చేశారు.



# నోటిపై అదుపు మంచికి మధుపు



నోరు మంచిదైతే ఊరు మంచిదనే
సామెత అక్షర సత్యం
మానవ శరీరంలో నాలుక చిన్నదే
మన నాలుక మన మంచి తనానికి
దుష్ట స్వభావానికి వాహిక
నోరు జారితే తిరిగి తీసుకోలేము
అనవసర తగాదాలు కొట్లాటలు
చిలికి చిలికి గాలి వానలా మారి
ఒకరిని ఒకరు హతమార్చుకునే
పరిస్థితి దాపురించి హింసా
సంస్కృతి పెరిగి సమాజంలో
విద్వేషాలు చేలరేగుతున్నాయి
మాట తప్పని వాడికి మాటేరక్ష
మాట తప్పిన వాడికి మతిస్థి
మితం లేక ఆందోళనేవాడికి శిక్ష
నిప్పు రవ్వ చిన్నదైనా గాలికి ఎగిరి
అడవిని తగుల బెడుతుంది
నాలుక కూడ అగ్నిలాంటిదే
నాలుక చిన్నదే అయిన
మన పాపములను పెంచుతుంది
అబద్ధపు మాటలు అవాస్తవాలు
వంకర మాటలు అసత్యాలు
కల్లిబొల్లి మాటలతో కలహాలు
కుట్రలు కుయుక్తులు హత్యలు
శాంతి తరిగి హింసోన్మాధం పెరిగి
అభివృద్ధి మందగించి సామరస్యం
సంఘీభావం తగ్గి ప్రగతి పురోగతి
మందగిస్తుంది
ఒకే నోటి నుండి శుభ వచనాలు
శాపనార్ధాలు పలుకుతాం
ఒకే నీటి బుగ్గలోంచి ఉప్పు నీరు
మంచి నీరు రావు
ఒకే నోటి నుండి శుభాలు
శాపాలు పలుకుతాం
పొగడ్తలు తెగడ్తలు
ఖండనలు థంఢనలు
జాలు వారుతాయి
నోటి నుండి మంచి మాటలు
పలుకుదాం శుభకరానికి
శ్రీకారం మమత అనురాగాలకు
స్వాగతం ఆర్ధతకు ఆహ్వానం
చెడు పలుకుండ నోటిని
అదుపులో ఉంచుదాం
మంచిని పెంచుదాం పంచుదాం
మంచి మాటల పూతోటలో
మమత మానవీయత వికాసంతో
నోటి పై అదుపు మంచికి మథుపు

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం
కరీంనగర్ 9440245771

# భైంసాలో నూతన వైస్ చైర్మన్‌కు ఘన సన్మానం

## -- పట్టణ అభివృద్ధిపై చర్చలు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17 (భారత శక్తి)భైంసా మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన వైస్ చైర్మన్ ఎండీ ఇద్రిస్ బైగ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని మోహన్ రావు పటేల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ భోస్లె మోహన్ రావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా అమర్ (24వ వార్డు అభ్యర్థి), నుమాన్, ఖలీం, షబ్బీర్, ఖలీద్, హఫీజ్ ఉల్లా, ఫెరోజ్, సూర్యావంశీ విలాస్ తదితరులను కూడా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు పూలమాలలు, శాలువాలతో ఘన సత్కారం నిర్వహించారు.



అనంతరం జరిగిన సమావేశంలో పట్టణంలోని వివిధ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, రాబోయే ప్రణాళికలపై సానుకూలంగా చర్చించారు. పట్టణ మౌలిక వసతుల మెరుగుదల, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రోడ్ల అభివృద్ధి వంటి అంశాలపై సమగ్రంగా చర్చించామని ట్రస్ట్ చైర్మన్ తెలిపారు.

పట్టణాభివృద్ధి కోసం ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగుతున్న బిజెపి నాయకులు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17 (భారత శక్తి) భైంసా మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన పాలకవర్గం నాయకులు రాష్ట్ర స్థాయి నాయకత్వాన్ని మర్యాదపూర్వకంగా కలిశారు.మున్సిపల్ చైర్మన్ తుమోల్లా బిజెపి నాయకులుదత్తు నేతృత్వంలో 14వ వార్డ్ అభ్యర్థి ప్రవీణ్, 8వ వార్డ్ అభ్యర్థి సుభాష్, 11వ వార్డ్ అభ్యర్థి వాడ్నప్ శ్రీనివాస్, 10వ వార్డ్ అభ్యర్థి శ్రీకాంత్, 7వ వార్డ్ అభ్యర్థి రాహుల్, 12వ వార్డ్ అభ్యర్థి వాసు, బీజేపీ నాయకులు గాలి రాజు తదితర కార్యకర్తలు కలిసి తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు, అలాగే చైర్మన్ భోస్లే మోహనరావు పాటిల్‌ను కలిశారు.ఈ సందర్భంగా పట్టణంలోని తాగునీరు, పారిశు ధ్యం, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల సమస్యలపై విస్తృతంగా చర్చించారు. అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు పారదర్శక పాలన అందించేందుకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు.పట్టణ సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేస్తామని, భైంసాను అభివృద్ధి దిశగా నడిపించేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు వారు వెల్లడించారు.



# ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17( భారత శక్తి) తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు మంగళవారం మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ నివాసం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ 10 సంవత్సరాల టిఆర్ఎస్ పరిపాలన లో రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందాయని ఆయన తెలిపారు. టిఆర్ఎస్ హయాంలోనే ప్రజలు సుఖశాంతులతో



ఉన్నారని రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అవినీతికి అక్రమాలకు అడ్డాగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఫరీద్, వార్డు కౌన్సిలర్లు గద్దె రవి, చిట్యాల జనార్ధన్, సుధా మోహన్ సీనియర్ టిఆర్ఎస్ నాయకులు యాల్ల మురళీధర్ రెడ్డి, కత్తుల యలేందర్, రామచందర్, దాము నాయక్, రాము తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ నూతన భవనాల కొరకు రూ.40 లక్షల ప్రొసీడింగ్ కాపీలు పంపిణీ.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17: (భారత శక్తి) తానూర్ మండలంలోని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముధోల్ మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని మహాలింగి మరియు జవుల(కే) గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి మంజూరైన మొత్తం రూ.40 లక్షల నిధుల ప్రొసీడింగ్ కాపీలను ఆయన ఈరోజు గ్రామ ప్రతినిధులకు అందజేశారు.

మహాలింగి గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి రూ.20 లక్షలు, జవులకే గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో



ఆధునిక సదుపాయాలతో గ్రామపంచాయతీ భవనాలు నిర్మించబడనున్నట్లు తెలిపారు.


ఈ సందర్భంగా గ్రామస్తులు రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, అలాగే మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ రాజన్న, మహాలింగి సర్పంచ్ కృష్ణ పటేల్, జవులకే సర్పంచ్ వీరేష్, ఉప సర్పంచ్ గంగాధర్, ఏఎంసి డైరెక్టర్ దేవిదాస్, పీరాజీ కాకా హిప్ నెల్లి, అరవింద్, నారాయణ, రాములు, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు.

# మన కుటుంబానికి అన్యాయం జరిగింది మామయ్యా..!

ములుగు జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17 (భారత శక్తి) : మన నల్లెల్ల కుటుంబానికి అన్యాయం జరిగింది మామయ్యా..! అంటూ దివంగత మాజీ డీసీసీ అధ్యక్షుడు నల్లెల కుమారస్వామి కోడలు, 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిని కౌన్సిలర్ గా ఎన్నికైన స్వాతి ఆయన ఫొటో వద్ద రోదిస్తున్న వీడియో వైరల్ గా మారింది. ములుగు మున్సిపాలిటీ తొలి ఛైర్మన్గా నల్లెల కుటుంబానికి అవకాశం వస్తుందని అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు భావించారు. కానీ కాంగ్రెస్ ములుగు పట్టణ అధ్యక్షుడు బిక్షపతి సతీమణి చంద్రకళకు అవకాశం దక్కింది. దీంతో నల్లెల అభిమానులు నిరాశ చెందారు.



# బంజారాల సన్మార్గ స్ఫూర్తిదాత సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్

## గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17( భారత శక్తి ): సేవాలాల్ జయంతి సందర్భంగా సేవాలాల్ స్ఫూర్తితో భవాని నగర్ ప్రాథమిక పాఠశాలలో నోట్ బుక్స్, పెన్నులు గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్ పంపిణీ చేశారు.



మంగళవారం రోజున పట్టణంలోని భవాని నగర్ ప్రాథమిక పాఠశాలలో గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గూగు లోత్ కిషన్ నాయక్ సారథ్యంలో శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్ మాట్లాడుతూ బంజారాల దైవం శ్రీ సేవాలాల్ మహా రాజు. వారు బంజారాలను ఒకే తాటిపై తీసుకువచ్చి సన్మార్గ మార్గంలో నడిపించిన గొప్ప త్యాగశీలి. ఆకలితో ఉన్న వాళ్లకు ఆదుకోవాలని దాహంతో ఉన్నవాళ్ళకు దాహం తీర్చాలని దారి తెలియకుండా ఉన్న వాళ్లకు సక్రమ మార్గంలో ప్రయాణించేలా సేవలందించాలని సత్యమును ఎప్పుడూ పలకాలని అబద్దాలాడరాదని అహింసా మార్గంలో పయనించాలని నీతి నిజాయితీ నిబద్ధత ఉండాలని యావత్ బంజారా జాతికి సందేశం ఇచ్చిన గొప్ప తాత్వికవేత్త సేవాలాల్ మహారాజ్. సేవాలాల్ జయంతులు చేసిన మాత్రాన వారి ఆశయాలు ప్రజల్లో తీసుకెళ్లడం సరిపోదు వారు ఏ మార్గంలో పయనించాలని చెప్పారు. ఆ మార్గంలో పయనించి బంజారా విముక్తి కోసం వారి హక్కుల కోసం వారి పక్షాన ఉండి ఆదుకోవాలని కిషన్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశ్వరరావు కాంప్లెక్స్ హెచ్ఎం సిరి నాయక్, గిరిజన హక్కుల సంగం రాష్ట్ర కోకన్వీనర్ భూక్య శ్రీనివాస్,వార్డు కౌన్సిలర్ బోడ రవికుమార్, ప్రధానోపాధ్యాయులు శోభారాణి, ఉపాధ్యాయ బృందం కవిత, శోభారాణి చంద్రం, కవిత, మాజీ కౌన్సిలర్ భూక్య లక్ష్మి, లకావత్ పద్మ, సిఆర్పి ఉప్పలయ్య, గూగులోత్ దేవి, రిటైర్డ్ కాంప్లెక్స్ హెచ్ఎం వెంకట్ రాజ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కిషన్ నాయక్ విద్యార్థులందరికీ నోటుబుక్కులు, పెన్నులు, బిస్కెట్స్, చాక్లెట్స్ పంపిణీ చేశారు.

# అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ లో గీతం విద్యార్థికి కాంస్య పతకాలు



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 17:

హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో చివరి ఏడాది బీ.టెక్. (సీఎస్ఈ) విద్యార్థి ఎస్.వీరంద్ర ఫిబ్రవరి 4 నుంచి 8వ తేదీ వరకు న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ అరీనాలో నిర్వహించిన ఐదవ ఇండియా ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ కప్-2026 పోటీలలో రెండు కాంస్య పతకాలు సాధించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో దాదాపు పది దేశాలకు చెందిన అథ్లెట్లు పాల్గొన్నారు. సీనియర్ కేటగిరీలో పోటీపడిన వీరంద్ర అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. ఆయనతో పాటు తెలంగాణ బృందంలోని ఇతర సభ్యులు కూడా ప్రతిభ కనబరచి కిక్ లైట్, లైట్ కాంటాక్ట్, జూనియర్ విభాగాలలో బంగారు, వెండి పతకాలను గెలుచుకున్నారు. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. నారాయణరావు చౌదరి తదితరులు వీరంద్ర సాధించిన విజయానికి అభినందనలు తెలియజేశారు. ఆయన అంకితభావాన్ని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీలలో రాణించడానికి కృషి చేయమని ప్రోత్సహించారు.

# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

## - ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసిన మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి

సంగారెడ్డి, భారతశక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 17:



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ జన్మదిన వేడుకలను సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి కెసిఆర్ చిత్రపటంతో గల కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రజలంతా మళ్లీ కారే రావాలని సారే కావాలని కోరుకుంటున్నారన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు కూడా ఇదే ప్రజాభిప్రాయాన్ని స్పష్టం చేశాయన్నారు. గత పంచాయతీ ఎన్నికలు ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల మద్దతు పార్టీ గెలుచుకుందన్నారు. డబ్బు మద్యం పోలీసుల అండదండ తోనే కాంగ్రెస్ మున్సిపల్ చైర్మన్ పదవి దక్కించుకుందని ఆరోపించారు. ఏది ఏమైనా ప్రజా తీర్పును గౌరవిస్తామన్నారు. టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు పదిమంది ఎమ్మెల్యే సూచనతో పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉంటారని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు సమయచితంగా ఆలోచిస్తున్నారని రానున్న రోజుల్లో కేసీఆర్ తిరిగి రాక ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు హకీమ్ శ్రీహరి వెంకటేశ్వర్లు నర్సింలు మాజీ జడ్పిటిసి కొండల్ రెడ్డి పార్టీ అధ్యక్షులు చక్రపాణి నాయకులు మధుసూదన్ రెడ్డి విట్టల్ మల్లాగౌడ్ రామప్ప మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ యువత అధ్యక్షులు రెడ్డి కౌన్సిలర్లు కొత్తపల్లి శ్రీకాంత్ జలంధర్ లాడే మనీలా మల్లేశం నక్క మంజులత నాగరాజ్ గౌడ్ పొన్న రాజేందర్ రెడ్డి పొన్న దశరథ్ రెడ్డి శ్రీకాంత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శివాలయం హుండీ లెక్కింపు



మణుగూరు, ఫిబ్రవరి 17 (భారతశక్తి): మున్సిపాలిటీ పరిధిలోని పాత మణుగూరులో గల శ్రీ నీలకంఠేశ్వరస్వామి వారి దేవస్థానం నందు మంగళవారం ఉదయం దేవాలయ కార్యనిర్వహణాధికారి ఆధ్వర్యంలో హుండీ లెక్కించారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు సమర్పించుకున్న కానుకల హుండీల ద్వారా రూ.1,45,747/-, కళ్యాణం రసీదులు ద్వారా రూ. 8,928/-, తైబజార్ షాపులు ద్వారా 16,500/-, దర్శనం టికెట్ల ద్వారా రూ. 45,000/- కళ్యాణ కట్నాలు ద్వారా రూ 13,420/-, ఇతర ఆదాయముల ద్వారా రూ 80,000/-ఆదాయం వచ్చిందన్నారు. మహాశివరాత్రి ద్వారా మొత్తం ఆదాయము రూ 3,10,333/-వచ్చిందని ఆలయ అధికారులు ప్రకటనలో తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ కొత్తగూడెం డివిజన్ పరిశీలకులు బేల్ సింగ్, గ్రామస్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17 (భారత శక్తి): మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఓటరు మ్యాపింగ్ నిర్వహణపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు.



సమావేశం అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ఓటరు ప్రోజెని మ్యాపింగ్‌లో మరింత వేగవంతం చేయాలని సూచించారు. 2002 వివరాలతో ప్రస్తుత వివరాలను సరిపోల్చి మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓలు) తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రక్రియను అమలు చేయాలని, రోజువారీగా మ్యాపింగ్ వివరాలను సమర్పించాలని పేర్కొన్నారు. నిర్ణీత గడువులోగా ప్రోజెని మ్యాపింగ్ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, తహసిల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధికి సర్పంచులు నాయకత్వం వహించాలి.

## -నూతన సర్పంచులకు రెండవ విడత శిక్షణలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17 (భారతశక్తి): గ్రామాల సమగ్రాభివృద్ధిలో గ్రామపంచాయితీ సర్పంచుల



పాత్ర అత్యంత కీలకమని, ప్రభుత్వం అందిస్తున్న నిధులను నియమ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా వినియోగించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సర్పంచులకు పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయితీ సర్పంచుల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రత్యేక రెండవ విడత శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (కెఎస్ఎం ఓల్డ్ క్యాంపస్)లో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మొత్తం 471 మంది గ్రామపంచాయితీ సర్పంచులకు విడతల వారీగా శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రెండవ విడత శిక్షణ ఈ నెల 17 నుండి 21 వరకు నిర్వహించనున్నట్లు వివరించారు. రెండవ విడతలో భాగంగా అశ్వారావుపేట, దమ్మపేట, దుమ్ముగూడెం, ములకలపల్లి, జూలూరుపాడు, టేకులపల్లి, ఇల్లందు, లక్ష్మీదేవిపల్లి మండలాలకు చెందిన 233 మంది నూతన సర్పంచులు శిక్షణలో పాల్గొంటున్నట్లు అధికారులు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు గ్రామ పాలన, పరిపాలన విధానాలు, బాధ్యతలు, కర్తవ్యాలపై సమగ్ర అవగాహన కల్పించడమే ఈ శిక్షణ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమన్నారు. శిక్షణలో భాగంగా పంచాయతీ రాజ్ చట్టం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, సామాజిక బాధ్యతలు, పారదర్శక పాలన అంశాలపై సవివరంగా మార్గనిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామపంచాయితీలకు అందుతున్న అభివృద్ధి పథకాల నిధులను సక్రమంగా వినియోగించి తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, ఆరోగ్యం వంటి మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, వీధిదీపాలు, విద్యుత్ స్తంభాలు, పబ్లిక్ టాయిలెట్లు వంటి వసతుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రతి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల పరిస్థితిని సర్పంచులు నిరంతరం పర్యవేక్షించి చిన్నారులు, బాలింతలకు పోషకాహారం సక్రమంగా అందుతున్నదీ లేదో పరిశీలించాలని సూచించారు. అక్షరాస్యత పెంపు, విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. జిల్లాలో ఉన్న పర్యాటక అవకాశాలను సద్వినియోగం చేసుకుని గ్రామాల ఆర్థికాభివృద్ధికి దోహదపడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇల్లందు పూబెల్లి, రోళ్ళపాడు, టేకులపల్లి, లక్ష్మీదేవిపల్లి ప్రాంతాల్లోని కారుకొండ, జూలూరుపాడు ప్రాంతంలోని వ్యవసాయ విశిష్టతలను విస్తృతంగా ప్రచారం చేస్తే పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెందే అవకాశముందని తెలిపారు. సర్పంచులు పంచాయితీ శాఖకే పరిమితం కాకుండా గ్రామంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని చొరవ తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో ఇప్ప, ఇప్పపువ్వు చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించడం ద్వారా గ్రామస్తులకు అదనపు ఆదాయ వనరులు సృష్టించవచ్చని, పశుసంపద అభివృద్ధి, మేత సంపద పెంపుతో ప్రభుత్వ సబ్సిడీలుగ్రామాల్లో పొందే అవకాశముందని వివరించారు. 18 నుండి 20 సంవత్సరాల లోపు నిరుద్యోగ యువతపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లా యంత్రాంగం నిర్వహించే ఇంటర్వ్యూలు, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించి యువతను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని సర్పంచులను కోరారు. కలెక్టర్ సర్పంచులకు శిక్షణ కిట్లను అందజేశారు. గ్రామ పాలనకు అవసరమైన మార్గదర్శక పుస్తకాలు, చట్టపరమైన సూచనలు, అభివృద్ధి పథకాల సమాచార పత్రాలు తదితర అంశాలు కిట్లలో అందజేయబడినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డీపీఓ సుధీర్, శిక్షణ డీపీఓ అనూష, డీఎల్పీఓలు ప్రభాకర్, రమణ, టీజీఐఆర్టీ సెంటర్ హెడ్ సుభాష్ చంద్ర గౌడ్, ట్రైనర్లు బన్సింగ్, రవీందర్ రెడ్డి, సునీల్ కుమార్, ముత్యాలరావు, హజ్రత్ వలి, ఏపీవో రంగ, ఎస్బీఎం రేవతి, డిటిఎం సందీప్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేశ్ బాబు కృషి అభినందనీయం: మాజీ ఎమ్మెల్యే భోస్లె నారాయణరావు పటేల్.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17 (భారత శక్తి) భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాదవ్ రాజేశ్ బాబు కృషి భైంసా మున్సిపాలిటీలో స్థిరమైన పాలన ఏర్పాటుకు కీలకమైందని మాజీ ఎమ్మెల్యే భోస్లె నారాయణరావు పటేల్ ప్రశంసించారు. మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా రాజేశ్ బాబు అహర్నిశలు శ్రమించి, పట్టణంలోని అన్ని వర్గాలను సమన్వయం చేస్తూ అభివృద్ధి దిశగా



ముందుకు నడిపారని కొనియాడారు.

పట్టణ అభివృద్ధి, శాంతి సామరస్యాల పరిరక్షణ కోసం ఆయన తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్తులో మంచి ఫలితాలను అందిస్తాయని భోస్లె ఆశాభావం వ్యక్తం చేశారు. భైంసా అభివృద్ధిలో రాజేశ్ బాబు పాత్ర చిరస్మరణీయమని పేర్కొన్నారు.

# జాగృతి నేతల అరెస్టు

హైదరాబాద్

బేగంపేట లోని ప్రజా భవన్ ముందు తెలంగాణ జాగృతి నాయకులు, మహిళల ను పోలీసులు అరెస్టు చేసారు. మహిళలను అరెస్ట్ చేస్తున్న వీడియోలను జాగృతి కార్యాలయ ఉద్యోగి లక్ష్మణ్ ను కుడా అదుపులోకి తీసుకున్నారు.

మహిళలకు రూ.2,500 ఇవ్వాలని, అంగన్ వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రజా భవన్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం లో వినతిపత్రం ఇచ్చేందుకు జాగృతి నాయకులు వెళ్లారు.

# సినిమా

## చాలా కుంగిపోయాను..

### పెళ్లి చేసుకోవడానికి కూడా ఎవరూ ముందుకు రావడం లేదు


* 'ఆనందం' ఫేమ్ రేఖ



2001లో విడుదలైన 'ఆనందం' సినిమాతో రేఖ ఒక ఊపు ఊపింది. తన క్యూట్ లుక్, నటనతో ఆమె ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ సినిమా విజయంతో ఆమెకు వరుసగా అవకాశాలు వచ్చాయి. తెలుగుతో పాటు, కన్నడ, తమిళ భాషల్లో కూడా నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. కొన్నేళ్ల తర్వాత ఆమెకు వరుసగా పరాజయాలు ఎదురు కావడంతో ఆమె క్రమంగా కనుమరుగు అయింది. 2012 తర్వాత ఆమె టాలీవుడ్ లో కనిపించలేదు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ... తన జీవితంలో దాగి ఉన్న కష్టాలు, ఆరోగ్య సమస్యలు, పెళ్లి ఆలోచనలు... ఇవన్నీ చాలా ఓపెన్‌గా, భావోద్వేగంగా పంచుకుంది. గత కొన్నేళ్లుగా శారీరకంగానూ, మానసికంగానూ చాలా కుంగిపోయానని, ఆరోగ్య సమస్యల వల్లే సినిమాలకు దూరమయ్యానని రేఖ ఆవేదన వ్యక్తం చేసింది. పెళ్లి విషయంలో మొదట్లో ఆసక్తి లేకపోయినా... తర్వాత మనసు మారి పెళ్లి చేసుకోవాలనుకున్నానని చెప్పింది. కానీ తన ఆరోగ్య పరిస్థితిని చూసి ఎవరూ ముందుకు రాకపోవడం బాధ కలిగించిందని భావోద్వేగంగా తెలిపింది. "తొందరపడి పెళ్లి చేసుకుని విడాకుల వరకు వెళ్లే బంధాల కంటే... ఆలస్యమైనా మంచి సంబంధం రావాలని ఆశిస్తున్నాను" అని చెప్పింది. ఇండస్ట్రీ ఇప్పుడు పూర్తిగా మారిపోయిందని... ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఈ స్థాయికి చేరుకున్నానంటే అది దేవుడి దయేనని వ్యాఖ్యానించింది.

## ఈ రోజుల్లో ప్రేమకు అతి పెద్ద సవాలు ఇదే!

: మృణాల్ ఠాకూర్



ప్రస్తుత ఆధునిక యుగంలో ప్రేమ సంబంధాలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాల్ 'కమ్యూనికేషన్' అని ప్రముఖ నటి మృణాల్ ఠాకూర్ అన్నారు. తన రాబోయే చిత్రం 'దో దీవానే షెహర్ మే' ప్రమోషన్లలో భాగంగా మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అంతర్జాలం, సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చాక అంతులేని అవకాశాల వల్ల సంబంధాలలో అలసట పెరిగిపోయిందని, దీనివల్ల ప్రేమ బంధాలు కూడా పెళుసుబారిపోయాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఒక నటిగా తన వృత్తి జీవితంలోని సవాళ్ల గురించి కూడా మృణాల్ పంచుకున్నారు. "కొన్నిసార్లు మేము పోషించే పాత్రల కోసం ప్రతికూల మానసిక స్థితిలో ఉండాల్సి వస్తుంది. ఆ ప్రభావం మనకు తెలియకుండానే మన భాగస్వామి, కుటుంబ సభ్యులు లేదా స్నేహితులపై పడొచ్చు. అందుకే, ఒక నటిగా నేను నా పాత్రలను ఇంటికి తీసుకురాకుండా ఉండేందుకు ఎప్పుడూ ప్రయత్నిస్తాను. ఇది అంత సులభం కాదు" అని ఆమె వివరించారు.

## సినిమాల్లోకి ఖుష్బూ కూతురు..

### మలయాళంలో తొలి అడుగు




ఒకప్పటి స్టార్ హీరోయిన్, బీజేపీ నేత ఖుష్బూ సుందర్ కుమార్తె అవంతిక సుందర్ వెండితెర అరంగేట్రానికి సిద్ధమయ్యారు. ఆమె మలయాళ చిత్ర పరిశ్రమ ద్వారా హీరోయిన్‌గా పరిచయం కాబోతున్నారు. ఆమె నటిస్తున్న తొలి చిత్రానికి 'ఆరంభం' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఇటీవలే త్రిశూర్‌లోని చావక్కాడ్‌లో ఈ సినిమా పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, సుమారు 35 ఏళ్ల క్రితం 1991లో ఖుష్బూ సైతం మోహన్ లాల్ సరసన 'అంకుల్ బన్' అనే మలయాళ చిత్రంతోనే ఆ పరిశ్రమలో అడుగుపెట్టారు. ఇప్పుడు ఆమె కూతురు అవంతిక కూడా తల్లి బాటలోనే నడవడం విశేషం. ఈ కొత్త చిత్రంలో అవంతిక 'ఆరతి' అనే పాత్రలో కనిపించనున్నారు.

## ప్రభాస్‌కు గాయం



[illegible]





## నో వెయిటింగ్



[illegible]

## మానసికంగా కుంగిపోయా

[illegible]

## సినీ నటి ప్రత్యూష మృతి కేసులో తీర్పు..


# సిద్ధార్థరెడ్డి లొంగిపోవాలంటూ సుప్రీంకోర్టు ఆదేశం



ప్రముఖ టాలీవుడ్ సినీ నటి ప్రత్యూష మృతి కేసులో సుప్రీంకోర్టు తుది తీర్పును వెలువరించింది. రెండు దశాబ్దాలకు పైగా నడుస్తున్న ఈ కేసులో జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం కీలక తీర్పును వెలువరించింది. సిద్ధార్థరెడ్డి పిటిషన్‌ను కొట్టివేస్తూ, నాలుగు వారాల్లో లొంగిపోవాలని సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. సినీ నటి ప్రత్యూష 2002 ఫిబ్రవరి 23న మృతి చెందారు. ఈ కేసులో నిందితుడు సిద్ధార్థరెడ్డికి హైదరాబాద్ మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. ఈ తీర్పును సిద్ధార్థరెడ్డి హైకోర్టులో సవాల్ చేయడంతో జైలు శిక్షను రెండేళ్లకు కుదించింది. హైకోర్టు తీర్పును ప్రత్యూష తల్లి సరోజిని సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. మరోవైపు, శిక్షను రద్దు చేయాలని సిద్ధార్థరెడ్డి సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఈ కేసులో సుప్రీంకోర్టు ఇరువైపుల వాదనలు విన్నది. గత ఏడాది నవంబర్‌లో విచారణ పూర్తి చేసిన సుప్రీంకోర్టు, తీర్పును రిజర్వ్ చేసింది. ఈ కేసుకు సంబంధించి 24 ఏళ్ల తర్వాత ఈరోజు తీర్పును వెలువరిస్తూ, సిద్ధార్థరెడ్డిని లొంగిపోవాలని ఆదేశించింది. 2002లో తాను, ప్రత్యూష పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించామని, తాను ఆసుపత్రిలో చికిత్స పొందడంతో ప్రాణాలతో బయటపడ్డానని సిద్ధార్థరెడ్డి చెబుతున్నారు. తన కూతురు ఆత్మహత్యకు సిద్ధార్థరెడ్డి కారణమని సరోజిని ఆరోపించారు.

# బయటి దొరికే ఫుడ్ ఇప్పుడు ఇంట్లోనే...

వానాకాలంలో చిరుతిళ్లు తినడం బాగా ఎంజాయ్ చేస్తారు. అయితే, అలాగని బయటి ఫుడ్ తింటే ఆరోగ్యం పాడవుతుంది ఎలాగా? అని ఆలోచిస్తుంటారు. అయితే, బయట దొరికే ఫుడ్‌ని ఇలా ఇంట్లోనే ఈజీగా చేసుకోండి.



## ఎగ్ పఫ్ కావాల్సినవి

| | |
|---|---|
| గోధుమ పిండి | రెండు కప్పులు |
| కోడిగుడ్లు (ఉడికిన) | నాలుగు |
| ఉప్పు, నీళ్లు, నూనె | సరిపడా |
| వెన్న | మూడు టీస్పూన్లు |
| పచ్చిమిర్చి | మూడు |
| ఉల్లిగడ్డలు, టొమాటోలు | రెండేసి చొప్పున |
| కారం | ఒక టీస్పూన్ |
| పసుపు | ఒక టీస్పూన్ |
| ధనియాల పొడి | ఒక టీస్పూన్ |
| గరం మసాలా | ఒక టీస్పూన్ |
| అల్లం వెల్లుల్లి పేస్ట్ | ఒక టీస్పూన్ |

**తయారీ :** ఒక గిన్నెలో గోధుమ పిండి, ఉప్పు, వెన్న వేసి నీళ్లు పోసి కలిపి ముద్ద చేయాలి. దాన్ని చపాతీలా వత్తి, నూనె రాసి నాలుగు వైపులా మడతపెట్టాలి. తర్వాత ఒక గిన్నెలో పెట్టి మూతపెట్టి పక్కనపెట్టాలి. ఒక పాన్‌లో నూనె వేడి చేసి, పచ్చిమిర్చి, ఉల్లిగడ్డ, టొమాటో తరుగు, ఉప్పు వేసి వేగించాలి. అల్లం వెల్లుల్లి పేస్ట్, కారం, పసుపు, ధనియాల పొడి, గరం మసాలా వేసి కలపాలి. ఆ తర్వాత గిన్నెలో పెట్టిన పిండిని తీసి, ఉండలు చేయాలి. వాటిని చపాతీలా వత్తి, నూనె రాసి నాలుగు వైపులా మడతపెట్టి మరోసారి వత్తాలి. ఇలా మూడు లేదా నాలుగు సార్లు చేశాక, నాలుగు భాగాలుగా కట్ చేయాలి. ఒక్కోదాంట్లో రెడీ చేసిన స్టఫింగ్ దాంతోపాటు సగానికి కోసిన కోడిగుడ్డు పెట్టి మూసేయాలి. ఇడ్లీ ప్లేట్‌కి నూనె రాసి, వాటిని అందులో పెట్టాలి. మరో పాన్ లో చిన్న గిన్నె బోర్లించి, దానిపై ఇడ్లీ ప్లేట్ పెట్టి మూతపెట్టాలి. కాసేపటి తర్వాత మూత తీసి, వాటిని రెండోవైపు తిప్పి పెట్టాలి. మళ్లీ మూతపెట్టి ఉడికించాలి





## మసాలా కార్న్ టోస్ట్ కావాల్సినవి

| | |
|---|---|
| నూనె | రెండు టేబుల్ స్పూన్లు |
| వెల్లుల్లి తరుగు | ఒక టేబుల్ స్పూన్ |
| ఉల్లిగడ్డ తరుగు | ఒక కప్పు |
| జీలకర్ర పొడి | అర టీస్పూన్ |
| పచ్చిమిర్చి | ఒకటి |
| కారం | ఒక టీస్పూన్ |
| గరం మసాలా | పావు టీస్పూన్ |
| ఫ్రెష్ క్రీమ్ | అర కప్పు |
| చీజ్ | అర కప్పు |
| కొత్తిమీర | కొంచెం |
| వెన్న | ఒక టీస్పూన్ |
| బ్రెడ్ ముక్కలు | ఆరు |

**తయారీ :** పాన్‌లో నూనె వేడి చేసి, వెల్లుల్లి, ఉల్లిగడ్డ, పచ్చిమిర్చి తరుగు, మొక్కజొన్న గింజలు ఒకదాని తర్వాత ఒకటి వేసి వేగించాలి. అందులో కారం, జీలకర్ర పొడి, గరం మసాలా, ఫ్రెష్ క్రీమ్, చీజ్ కూడా ఒక్కోటిగా వేస్తూ కలపాలి. ఆ తర్వాత పాన్‌లో వెన్న వేడి చేసి బ్రెడ్ ముక్కని అందులో పెట్టాలి. దానిపై కార్న్ మిశ్రమం పెట్టి, చీజ్ చల్లి మూతపెట్టి కాసేపు ఉడికించాలి. తర్వాత బ్రెడ్ ముక్కల్ని కట్ చేసి, కొత్తిమీర తరుగు చల్లాలి.





## ఆలూ మటర్ పఫ్ కావాల్సినవి

| | |
|---|---|
| గోధుమ పిండి | ఒక కప్పు |
| నూనె, ఉప్పు, నీళ్లు | సరిపడా |
| వాము | అర టీస్పూన్ |
| జీలకర్ర | అర టీస్పూన్ |
| పసుపు | అర టీస్పూన్ |
| గరం మసాలా | అర టీస్పూన్ |
| మొలకెత్తిన పచ్చి బటానీ | ఒక కప్పు |
| పచ్చిమిర్చి | మూడు |
| ఆలుగడ్డ, ఉల్లిగడ్డ | ఒక్కోటి |
| అల్లం వెల్లుల్లి పేస్ట్ | ఒక టీస్పూన్ |
| ధనియాల పొడి | ఒక టీస్పూన్ |
| నిమ్మరసం | ఒక టీస్పూన్ |
| కార్న్‌ఫ్లోర్ | నాలుగు టేబుల్ స్పూన్లు |

**తయారీ :** ఒక గిన్నెలో గోధుమ పిండి, వాము, నూనె, ఉప్పు వేసి నీళ్లు పోసి కలిపి ముద్ద చేయాలి. మూతపెట్టి పది నిమిషాలు పక్కన పెట్టాలి. మిక్సీజార్‌లో మొలకెత్తిన పచ్చి బటానీ, పచ్చిమిర్చి, ఆలుగడ్డ తరుగు, ఉప్పు, అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి కచ్చాపచ్చాగా గ్రైండ్ చేయాలి. పాన్‌లో నూనె వేడి చేసి, జీలకర్ర, ఉల్లిగడ్డ తరుగు వేసి వేగించాలి. ఆ తర్వాత అందులో ఆలూ బటానీ మిశ్రమం కూడా వేసి కలపాలి. అందులో నీళ్లు పోసి మూత పెట్టి ఉడికించాలి. ఆపై పసుపు, గరం మసాలా, ధనియాల పొడి, నిమ్మరసం, కొత్తిమీర వేసి కలపాలి. ఒక గిన్నెలో కార్న్‌ఫ్లోర్, నూనె వేసి పేస్ట్‌లా కలపాలి. రెడీ చేసిన పిండి ముద్దను ఉండలు చేసి, చపాతీల్లా వత్తాలి. ఒక్కో చపాతీకి ఆ పేస్ట్ పూసి, పిండి చల్లాలి. అలా నాలుగైదు చపాతీలను ఒకదానిపై ఒకటి పేర్చాలి. తర్వాత వాటన్నింటిని రోల్‌లా చుట్టి, రింగులుగా కట్ చేయాలి. వాటిని మరోసారి చపాతీల్లా వత్తి, నాలుగు ముక్కలుగా కట్ చేసి, ఒక్కోదాంట్లో ఆలూ బటానీ స్టఫ్ పెట్టి, మూసేయాలి. అలా చేసిన వాటిని వేడి నూనెలో వేగిస్తే ఆలూ మటర్ పఫ్ రెడీ.






# కోపాన్ని కంట్రోల్ చేసుకోవాలంటే...


**కోపంలో ఫ్రస్టేషన్, బాధ, అలగడం, దిగులు వంటివి కూడా ఉంటాయి. కోపం ఎక్స్‌ప్రెస్ చేసే విధానాన్ని బట్టి రిజల్ట్ వస్తుంది. అప్పుడప్పుడు చిరాకు, కోపం, విసుగు వంటివి రావడం సహజమే. మరి దీన్నుంచి బయటపడేదెలా?**

- కోపం వస్తే.... మొదట చేయాల్సిన పని డీప్ బ్రీత్ తీసుకోవడం. కోపం తగ్గేవరకూ నిదానంగా శ్వాస తీసుకుంటూ... వదులుతూ ఉండాలి. తర్వాత మనలో మనం పాజిటివ్‌గా మాట్లాడుకోవాలి.
- కోపం ఎప్పుడు వచ్చినా దాన్ని ఎక్స్‌ప్రెస్ చేయకపోవడమే మంచిది. ఒకవేళ కోప్పడాల్సి వస్తే దాన్ని ఎక్స్‌ప్రెస్ చేసే విధానంలో జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఒక్కోసారి చిన్న చిన్నవాటికే ఎక్కువ కోపం చూపిస్తే అవి రిలేషన్‌షిప్ మీద ఎఫెక్ట్ చూపిస్తాయి.
- మీకు సపోర్ట్ చేసే వాళ్లకి మీ ఫీలింగ్స్ గురించి చెప్పండి. కాసేపు వాళ్లతో డిస్కస్ చేయండి. ప్రాబ్లమ్ ఏదైనా కోప్పడకుండా దాన్ని ఎలా సాల్వ్ చేయగలమో అని ఆలోచించాలి.
- ప్రాబ్లమ్ చిన్నదైతే ఎక్కువ రియాక్ట్ అవ్వకుండా ఉండేందుకు ప్రయత్నించాలి.
- నలుగురిలో ఉన్నప్పుడు వీలైనంత వరకూ నవ్వుతూ, నవ్విస్తూ ఉండాలి.
- కోపాన్ని కంట్రోల్ చేసుకోవాలంటే ముందు ఎదుటి వాళ్లు చెప్పేది వినాలి. ఎందుకంటే వినడం కూడా ఒక కళే, ముందు అది నేర్చుకోవాలి. కమ్యూనికేషన్ పెంచుకోవాలి.

ఇద్దరు మాట్లాడుకుంటుంటే ఒకరి మీద ఒకరికి నమ్మకం ఉండడం చాలా ఇంపార్టెంట్.

- అసౌకర్యంగా అనిపించే చోటు నుంచి దూరంగా వెళ్లాలి. కాసేపు హాయిగా నేచర్‌ను చూస్తూ వాకింగ్ చేయాలి.
- మీకు నచ్చిన పుస్తకాలు లేదా మోటివేట్ చేసే పుస్తకాలను చదువుకోవాలి. ఈ ప్రాబ్లమ్ మరీ ఎక్కువ ఉంటే ప్రొఫెషనల్ థెరపిస్ట్‌ను కలవడం మంచిది. ఆల్కహాల్ లేదా డ్రగ్స్ వంటి అలవాట్లు ఏవైనా ఉంటే కచ్చితంగా వాటిని మానుకోవాలి.
- కోపం వల్ల రిలేషన్‌షిప్స్ దెబ్బతింటాయి. దానివల్ల హెల్త్ ప్రాబ్లమ్స్ కూడా వస్తాయి. కోపం ఎక్కువ రోజులుంటే బీపీ పెరుగుతుంది. హార్ట్ ప్రాబ్లమ్స్, తలనొప్పి, స్కిన్ డిజార్డర్స్, అరుగుదల సమస్యలు వంటివి వస్తాయి. అంతేకాకుండా ఆల్కహాల్ తాగడం, క్రైమ్ చేయడం, ఇతరులను అవమానించడం వంటివి జరుగుతాయి.

## పచ్చిమిర్చిని ఇలా కూడా వాడొచ్చు!



- పచ్చిమిర్చి కట్ చేసిన తర్వాత కొందరికి చేతులు మండుతాయి. అలాంటప్పుడు చేతులకు పంచదార రుద్దుకుంటే మంచి ఉపశమనం లభిస్తుంది.
- మాంసాన్నివేయించేటప్పుడు అది బంగారు గోధుమ రంగులో మంచి లుక్ రావాలంటే మాంసంపై మిరపకాయ ముక్కలను చల్లితే చాలు.
- పచ్చిమిరపకాయల్ని కాసింత పసుపుతో చేర్చి సీసాలో నిలువ చేస్తే ఎరుపు రంగుకు మారకుండా ఉంటాయి.
- పచ్చిమిర్చి ఎక్కువ రోజులు ఫ్రెష్ ఉండాలంటే మొదట శుభ్రంగా కడిగి, ఆరబెట్టాలి. మిర్చి తొడిమలు తీసి, గాలి చొరబడని డబ్బా అడుగున టిష్యూ పేపర్ వేసి మిర్చిని దానిపై పెట్టాలి. వాటిపైన టిష్యూ పేపర్ వేసి మూత పెట్టి ఫ్రిజ్‌లో పెట్టాలి. పదిహేను రోజులకొకసారి టిష్యూ పేపర్ మార్చితే రెండు నెలల పాటు పచ్చిమిర్చి

# చెంచు ప్రజలందరూ ప్రత్యేక వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17 (భారత శక్తి) :జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవికుమార్ నాయక్.. ఈరోజు మన్ననూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మొల్కమామిడి, మాచారం మాచారం కాలనీ లలో వైద్య ఆరోగ్య శాఖ నాగర్ కర్నూల్ మరియు ఐటీడీఏ ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యులచే చెంచుల కోసం ప్రత్యేక వైద్య శిబిరము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవికుమార్ నాయక్ సందర్శించి శిబిరంలో చెంచులకు అందుతున్న వైద్య సేవలు మరియు వారికి జరుగుతున్న నిర్ధారణ పరీక్షలను పర్యవేక్షించారు. ఈ శిబిరంలో చెంచుల కోసం




ప్రత్యేకంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. భవిష్య భరత్ ఆధ్వర్యంలో టిబి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో గారు మాట్లాడుతూ చెంచుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని చెంచుల కు ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే వాటిని నిర్లక్ష్యం చేయకుండా వైద్య ఆరోగ్య శాఖ నుండి ఉచితంగా లభించే చికిత్సలను అందుకోవాలని, రెండు వారాలకు మించి దగ్గు మరియు జ్వరము బరువు తగ్గడం వంటి టీబి వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే సమీపంలోని వైద్య సిబ్బందిని సంప్రదించి తగు పరీక్షలు చేయించుకుని పూర్తిస్థాయిలో చికిత్స తీసుకోవాలని ఆయన కోరారు. అదే విధంగా రక్తపోటు, మధుమేహము తదితర వ్యాధులకు కూడా నిర్ధారణ పరీక్షలు చేసుకొని వాటికి క్రమం తప్పకుండా చికిత్స తీసుకోవాలని ఆరోగ్య సిబ్బంది అందించే సలహాలను సూచనలను పాటించాలని అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. మరియు చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా వయసుల వారీగా మోతాదుల వారీగా ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మన్ననూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సుధాకర్, పీఎం జన్మన్ వాహన వైద్యాధికారి డాక్టర్ మోహన్, భవిష్య భారత్ సిబ్బంది , ఐటీడీఏ డిపిఎం సేవ్య నాయక్, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు



## మునిసిపాలిటీల అభివృద్ధిపై దృష్టి సారించాలి

* **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందన**

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 17 (భారత శక్తి) : ఇటీవల జరిగిన మునిసిపల్ ఎన్నికలలో ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి ఆదరించి అత్యధిక మెజార్టీ స్థానాలను కట్టబెట్టారని ఇక నిధులను సద్వినియోగం చేసి అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించినట్లు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి తెలిపారు మంగళవారం మంత్రి వాకిటి శ్రీహరి ఎంపీ మల్లు రవితో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మునిసిపాలిటీ కైవసం చేసుకున్న అంశంపై వివరించడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మునిసిపల్ అభివృద్ధికి నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే 1000 కోట్ల నిధులకు పైగా మునిసిపల్ అభివృద్ధికి మంజూరు చేయడం జరిగిందని రాబోయే రోజుల్లో మరిన్ని నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు పట్టణ అభివృద్ధికి పలు పనులను ముఖ్యమంత్రితో చర్చించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## రాజకీయాల్లో తండ్రి.. చదువుల్లో తనయుడు!

* **లింగోజిగూడ కార్పొరేటర్ కుమారుడికి జేఈఈ మెయిన్స్‌లో 99.72 శాతం**

లింగోజిగూడ, ఫిబ్రవరి 17 (భారత శక్తి) : తండ్రి ప్రజా సేవలో నిమగ్నమై డివిజన్ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తుంటే.. ఆ కుమారుడు పుస్తకాలతో కుస్తీ పట్టి జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాడు. రాజకీయాల్లో తండ్రి 'టాప్' అనిపించుకుంటే, చదువుల్లో కుమారుడు 'మేటి' అని నిరూపించుకున్నాడు. లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి కుమారుడు దర్పల్లి త్రిషంక్ ఇటీవల విడుదలైన జేఈఈ (JEE) మెయిన్స్ ఫలితాల్లో 99.72 పర్సంటైల్‌తో అద్భుత విజయాన్ని సాధించారు.

**అభివృద్ధి శిల్పికి.. ఆదర్శ పుత్రుడు**

డివిజన్ అభివృద్ధి శిల్పిగా పేరుగాంచిన రాజశేఖర్ రెడ్డి, నిత్యం ప్రజల మధ్య ఉంటూ సమస్యల







పరిష్కారానికి కృషి చేస్తుంటారు. తండ్రి ప్రజాసేవను స్ఫూర్తిగా తీసుకున్న త్రిషంక్, చదువుపై ప్రత్యేక దృష్టి సారించి ఈ ఘనత సాధించారు. క్రమశిక్షణ, పట్టుదలే తన విజయానికి మూలమని ఆయన పేర్కొన్నారు. తండ్రి రాజకీయ రంగంలో ఆదర్శంగా నిలిస్తే, కుమారుడు విద్యా రంగంలో రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానంలో నిలవడం స్థానికంగా చర్చనీయాంశమైంది.

**ప్రశంసల జల్లు**

ఒకే కుటుంబం నుంచి అటు ప్రజాసేవలో, ఇటు విద్యా రంగంలో రాణించడం పట్ల డివిజన్ ప్రజలు, రాజకీయ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "రాజకీయాల్లో తండ్రి - చదువుల్లో కుమారుడు టాప్" అంటూ సోషల్ మీడియా వేదికగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. భవిష్యత్తులో త్రిషంక్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు ఆకాంక్షించారు.



## కర్మన్‌ఘాట్ హనుమంతుడి సేవలో మధుయాష్కి గౌడ్

ఎల్బీనగర్, ఫిబ్రవరి 17 (భారత శక్తి) : భారత శక్తి: టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ మంగళవారం కుటుంబ సమేతంగా కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఆయనకు ఈవో లావణ్య, చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, ధర్మకర్తలు సాదర స్వాగతం పలికారు. స్వామి వారికి మధుయాష్కి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు వారికి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు మధుయాష్కి కుటుంబ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి, స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చంపాపేట్ డివిజన్ ప్రెసిడెంట్ శ్రీపాల్ రెడ్డి, చెన్నగోని రవీందర్ గౌడ్, ఆలయ ధర్మకర్తలు దుర్గా రెడ్డి, కంచర్ల కవిత, ఎనుముల రవీందర్ రెడ్డి, నరేష్ గుప్తా, తోకటి కిరణ్, దిండు ప్రవీణ్ గౌడ్, బండి గారి శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డి, పూల నాగరాజు పాల్గొన్నారు. వీరితో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, గణేష్ నాయక్, నాయకులు కృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి, రేణు గౌడ్, గోపాల్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న పత్రికల ఉనికిపై 'ఎంప్యానల్' ఉచ్చు

* **అక్రెడిటేషన్ల నిరాకరణపై టీయూడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టుల పోరాటం,**
* **సమాచార భవన్ ముట్టడి.. రెండు గంటల పాటు ధర్నా..**
* **ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్నా పట్టించుకోని సర్కారు**



హైదరాబాద్ , ఫిబ్రవరి 17 (భారత శక్తి) : కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఆర్ఎన్ఐ (RNI), పీఆర్‌జీఐ (PRGI) గుర్తింపు ఉండి, నిబంధనల ప్రకారం నడుస్తున్న చిన్న, మధ్య తరహా పత్రికలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న వివక్షకు వ్యతిరేకంగా జర్నలిస్టు లోకం గళమెత్తింది. అక్రెడిటేషన్ కార్డుల జారీలో ఎంప్యానల్‌మెంట్‌ను సాకుగా చూపుతూ వేలమంది పాత్రికేయుల హక్కులను కాలరాస్తున్నారంటూ మంగళవారం 'ఛలో సమాచార భవన్' ఉద్రిక్తంగా సాగింది. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన జర్నలిస్టులు మాసబ్ ట్యాంక్‌లోని సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు.

**నిబంధనల పేరుతో అణిచివేత**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అమల్లో ఉన్న సరళతరమైన అక్రెడిటేషన్ విధానానికి స్వరాష్ట్రంలో స్వస్తి పలకడంపై జర్నలిస్టు నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్ ప్రాతిపదికన, సర్క్యులేషన్ ఆధారంగా కార్డులు ఇచ్చే వారని, కానీ ప్రస్తుతం 'ఎంప్యానల్‌మెంట్' అనే అడ్డుగోడను సృష్టించి చిన్న పత్రికల మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం 44 వేల కార్డులు ఇస్తామని ప్రకటించినా, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితి భిన్నంగా ఉందని, కేవలం కొన్ని పెద్ద సంస్థలకే ప్రాధాన్యం ఇస్తూ క్షేత్రస్థాయి విలేకరులను విస్మరిస్తున్నారని ఆరోపించారు.

**హామీలకే పరిమితమైన ఆదరణ**

అధికారంలోకి రాకముందు జర్నలిస్టుల సమస్యలపై గళమెత్తిన నాయకులు, అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్నా చిన్న పత్రికల పట్ల అదే మొండివైఖరిని అవలంబించడం గమనార్హం. గతంలో జాబితాలో ఉన్న పత్రికలను సైతం ప్రస్తుతం ఎంప్యానల్‌మెంట్ నుంచి తొలగించడం 'మూలిగే నక్కపై తాటికాయ' పడ్డ చందంగా మారిందని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య పేర్కొన్నారు. ప్రకటనల కేటాయింపు పక్కన పెడితే, కనీసం జర్నలిస్టుగా గుర్తింపునిచ్చే కార్డును కూడా నిరాకరించడం దారుణమని విమర్శించారు.



**జర్నలిస్టుల ప్రధాన డిమాండ్లు:**

* గుర్తింపు కార్డులు: ఎంప్యానల్‌మెంట్‌తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న ప్రతి పత్రికా ప్రతినిధికి అక్రెడిటేషన్ ఇవ్వాలి.
* ఆర్థిక తోడ్పాటు: చిన్న పత్రికలకు నెలకు కనీసం ఒక ప్రభుత్వ ప్రకటన కేటాయించాలి.
* మౌలిక సదుపాయాలు: ప్రింటింగ్ ప్రెస్‌ల ఏర్పాటుకు నామినల్ ధరకే ఎకరం భూమిని కేటాయించి, రుణ సదుపాయం కల్పించాలి.
* సంక్షేమ పథకాలు: రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం, హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి.

దాదాపు రెండు గంటల పాటు కార్యాలయ ద్వారం వద్ద బైఠాయించి నిరసన తెలిపిన అనంతరం, ఐ అండ్ పీఆర్ జాయింట్ డైరెక్టర్ జగన్‌ను కలిసి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు తన్నీరు శ్రీనివాస్, పాండురంగారావు సహా వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## హాస్టళ్లలో భద్రతపై రాజీ పడొద్దు: హైడ్రా కమిషనర్ రంగనాథ్

* **నిర్లక్ష్యం వీడండి.. నిబంధనలు పాటించండి తనిఖీల్లో విస్తుపోయే నిజాలు.. గ్రిల్స్, తాళాలతో ప్రాణసంకటం.**

హైదరాబాద్న, ఫిబ్రవరి 17 (భారత శక్తి) : గరంలోని హాస్టళ్లలో ఉంటున్న వేలాది మంది విద్యార్థులు, ఉద్యోగుల భద్రత విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. ముఖ్యంగా ఫైర్ సేఫ్టీ (అగ్ని భద్రత) విషయంలో హాస్టల్ నిర్వాహకులు రాజీ పడకూడదని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మంగళవారం హైదరాబాద్‌లో హాస్టల్ నిర్వాహకులకు అగ్ని ప్రమాదాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు.




**క్షేత్రస్థాయిలో ఆందోళనకర పరిస్థితులు**

సమావేశానికి ముందు కమిషనర్ స్వయంగా ఎల్లారెడ్డిగూడ, సంజీవరెడ్డి నగర్ ప్రాంతాల్లోని మూడు హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ అనుభవాలను నిర్వాహకులతో పంచుకుంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "చిన్న గదుల్లో సామర్థ్యానికి మించి బెడ్లు వేయడం, సెల్లార్లలో మెస్‌లు నిర్వహించడం అత్యంత ప్రమాదకరం. భద్రత కోసం కిటికీలకు వేసిన గ్రిల్స్‌కు తాళాలు వేసి ఉంచుతున్నారు. ప్రమాదం జరిగితే బయటకు వచ్చే దారి కూడా లేని పరిస్థితి కనిపిస్తోంది. కనీసం ఫైర్ ఎక్స్టింగ్విషర్లు కూడా లేకపోవడం గమనార్హం" అని ఆయన వేలెత్తి చూపారు.

**భద్రత కోసం కమిషనర్ సూచనలు:**

వేసవి కాలం వస్తున్న నేపథ్యంలో అగ్ని ప్రమాదాల ముప్పు ఎక్కువగా ఉంటుందని, చిన్నపాటి జాగ్రత్తలతో ప్రాణనష్టాన్ని నివారించవచ్చని రంగనాథ్ సూచించారు.

* **అగ్నిమాపక పరికరాలు: ప్రతి గదిలో తప్పనిసరిగా ఫైర్ ఎక్స్టింగ్విషర్లు ఉండాలి.**
* అప్రమత్తత: పొగను గుర్తించే 'స్మోక్ డిటెక్టర్లు' ఏర్పాటు చేయాలి.
* ప్రత్యామ్నాయ దారి: అత్యవసర సమయంలో బయటపడేందుకు రెండో మెట్ల మార్గం లేదా కనీసం ల్యాడర్లు సిద్ధంగా ఉంచుకోవాలి.
* అవగాహన: విద్యుత్ వినియోగంపై జాగ్రత్త వహించడంతో పాటు, సిబ్బందికి అగ్నిమాపక పరికరాల వాడకంపై శిక్షణ ఇవ్వాలి.

**అండగా ఉంటాం: నిర్వాహకుల హామీ**

హైడ్రా సూచనలను తూచా తప్పకుండా పాటిస్తామని సైబరాబాద్ హాస్టళ్ల యజమానుల సంఘం ప్రతినిధులు అమర్‌నాథ్ రెడ్డి, కరుణాకర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నగర ప్రతిష్ఠను పెంచడంలో తాము కూడా భాగస్వాములమవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైడ్రా అదనపు డైరెక్టర్ వర్ల పాపయ్య, ఆర్.ఎఫ్.ఓ జయప్రకాష్, డీ.ఎఫ్.ఓలు యజ్ఞనారాయణ, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



# బంగ్లా నూతన ప్రధానితో ఓం బిర్లా భేటీ.. భారత్‌కు రావాలని ఆహ్వానం

బంగ్లాదేశ్, ఫిబ్రవరి 17 : బంగ్లాదేశ్ నూతన ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తారిక్ రెహమాన్‌తో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మంగళవారం భేటీ అయ్యారు. ఢాకాలో జరిగిన ఈ సమావేశంలో, ప్రధానిగా బాధ్యతలు చేపట్టినందుకు తారిక్ రెహమాన్‌కు ఓం బిర్లా శుభాకాంక్షలు తెలిపారు. ఇదే సమయంలో ఆయన్ను భారత్‌లో పర్యటించాలని సాదరంగా ఆహ్వానించారు. ఇరు దేశాల ప్రజల శ్రేయస్సు కోసం కలిసికట్టుగా పనిచేయడానికి ఇద్దరు నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్ 13వ పార్లమెంటరీ ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ పార్టీ ఛైర్మన్ అయిన తారిక్ రెహమాన్, దేశ 11వ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ఢాకాలోని నేషనల్ పార్లమెంట్ సౌత్ ప్లాజాలో జరిగిన ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారత ప్రభుత్వం తరఫున ప్రతినిధిగా ఓం బిర్లా హాజరయ్యారు. బంగ్లాదేశ్ అధ్యక్షుడు మహమ్మద్ షహబుద్దీన్.. తారిక్ రెహమాన్‌తో ప్రధానిగా ప్రమాణం చేయించారు. ఆయనతో పాటు బీఎన్‌పీ కీలక నేతలు మీర్జా ఫక్రుల్ ఇస్లాం ఆలంఘీర్, అమీర్ ఖుస్రు మహమూద్ చౌదరి, సలావుద్దీన్ అహ్మద్ సహా పలువురు మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఓం బిర్లా తన ఎక్స్ ఖాతాలో స్పందిస్తూ.. "ప్రజాస్వామ్య, ప్రగతిశీల, సమ్మిళిత దేశ నిర్మాణంలో బంగ్లాదేశ్ చేస్తున్న ప్రయత్నాలకు భారత్ మద్దతుగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు. తారిక్ రెహమాన్ ఏర్పాటు చేసిన క్యాబినెట్‌లో 25 మంది మంత్రులు, 24 మంది సహాయ మంత్రులు, ముగ్గురు టెక్నోక్రాట్‌లు ఉన్నారు. ఈ పరిణామంపై భారత విదేశాంగ శాఖ కూడా ఒక ప్రకటన విడుదల చేసింది. "ఈ కీలక కార్యక్రమంలో స్పీకర్ పాల్గొనడం ఇరు దేశాల మధ్య ఉన్న లోతైన, చిరకాల స్నేహబంధాన్ని చాటుతోంది. ప్రజాస్వామ్య విలువలకు భారత్ కట్టుబడి ఉంటుందని పునరుద్ఘాటిస్తున్నాం" అని తెలిపింది. తారిక్ రెహమాన్ నాయకత్వానికి ప్రజలు బలమైన తీర్పు ఇచ్చారని, ఆయన నేతృత్వంలో ఏర్పడిన ప్రభుత్వాన్ని స్వాగతిస్తున్నామని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.

## పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి..
## 11 మంది సైనికుల మృతి

పాకిస్థాన్, ఫిబ్రవరి 17 : పాకిస్థాన్‌లో మరోసారి ఉగ్రవాదులు రెచ్చిపోయారు. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని బాజౌర్ జిల్లాలో భద్రతా సిబ్బంది లక్ష్యంగా జరిగిన ఆత్మాహుతి కారు బాంబు దాడిలో 11 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనను పాక్ సైనిక మీడియా విభాగం ఐఎస్‌పీఆర్ మంగళవారం ధృవీకరించింది. ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దుకు సమీపంలోని బాజౌర్‌లో ఫిబ్రవరి 16న ఈ దాడి జరిగింది. పేలుడు పదార్థాలు నింపిన వాహనంతో వచ్చిన ఆత్మాహుతి దళ సభ్యుడు, ఒకప్పటి మత పాఠశాల భవనంలో ఏర్పాటు చేసిన ఫ్రాంటియర్ కార్ప్స్ చెక్‌పోస్ట్‌ను ఢీకొట్టాడు. ఈ దాడిలో చెక్‌పోస్ట్ భవనం పూర్తిగా కుప్పకూలిపోయింది. శిథిలాల కింద నుంచి మృతదేహాలను వెలికితీశారు. ఈ శక్తివంతమైన పేలుడు ధాటికి సమీపంలోని ఒక ఇంట్లో నివసిస్తున్న చిన్నారి కూడా మరణించగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. గత కొన్ని నెలలుగా పాకిస్థాన్‌లో ఉగ్రదాడులు, ఆత్మాహుతి దాడులు గణనీయంగా పెరిగాయి. సోమవారం కూడా బన్నూ జిల్లాలోని ఓ పోలీస్ స్టేషన్ సమీపంలో మోటార్‌సైకిల్‌కు అమర్చిన బాంబు పేలి ఇద్దరు పౌరులు (ఒక చిన్నారితో సహా) మరణించగా, 14 మంది గాయపడ్డారు. 2025లో పాకిస్థాన్‌లో భద్రతా పరిస్థితులు తీవ్రంగా క్షీణించాయని తాజా నివేదికలు చెబుతున్నాయి. 2024తో పోలిస్తే గత ఏడాది దాడులు 34% పెరిగి 699కి చేరాయి. ఈ దాడుల్లో మొత్తం 1,034 మంది మరణించగా, 1,366 మంది గాయపడ్డారు. దేశంలో ఉగ్రవాద హింస వరుసగా ఐదో ఏడాది కూడా పెరగడం ఆందోళన కలిగిస్తోంది.

## మదనపల్లె ఘటన... బాలిక తల్లిదండ్రులను
## ఫోన్ లో పరామర్శించిన సీఎం చంద్రబాబు

అమరావతి, ఫిబ్రవరి 17 (భారత శక్తి) : అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఏడేళ్ల బాలిక దారుణ హత్యకు గురైన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఆయన బాలిక తల్లిదండ్రులకు ఫోన్ చేసి పరామర్శించారు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదని, నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ దారుణ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే.. మదనపల్లెలో మూడు రోజుల క్రితం అదృశ్యమైన ఏడేళ్ల బాలిక, చివరకు శవమై తేలింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు, బాలిక మృతదేహాన్ని ఎదురింట్లో గుర్తించారు. ఆ ఇంట్లో నివసించే కులవర్ధన్ అనే వ్యక్తిపై అనుమానంతో అతడిని అదుపులోకి తీసుకున్నారు. బాలికపై అత్యాచారం చేసి, ఆపై హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటన తెలియగానే స్థానికంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నిందితుడిని తమకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ బాలిక కుటుంబ సభ్యులు, స్థానికులు మదనపల్లెకదిరి బైపాస్ రోడ్డుపై ఆందోళనకు దిగారు. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జిల్లా ఎస్పీ, సబ్ కలెక్టర్ ఘటనా స్థలానికి చేరుకుని, ఆందోళనకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. హోం మంత్రి వంగలపూడి అనిత కూడా బాలిక కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు. నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, బెయిల్ రాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పెద్దల భరోసాతో కుటుంబ సభ్యులు ఆందోళన విరమించి, బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించేందుకు అంగీకరించారు.

## ఫ్రాన్స్ సహకారంతో ఎవరెస్ట్ అంత ఎత్తుకు వెళ్లే
## హెలికాప్టర్ తయారుచేస్తాం

ఫ్రాన్స్, ఫిబ్రవరి 17: ఫ్రాన్స్ సహకారంతో ఎవరెస్ట్ అంత ఎత్తుకు వెళ్లగలిగే హెలికాప్టర్‌ను తయారుచేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ముంబైలోని లోక్ భవన్‌లో సమావేశమైన ప్రధాని మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు. అంతకుముందు, కర్ణాటకలోని వేమగల్‌లో ఎయిర్ బస్ హెచ్125 హెలికాప్టర్ల తయారీ అసెంబ్లీ లైన్‌ను మోదీ, మేక్రాన్ కలిసి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, భారత్, ఫ్రాన్స్ సంబంధాలు ప్రత్యేకమైనవని అన్నారు. ఆ దేశం దశాబ్దాలుగా భారతదేశానికి వ్యూహాత్మక భాగస్వామిగా ఉందని అన్నారు. కాగా, మేక్రాన్ తన పర్యటనలో భాగంగా ఢిల్లీలో జరగనున్న 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో పాల్గొననున్నారు. మేక్రాన్ నేటి నుంచి మూడు రోజుల పాటు భారత్‌లో పర్యటించనున్నారు.

## అధికారుల తీరుపై రేవంత్ అసంతృప్తి..
## సస్పెండ్ చేస్తానని వార్నింగ్

తెలంగాణ, ఫిబ్రవరి 17 (భారత శక్తి) : తెలంగాణలో పురపాలక శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలోకి వెళ్లకపోవడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయంలో ఈరోజు నిర్వహించిన పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖపై సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచి ఫీల్డ్‌లో ఉండాలి. పారిశుద్ధ్యం, రోడ్ల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి. రోడ్లు శుభ్రంగా లేకపోతే అక్కడికక్కడే అధికారులను సస్పెండ్ చేస్తాను" అని హెచ్చరించారు. నూతనంగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లకు ఒక రోజు శిక్షణ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ సెక్రటరీ మాణిక్ రాజ్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి అధికారులకు కీలక సూచనలు చేశారు. నగరంలో స్మార్ట్ పోల్స్ ఏర్పాటుపై అధ్యయనం చేయాలని ఆయన సూచించారు. ట్రాఫిక్ బాగా ఉన్న చోట్ల పీపీపీ విధానంలో స్కైవాక్ బ్రిడ్జిలు నిర్మించాలని చెప్పారు. నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అడ్వర్టైజింగ్ బోర్డుల నియంత్రణపై జాగ్రత్తలు తీసుకోవాలని... ప్రభుత్వ కార్యక్రమాలకు 10 శాతం బోర్డులు కేటాయించాలని అన్నారు. అనధికార బోర్డులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అడ్వర్టైజింగ్ బోర్డుల నుంచి సంవత్సరానికి ఒకసారి ఫీజు వసూలు చేయాలని సూచించారు. అన్ని పార్కుల వివరాలు సేకరించాలన్నారు.

## కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి, పవన్ కల్యాణ్, జగన్ పుట్టిన రోజు శుభాకాంక్షలు

హైదరాబాద్, ఫిబ్రవరి 17 (భారత శక్తి) : మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు కేసీఆర్‌కు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిలు కూడా కేసీఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. "తెలంగాణ మాజీ సీఎం కే చంద్రశేఖర రావుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు. నిండా నూరేళ్లు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా జీవించాలని కోరుకుంటున్నాను" అని జగన్ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. కేసీఆర్ సుదీర్ఘకాలంగా ప్రజా జీవితంలో ఉన్నారని, రాష్ట్రానికి మరింత సేవ చేసే శక్తిని ఆయనకు దేవుడు ప్రసాదించాలని కోరుకుంటున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## భారత్‌లో డ్రోన్ల విప్లవం.. 38 వేలు దాటిన రిజిస్ట్రేషన్లు

ఢిల్లీ, ఫిబ్రవరి 17 (భారత శక్తి) : భారతదేశంలో డ్రోన్ రంగం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. దేశవ్యాప్తంగా రిజిస్టర్ అయిన డ్రోన్ల సంఖ్య 38,500 మార్కును దాటింది. అదే సమయంలో, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) నుంచి ధృవీకరణ పొందిన రిమోట్ పైలట్ల సంఖ్య 39,890కి చేరినట్లు మంగళవారం విడుదలైన అధికారిక గణాంకాలు స్పష్టం చేశాయి. దేశంలో డ్రోన్ల వినియోగం పెరగడానికి తయారీదారులు, సాఫ్ట్‌వేర్ డెవలపర్లు, సర్వీస్ ప్రొవైడర్లు, శిక్షణా సంస్థలతో కూడిన ఒక సమగ్ర వ్యవస్థ అభివృద్ధి చెందడమే కారణమని ప్రభుత్వ ప్రకటన పేర్కొంది. డ్రోన్ల ఆపరేటింగ్, నిర్వహణ కోసం నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించేందుకు 240కి పైగా శిక్షణా సంస్థలు కూడా ఏర్పాటయ్యాయి. ప్రభుత్వ ప్రగతిశీల విధానాలు, ఆర్థిక ప్రోత్సాహకాలతో ఈ రంగం కేవలం పైలట్ ప్రాజెక్టుల నుంచి ప్రధాన స్రవంతిలోకి మారింది. వ్యవసాయం, భూమి సర్వేలు, మౌలిక సదుపాయాల పర్యవేక్షణ, విపత్తుల అంచనా, ప్రభుత్వ సేవల వంటి కీలక రంగాల్లో ఇప్పుడు డ్రోన్లు అంతర్భాగంగా మారాయి. ముఖ్యంగా, 'స్వామిత్వ' పథకం కింద దేశంలోని 3.28 లక్షల గ్రామాల్లో డ్రోన్ల ద్వారా సర్వే పూర్తి చేశారు. దీని ద్వారా 31 రాష్ట్రాల్లోని 1.82 లక్షల గ్రామాలకు సంబంధించి 2.76 కోట్ల ఆస్తి కార్డులను సిద్ధం చేశారు. మహిళా సాధికారతకు కూడా డ్రోన్ టెక్నాలజీ ఊతమిస్తోంది. 'నమో డ్రోన్ దీదీ' కార్యక్రమం కింద 500కు పైగా డ్రోన్లతో సహా, మొత్తం 1,094 డ్రోన్లను మహిళా స్వయం సహాయక సంఘాలకు (ఎస్‌హెచ్‌జీ) పంపిణీ చేశారు. భవిష్యత్తులో దేశీయ తయారీ, పైలట్లకు నైపుణ్యాభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రభుత్వ మద్దతుతో మానవ రహిత వైమానిక వ్యవస్థల రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా అవతరించడానికి సిద్ధంగా ఉందని అధికారిక ప్రకటన వివరించింది.

## గత ప్రభుత్వం తెచ్చిన ఆ జీవో
## పిల్లలను స్కూళ్లకు దూరం చేసింది: నారా లోకేశ్

ఢిల్లీ, ఫిబ్రవరి 17 (భారత శక్తి) : గత ప్రభుత్వం 2019..24 సమయంలో జీవో 117 తీసుకురావడంతో పేద పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని, ఈ క్రమంలో ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ప్రజాప్రభుత్వం వచ్చాక ఆ జీవోను రద్దు చేశామని రాష్ట విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ, గత ప్రభుత్వం నాడు నేడు కార్యక్రమం చేపట్టిన తర్వాత కూడా 233 పాఠశాలలు మూసివేసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అంతేకాకుండా పాఠశాల విద్యాభివృద్ధిలో వన్ క్లాస్ వన్ టీచర్ విధానం చాలా కీలకమైందని, గతంలో 3 శాతం పాఠశాలల్లో మాత్రమే వన్ క్లాస్ వన్ టీచర్ ఉంటే, ఇప్పుడు 33 శాతానికి పెంచామని అన్నారు. దీనిద్వారా పిల్లలకు మెరుగైన విద్య అందడంతో పరీక్షల్లో మెరుగైన ఫలితాలు వస్తాయని అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించి ప్రధానంగా 5 అంశాలను పరిగణనలోకి తీసుకున్నామని అన్నారు. ప్రధానంగా లీక్ ప్రూఫ్ బిల్డింగ్, పెయింట్స్, బెంచీలు, టాయ్ లెట్స్, తాగునీరు అందించాలని నిర్ణయించామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు రేటింగ్ ఇచ్చామని, ఏపీలో 5 స్టార్ రేటింగ్ ఉన్నవి లేవని వెల్లడించారు. 40 శాతం 1, 2లో స్టార్‌లో ఉన్నాయని, అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 3, 4 స్టార్ రేటింగ్ కు తేవాలన్నదే ప్రజాప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. పెండింగ్ వర్క్స్ పూర్తిచేయాల్సిన బాధ్యత తమపై ఉందని అన్నారు. ఎక్కడ తరగతి గదుల అవసరం ఉందో అక్కడ యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని నిర్ణయించామని అన్నారు. ఎస్ఎంసీ ఎకౌంట్ లో రూ.200 కోట్ల నిధులు ఉన్నాయని, బడ్జెట్ లో రూ.800 కోట్లు అదనంగా కేటాయించారని అన్నారు. ఈ రెండు కలిపి వచ్చే ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక మౌలిక సదుపాయాలకు రూ.వెయ్యి కోట్లు ఖర్చుచేసే అవకాశం ఉందని అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒక పద్ధతి ప్రకారం 5 స్టార్ రేటింగ్ తెచ్చే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. 201419 నడుమ చేసిన పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపునకు చర్యలు చేపడతామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ, గత ప్రభుత్వం పాఠశాలల విషయంలో అస్తవ్యస్థ విధానాలు అవలంభించిందని అన్నారు. నాడు నేడు పేరుతో పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. వాటి కారణంగా నేటికి కూడా అనేక చోట్ల అసంపూర్తి నిర్మాణాలు, మరుగుదొడ్ల నిర్మాణం పూర్తికాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## భారతదేశం–ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం



ఢిల్లీ, ఫిబ్రవరి 17 (భారత శక్తి) : 16వ భారతదేశం ఈయూ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరియు యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ సంయుక్తంగా భారతదేశం యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ముగింపును ప్రకటించారు, ఇది ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలలో ఒక చారిత్రాత్మక మైలురాయిని సూచిస్తుంది. ఈ ఒప్పందం భారతదేశం మరియు యూరోపియన్ యూనియన్ ప్రపంచవ్యాప్తంగా 4వ మరియు 2వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు బహిరంగ, నియమాల ఆధారిత మరియు సమ్మిళిత వాణిజ్యానికి ఉమ్మడి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. కలిసి, రెండు భాగస్వాములు ప్రపంచ జీడీపీ లో దాదాపు 25% మరియు ప్రపంచ వాణిజ్యంలో మూడింట ఒక వంతు వాటా కలిగి ఉన్నారు.

**ఒప్పందం యొక్క ముఖ్య ఫలితాలు**

అపూర్వమైన మార్కెట్ యాక్సెస్: వాణిజ్య విలువ ద్వారా 99% కంటే ఎక్కువ భారతీయ ఎగుమతులు EU మార్కెట్‌కు ప్రాధాన్యత ప్రాప్యతను పొందుతాయి.

- ఎగుమతి పెరుగుదల: దాదాపు USD 75 బిలియన్ల విలువైన భారతీయ ఎగుమతులు ప్రయోజనం పొందుతాయి, వీటిలో వస్త్రాలు, తోలు, సముద్ర ఉత్పత్తులు, రత్నాలు మరియు ఆభరణాలు వంటి శ్రమఇంటెన్సివ్ రంగాలలో USD 33 బిలియన్లు ఉన్నాయి.
- MSMEలు & ఉద్యోగాలకు మద్దతు: FTA మహిళలు, యువత, చేతివృత్తులవారు మరియు నిపుణులకు ఉపాధిని సృష్టిస్తుందని మరియు అవకాశాలను బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు.
- వ్యవసాయ భద్రతలు: టీ, కాఫీ, సుగంధ ద్రవ్యాలు, పండ్లు మరియు ప్రాసెస్ చేసిన ఆహారాలకు మెరుగైన ప్రాప్యత, అదే సమయంలో పాల ఉత్పత్తులు మరియు ఎంపిక చేసిన వ్యవసాయ ఉత్పత్తులు వంటి సున్నితమైన రంగాలను కాపాడుతుంది.
- ప్రతిష్టాత్మక సేవల నిబద్ధతలు: ఐటి , వృత్తిపరమైన సేవలు, విద్య మరియు ఆర్థిక సేవలతో సహా భారతీయ సేవా ప్రదాతల కోసం 144 ఈయూ ఉప రంగాలలో విస్తరించిన ప్రాప్యత.
- మొబిలిటీ ఫ్రేమ్‌వర్క్: నిపుణులు, ఇంట్రా కార్పొరేట్ బదిలీదారులు మరియు కాంట్రాక్టు సేవా సరఫరాదారుల కోసం నిబంధనలతో సహా వ్యాపార చలనశీలతను సులభతరం చేయడానికి నిర్మాణాత్మక మరియు ఊహించదగిన ఫ్రేమ్‌వర్క్.
- క్రమాంకనం చేయబడిన ఆటో లిబరలైజేషన్: పరస్పర మార్కెట్ ప్రాప్యతను అందిస్తూ మేక్ ఇన్ ఇండియాకు మద్దతు ఇచ్చే జాగ్రత్తగా రూపొందించిన కోటాఆధారిత ఫ్రేమ్‌వర్క్.
- వాతావరణం & సాంకేతిక సహకారం: కార్బన్ కొలతలు, క్లీన్ టెక్నాలజీలు, ఏఐ మరియు డిజిటల్ వాణిజ్యంపై భవిష్యత్తుదృష్టితో కూడిన నిశ్చితార్థం.
- FTA సమతుల్య, ఆధునిక మరియు భవిష్యత్తు సిద్ధంగా ఉన్న ఒప్పందంగా రూపొందించబడింది, అభివృద్ధి చెందుతున్న వాణిజ్యం మరియు నియంత్రణ సవాళ్లను పరిష్కరించడానికి సమీక్ష మరియు సంప్రదింపు విధానాలను పొందుపరుస్తుంది.

భారతదేశం-EU FTA విశ్వసనీయ ప్రపంచ భాగస్వామ్యాలకు భారతదేశం యొక్క నిబద్ధతను బలోపేతం చేస్తుంది మరియు "విక్షిత్ భారత్ 2047" దార్శనికతకు అనుగుణంగా సమ్మిళిత, స్థితిస్థాపక మరియు స్థిరమైన వృద్ధి వైపు దాని ప్రయాణాన్ని బలోపేతం చేస్తుంది.

# ప్రజాసేవే లక్ష్యం.. అభివృద్ధే ఊపిరి!



* **హయత్ నగర్ డివిజన్ సమస్యలపై 'మాజీ' కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కార్యాచరణ.**
* **ముమ్మరంగా సాగుతున్న సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులు**
* **ఎఫ్.ఓ.బి (FOB) కోసం గళమెత్తిన వైనం.. కాలనీల్లో ఘన సన్మానాలు.**

హయత్ నగర్, ఫిబ్రవరి 17 (భారత శక్తి) : పదవి ఉన్నా లేకున్నా ప్రజల వెంటే ఉంటూ, డివిజన్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం హయత్ నగర్ డివిజన్ వ్యాప్తంగా ఆయన పర్యటించి, పెండింగ్‌లో ఉన్న పనులను పరుగులు పెట్టించడంతో పాటు ప్రజా సమస్యలపై అధికారులను నిలదీశారు.

*** క్షేత్రస్థాయిలో పనుల పరిశీలన:**

డివిజన్ పరిధిలోని ముదిరాజ్ కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను, లక్ష్మి ప్రియా కాలనీలో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను నవజీవన్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని, కాలనీవాసులకు రాకపోకల ఇబ్బంది లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించారు. "వర్షాకాలం రాకముందే డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే మా లక్ష్యం" అని ఆయన పేర్కొన్నారు.

*** ప్రజా భద్రతపై రాజీలేని పోరాటం:**

జాతీయ రహదారి విస్తరణ పూర్తయినప్పటికీ, హయత్ నగర్ డిపో సమీపంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి (FOB) ఏర్పాటు చేయకపోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "వందలాది కాలనీల ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, విద్యార్థులు ప్రాణాలకు తెగించి రోడ్డు దాటాల్సి వస్తోంది. గతంలో ధర్నా చేసినప్పుడు నామమాత్రంగా పనులు మొదలుపెట్టి, ఇప్పుడు మధ్యలో వదిలేయడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట" అని విమర్శించారు. తక్షణమే బ్రిడ్జి నిర్మించకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

*** ప్రజల గుండెల్లో చెరగని ముద్ర**

గత ఐదేళ్ల కాలంలో పార్టీలకు అతీతంగా అందించిన సేవలను గుర్తించి, డివిజన్‌లోని పలు కాలనీల సంక్షేమ సంఘాలు ఆయనను ఘనంగా సన్మానించాయి.

**శాంతివనం, ఉషోదయ కాలనీలు:** రహదారులు, వీధి దీపాలు, పారిశుధ్య మెరుగుదలకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానం చేశాయి.

శ్రీనివాస కాలనీ: ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై స్పందించే ఆయన శైలిని కొనియాడుతూ ఆత్మీయంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో కాలనీ అధ్యక్షులు నరసింహారెడ్డి, వెంకటేశం, సుదర్శన్ రెడ్డి, మాణిక్ రెడ్డి, సంక్షేమ సంఘ సభ్యులు రవీందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, అరవింద్ రెడ్డి, బీజేపీ నాయకులు సురేష్ రెడ్డి, సంఘీ అశోక్, మధు ముదిరాజ్ మరియు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.





# పాడి పశువుల.. గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరం

వనపర్తి జిల్లా , ఫిబ్రవరి 17 (భారత శక్తి) : రేవల్లి మండల్ తలుపునూరు గ్రామంలో జిల్లా పశుసంవర్ధక శాఖ జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పాడి పశువుల గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పావని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఆంజనేయులు పశువులకి గర్భకోష వ్యాధి గల పశువులను గుర్తించి వాటికి చికిత్సలు జరిపారు డిజిటల్ కృత్రిమ గర్భధారణ చేసే పరికరం ద్వారా కృత్రిమ గర్భధారణ చేసి రైతులకు పశువులలో కోషంలో ఉండే ఇబ్బందులను రైతులకు చూయించి దానివల్ల కలిగే లాభాలను తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రైతులకు లింగ నిర్ధారిత వీర్యం ద్వారా ఆడ దూడలు పుట్టి కార్యక్రమం జరుగుతుంది దానిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆడ దూడలు పుడితే రైతుకు ఆర్థికంగా లాభం చేకూరుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో దూడల కు నటల నివారణ మందులు విటమిన్ ఏ ఇంజక్షన్ ఖనిజలవనాల మిశ్రమం బ్రిక్స్ అందజేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పావని మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎం ఆంజనేయులు గోపాలమిత్ర సూపర్వైజర్ శ్రీనివాస్ గోపాల మిత్రుడు అనంతరాములు శోభన్ బాబు తిరుపతయ్య సిబ్బంది శివ గ్రామ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్ల పాలనలో అరాచకాలు తప్ప అభివృద్ధి శూన్యం

* **హామీలను అడిగితే బూతులందుకుంటున్న ముఖ్యమంత్రి.**
* **ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద శర్మ విమర్శ**

ఎల్బీనగర్, ఫిబ్రవరి 17 (భారత శక్తి): తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పదేండ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణగా మారిందని, రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అరాచకాలు తప్ప అభివృద్ధి శూన్యమని మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. రాష్ట్ర మాజీ మంత్రివర్యులు మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఆర్కేపురం డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 72 వ పుట్టినరోజు పురస్కరించుకొని మురుకుంట్ల అరవింద్ శర్మ పేదలకు చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మహిళలకు 2000 పెన్షన్, రైతుబంధు, రైతు భరోసా, కేసిఆర్ కిట్టు లాంటి పథకాలు ఇచ్చి పేద ప్రజలను ఆదుకున్నారని అన్నారు. 420 హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీ కూడా అమలు చేయకుండా కాలం వెల్లబుచ్చుతున్నాడని అన్నారు. హామీలపై కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బూతులందుకుంటున్నాడని అన్నారు. 6 గ్యారంటీలు కూడా అమలు చేయలేని అసమర్థ ప్రభుత్వం అని అన్నారు. నిరుద్యోగులకు మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలని ఇస్తానని హామీ, వృద్ధులకు 4వేల రూపాయల పెన్షన్, రైతు భరోసా, రైతుల యూరియా కష్టాలు, కరెంటు కోతలు ఏ ఒక్క రంగం కూడా అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. మళ్లీ సుపరిపాలన రావాలంటే కేసిఆర్ తోనే సాధ్యమని అన్నారు.



కేసిఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. దాదాపు మహిళలకు వెయ్యి చీరలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, రామాచారి, గౌడుగు శ్రీనివాస్, న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి, కొండ్ర శ్రీనివాస్,కంచర్ల శేఖర్, పటేల్ సునీత రెడ్డి, వెంకటేష్ గౌడ్, శ్యాం సుందర్ గుప్తా, శ్రీమన్నారాయణ, పెంబర్తి శ్రీనివాస్, రమేష్ కుర్మా, బి. భూపాల్ రెడ్డి, వల్లూరి రమేష్, ఇస్మాయిల్ వాజిద్ పటేల్, సంతోష్, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## విశ్వ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో
# కేసీఆర్ జన్మదిన వేడుకలు

ఎల్బీనగర్, ఫిబ్రవరి 17 (భారత శక్తి): చైతన్యపురి డివిజన్ పరిధిలో భారాస యువ నాయకుడు విశ్వ ప్రేమ్ కుమార్ ఆదాలత్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ జన్మదిన వేడుకలు ఎంతో ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో భారాస పార్టీ పెద్దలు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని ఆనందభరితంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో తోట మహేష్ యాదవ్, సొంటి చంద్రశేఖర్, కోతి నర్సిరెడ్డి, శివ ప్రకాష్, త్రివేది, గానుగపేట నరేష్, చిన్న యాదవ్, శ్రీనివాస్ యాదవ్, జలందర్, ఈశ్వర్ గౌడ్, లక్ష్మీనారాయణ, చిన్న హరి, శ్రీహరి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కేసీఆర్ జన్మదిన సందర్భంగా శానిటేషన్ కిట్లు పంపిణి

ఎల్బీనగర్, ఫిబ్రవరి 17 (భారత శక్తి): భారత రాష్ట్ర సమితి పార్టీ మహేశ్వరం నియోజకవర్గ మాజీ యూత్ వింగ్ అధ్యక్షులు లోకసాని కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి సరూర్ నగర్ డివిజన్ లో తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72 వ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి, అనంతరం ఉమ్మడి సరూర్ నగర్ డివిజన్లకు సంబందించిన పారిశుద్ధ్య కార్మికులకు శానిటేషన్ కిట్లు పంపిణీ చేశారు. వారితో కలిసి పార్టీ కార్యకర్తలందరూ సహపంక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి సరూర్ నగర్ డివిజన్ స్థానిక భారాస పార్టీ ముఖ్యనాయకులు, గౌని శ్రీనివాస్ గౌడ్, ఇస్మాయిల్ కొండా గిరి గౌడ్, రాజేష్ గౌడ్, పుట్టం విజయ్, ప్రత్యుష్, రాగం సునీల్ యాదవ్, గోపాల్,మల్లారెడ్డి, పి.రాజు,గోవర్ధన్



రెడ్డి, జహీర్, పోలె అరవింద్, ఫయాజ్, సాధిక్, జహాంగీర్, రజాక్,గుండె నాగరాజు, ఆకుల అరుణ్ కుమార్, సురేష్ ,కిరణ్, గుఫ్రాన్ సాజిద్, సాయి కిరణ్,మహిళా నాయకురాళ్ళు సాలమ్మ, భాగ్యలక్ష్మి, శృతి సరస్వతి, అమరావతి, ఏలాద్రి పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో
# రోగి సహాయాకులకు అన్నప్రసాద పంపిణీ

* **నాగర్ కర్నూల్ పూజారి బూర్గుల నరసింహారావు సేవాతత్పరత...**

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17 (భారత శక్తి) : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కు చెందిన బూర్గుల నరసింహారావు 2014 నుండి ప్రతి నెలలో ఒకరోజు రోగి సహాయకులకు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో అన్న ప్రసాద పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.దత్త జయంతి,కార్తీక పౌర్ణమి, అమావాస్య,పౌర్ణమి ప్రత్యేక రోజులలో తప్పనిసరిగా నెలలో ఏదైనా ఒక రోజు 150 మందికి రోగి సహాయకులకు అన్నప్రసాదం,స్వీట్లు పండ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఈరోజు మాఘ అమావాస్య పురస్కరించుకొని మంగళవారం నాడు



ప్రభుత్వ ఆసుపత్రిలో అన్న ప్రసాద పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ నందకిషోర్,కవిత,అరుణ, సాయి ప్రకాష్, వెంకటయ్య,పద్మ,వెంకటేశ్వర రావు, గురునాథ్,హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ టి.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఘనంగా కేసీఆర్ గారి జన్మదిన వేడుకలు

* **మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా**
* **కేక్ కట్ చేసి సంబరాలు..**

నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17 (భారత శక్తి) : నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రిలో రోగులకు బ్రేడ్,పండ్లు పంపిణీ చేసిన బి.ఆర్. ఎస్ పార్టీ శ్రేణులు ఈరోజు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ గారి పుట్టినరోజు సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మాజీ శాసన సభ్యులు శ్రీ మర్రి జనార్ధన్ రెడ్డి నివాసంలో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున హాజరై కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు,అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రిలో రోగులకు





బ్రేడ్,పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కెసిఆర్ గారి పాత్ర చిరస్మరణీయమని, తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపారని తెలిపారు. అభివృద్ధి అంటేనే కెసిఆర్ గారిని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అద్భుతమైన పాలన మన కేసీఆర్ గారు అందించారని కొనియాడారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన పార్టీ అండగా ఉంటుందన్నారు. కెసిఆర్ చేసిన అభివృద్ధి మరువలేనిదని, కెసిఆర్ పేరు లేకుండా చేస్తామని కొంతమంది నాయకులు ప్రగల్భాలు పలుకుతున్నారని, కెసిఆర్ గారే తెలంగాణ కి శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పట్టణ కౌన్సిలర్స్ తిమ్మాజీపేట పాండు,కొత్త గంగాధర్,అర్జునయ్య,జయప్రకాష్ చారి ,జయలక్ష్మి నగేష్,మాజీ జడ్పిటిసి శ్రీశైలం,పార్టీ నాయకులు అర్థం రవి,భాస్కర్ గౌడ్,చంద్రశేఖర్ రెడ్డి,మాధవ రెడ్డి కేశవులు గౌడ్,మన్యపు రెడ్డి,రామకృష్ణ రెడ్డి,ఆనంద్ గౌడ్,యోగానంద రెడ్డి,నర్సింహ రెడ్డి,రమేష్ గౌడ్,బాబు రావు,కృష్ణ రెడ్డి,షఫీఖాన్,అమరేందర్ రెడ్డి,సురేందర్ రెడ్డి,కిషోర్,వెంకటయ్య,రమణ ,ప్రసాద్,శివ సంతు,పలువురు పాల్గొన్నారు

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.